*Issued*— 10-3-1955

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## TUESDAY, 11th MAY 1954

**VOLUME VII — No. 2**

*CONTENTS*


| | | |
|---|---|---|
| I | Questions and Answers | 63—92 |
| II | Installation of loud-speaker arrangements near the Assembly Hall | 92—93 |
| III | Prohibition Enquiry Committee Report | 93—94 |
| IV | Business of the House | 94—95 |
| V | Adjournment motion re: Construction of the Assembly Hall at Kurnool | 95—99 |
| VI | Government Bills: The Madras Hindu Religious and Charitable Endowments (Andhra Third Amendment) Bill, 1954 | 99—155 |
| VII | Papers laid on the Table | 155—157 |


PRINTED BY SREE PANDURANGA PRESS, ELURU
FOR THE SUPERINTENDENT
ANDHRA GOVERNMENT PRESS
KURNOOL

1955

PRICE, 5 *annas*

# ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Tuesday, the 11th May 1954**

The House met in the T L N Sabha Hall, University Campus, Waltair, at eleven of the clock, Mr Speaker (The Hon Sri N. Venkatramaiya) in the Chair.

## QUESTIONS AND ANSWERS

### STARRED QUESTIONS

*Arrear demand of cess on permanently settled Estates in Srikakulam District.*

* 458. Q—Sri K. KRISHNA RAO —Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

(a) The names of the Estates in Srikakulam District in which arrear demand of cesses on permanently settled Estates for Fasli 1361 was written off to the extent of Rs. 1,81,251/- and the particulars of amounts written off in the case of each estate;

(b) The steps taken by the Government for the recovery of the amounts in (a) and the reasons for writing off the amounts in each case;

(c) The steps taken by the Government to see that the benefit of the write - off extended in (a) to the Proprietors of Estates was passed on to the ryots in the area of the Estates concerned ;

(d) Whether the District Board, Srikakulam, was consulted in the matter of writing off arrears of cesses due to it in (a) , and

(e) if so, the view expressed by the said District Board and the steps the Government took to compensate the District Board, Srikakulam for the loss of income sustained by it due to the write off ?

The Hon. Sri K. KOTI REDDI —No arrears of cesses due on permanently settled Estates for Fasli 1361 were written off in Srikakulam District.

Sri K. KRISHNA RAO :— అధ్యక్షా, ఈ cess ను write off చేసినది arrear cess లో నుంచి write off చేశారా ? లేక యీ arrears 1353 fasli నుండి వాయిదా యిచ్చారా ? Revenue Board వారు యిచ్చినటువంటి 1353 fasli report చూచి నట్లైతే, యిప్పటికి విశాఖపట్నం జిల్లానుండి రు. 11 లక్షలు రావలసి వుంది. ఇది arrearsలోనే వుంది. ఎందుకంటే, యిది Revenue Board వారు కూడా చెప్పారు. 1353 ఫసలి రిపోర్టులో వ్రాసి వున్నారు. ఈ విషయం collector గారు కూడా వ్రాసి యున్నారు. అది write off చేసినారని clear గా చెప్పారు. దీనిలో బహుశః పొరపాటు వుందేమోనని అంటున్నాను. అందుచేత దీనిని గురించి details చెప్తారా ?

The Hon. Sri K. KOTI REDDI — 1361 ఫసలీ గురించి collector ను అడిగి వున్నాము. అదంతా collector ను write off చేశారా యని అడుగుతే, అది write off చేయలేదని collector వ్రాయటం, అటుతరువాత Board of Revenue ను write off చేశారా యని అడుగుతే, వారు చెప్పిన సమాధానాన్నిబట్టి, write off చేయలేదని గవర్నమెంటు చెప్పుచున్నది. కనుక, అటువంటి సందర్భం యేమైనావుంటే, తెలుసుకొని, నేను మీకు తెలియ జేస్తాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU — నిన్నటి రోజున Government చెప్పిన దానిమీద Vijianagarm Rajaగారు యిచ్చిన personal explanation ను బట్టి, యీ Board of Revenue peishkush ను కూడా write off చేయటం అయిన దని తెలుస్తున్నది. అయితే అది చెల్లించేటప్పుడు, Board of Revenue జమీందార్ల దగ్గరనుండి సగము అంటే రు, 0-3-6 చొ॥న న్నూ, రైతుల దగ్గరనుండి రు 0-3 6 చొ॥న న్నూ వసూలుచేశారు. కాని తరువాత, జమీందార్లు ఆ సగం మొత్తం కూడా వసూలు చేశారని తెలుస్తున్నది. ఇది యెంతవరకు నిజమో తెలియజేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :—దీనికి నేను నిన్నటి దినమే సమాధానం చెప్పాను. ఈ "write off" అనే expression కు అర్థము తప్పుగా తీసుకొని వుండవచ్చు. Write off అనే పదాన్ని సమర్థిస్తూ 'write off' చేయ

మని చెప్పివుండవచ్చు. కొన్నికొన్ని amounts ను write off చేయవచ్చునని Board Standing Orders లో వున్నది. దాని ప్రకారము write off చేయవలసినవి reasonable items మాత్రమే కొన్నివున్నవి. ఆటువంటి Reasonable items న్నూ Unreasonable items కొన్ని కొన్ని సందర్భాలలో write off చేయు వచ్చునని చెప్పు తున్నారు. కాని, మీరు అన్న అర్థంప్రకారం write off చేసినది యేమీలేదు. జమీందార్ల cess విషయంలో write off చేసినది యేమీలేదు. ఈ సందర్భంలో సమాచారం కొరకు 1361 ఫసలీ గురించి Collector ను Board of Revenue ను అడిగి తెలుసుకొనగా write off చేయలేదని చెప్పారు. అంతేకాకుండా, నాకు తెలిసినంత మట్టుకు వసూలు కాలేదు. శ్రీ కృష్ణారావుగారు యెప్పుడో పూర్వం జరిగిన విషయం చెప్పారు. కనుక దీనిని గురించి పరిశోధన చేయాలని అంటున్నాను.

Sri K. KRISHNA RAO —1360 ఫసలీలో విశాఖపట్నంను గురించిన రిపోర్టులోనూ, 136 ఫసలీలో శ్రీకాకుళంను గురించిన రిపోర్టులోనూ, అంటే యీ రెండు జిల్లాలకు సంబంధించిన రిపోర్టులలో ఒక estate ను గురించి write off చేయటం జరిగింది. అది clerical mistake అయి జరుగుతే అది accident గా జరిగిందా లేక coincident గా జరిగిందా ? ఏది యెంత వరకు నిజము ?

The Hon. Sri K. KOTI REDDI .—Write off చేయలేదని చెప్పారు కాబట్టి, దానిమీద యీ answer basis అయివున్నది. ఆ విధంగా కాకుండా. ఆట్లా యేదైనా జరిగివుంటే, దానిని enquiry చేయిస్తానని చెప్తున్నాను.

Sri C. V. K. RAO :— మంత్రిగారు చెప్పటంలో, collector దగ్గరనుండి సమాధానము వచ్చిందని, write off చేయలేదని చెప్పారు, అసలు సభ్యుడు వేసిన ప్రశ్న Board of Reveune statistics ను ఆధారంగా తీసుకొని వేసిన ప్రశ్న. అందుచేత, write off చేసిన విషయం Board of Revenue యిచ్చిన report ను బట్టి స్పష్టంగా తెలియు జేయు బడుతోంది. ఇది యెందుకు మంత్రిగారు అడగలేదని ప్రశ్నిస్తున్నాను.

The Hon. Sri K. KOTI REDDI — Board of Revenue యిచ్చిన information ను బట్టి చెప్పే answer యిది. Collector చేసినది సరియైన దేనని నా జవాబు.

Sri K. KRISHNA RAO — మొట్ట మొదట Collector దగ్గరనుంచి యీ విధంగా report వచ్చినదని చెప్పారా ?

The Hon. Sri K. KOTI REDDI — అంటే, మీరు వినలే దన్నమాట.

Sri K. GOVINDA RAO .— Board Standing Order వున్నదని చెప్పారు. దానిలో వుండే వివరములు మంత్రిగారు చెప్పగలరా?

The Hon Sri K. KOTI REDDI :— అది Board Standing Orders. నాకు జ్ఞాపకం లేదు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH — అసలు యీ write off చేయడం యెప్పుడు వస్తుంది? remit చేయటం యెప్పుడు వస్తుంది ; Suspend చేయుటం యెప్పుడు వస్తుంది. ఈ సందర్భంలో నే నొక విషయం చెప్తాను. Land Revenue Settlement Committee Report లో కొంత remit చేశామని, కొంత suspend చేశామని, కొంత write off చేశామని వున్నది. అసలు write off చేయడ మనేది యెప్పుడు వస్తుంది అంటే, Co-operative Department లో జరుగుతూన్నట్లు, యిచ్చిన డబ్బు తిరిగి రానప్పుడు write off చేస్తారు. అసలు యిప్పుడు accounts పొరపాటు అయినదనిగాని, తప్పుగా remit చేశామని గాని, write off చేశామనిగాని మీరు చెప్పలేదు. డబ్బు ఖర్చుపెట్టి, అది రాని పక్షంలో write off చేస్తారు. అందుచేత అది write off చేశారా ? remit చేశారా ? వివరంగా చెప్పండి ?

The Hon. Sri K. KOTI REDDI :— Estates తీసుకొన్న తరువాత peishkush యేర్పాటు చేయవలసి వున్నది. అందు వల్ల peishkush వేస్తున్నాం గాని, అదనంగా వేశారా అని అంటే, నిజంగా జమీందార్లు చెల్లించవలసిన peishkush యేమీ రద్దుచేయలేదు. అది clerical error అయితే అయి వుండవచ్చు. అందుచేత Board of Revenue ను కనుక్కొని

write off చేశామన్నారు. Erroneous గా include చేసిన amount ను write off చేయువచ్చును. Board Standing Order లో దానికి provision వుంది.

Sri P. PUNDARIKAKSHACHARYULU —ఇందాకా నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఆ సంవత్సరం ప్రతిరైతూ చెల్లించవలసింది మూడణాలన్నర, జమీందారులు చెల్లించవలసింది మూడణాలన్నర. కాని వాళ్ళు చెల్లించవలసిన మూడణాలన్నరా కూడా రైతులనుంచే వసూలుచేశారని తెలుస్తోంది. ఇది ఎంతమట్టుకు నిజం అని అడుగుతున్నాను.

The Hon. Sri K. KOTI REDDI — విచారించి చెప్తాను.

*Petition from Nagaboyina Venkata Krishnaiah of Guntur District*

* 461 Q— Sri S. KASI REDDI :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state ;

(a) Whether the Government have received any petition in the month of July 1953 from Mr. Nagaboyina Venkata Krishnaiah, a conductor of bus No. MDL 726, which runs from Kurichedu to Ongole (Guntur District) in which he stated that he was beaten by the Sub Inspector of Police, Darsi, Nellore District and requested for necessary and immediate action; and

(b) if so, the action taken by the Government?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) No petition from Sri Nagaboyina Venkata Krishnaiah, Conductor of Bus No. MDL 726 was received by the Composite Madras State in July 1953.

(b) Does not arise.

Bus Conductor కృష్ణయ్యనించి ఎలాంటి పిటిషను మద్రాస్ ప్రభుత్వానికి అందలేదు. కాబట్టి రెండవ ప్రశ్న అక్కరలేదు.

Sri S. KASI REDDI :—అధ్యక్షా, Conductor ను Sub-Inspector కొట్టడం, తరువాత కోర్టులో కేసు పెట్టుకోవడం జరిగింది.

కోర్టులో సాక్ష్యం చెప్పితే ఆ సాక్ష్యం చెప్పినవారి మీద ఈ నాటికి కూడా పొడిలిలో ఉన్న Sub-Inspector మీరు పోలీసు డిపార్టుమెంటుమీద సాక్ష్యం చెప్తారా అని చెప్పి ఏదైనా చిన్న చిన్న కేసులు దొరికితే వాళ్ళందరినీ చేర్చి వాళ్ళమీద కేసులు పెట్టడం, వాళ్ళమీదఉన్న కేసులు పెద్దవి చేయిస్తూ మీరు ఇకమీదట పోలీసుల మీద సాక్ష్యం చెప్పితే ఇలాగే జరుగుతుందని చెప్పడం జరుగుతోంది.

Mr. SPEAKER —This is not a Question.

Sri S. KASI REDDI -కాబట్టి ఇలాంటి పరిస్థితులు ఇక పైన రాకుండా ఈనాడు Circle Inspector చేసిన వాటిని అదుపులో పెడతారా?

The Hon. Sri N. SANJEEVA REDDI.—ఏమీలేని దాని మీద తప్పుడు కేసును పెట్టారని మాత్రం అనలేదు (నవ్వు) దానికి నేను చాలా సంతోషిస్తున్నాను. తప్పు చేసినవాడికి కేసులు పెద్దవిగా కన్పించక పోవచ్చును. Circle Inspector, Sub-Inspector కు పెద్దవిగా కన్పించవచ్చు. ఇందులో నేను ఉద్యోగస్తులను దండించవలసిందేమీ లేదు.

*Settlements in Siddhapuram and Sitanagaram.*

* 463 Q—Sri T. LAKSHMINARAYANA REDDI — Will the Hon. the Minister for Finance and Law be pleased to state:

(a) the nubmer of people living in Siddhapuram and Sitanagaram Settlements:

(b) what their occupations are;

(c) the officer-in-charge of the settlements; and

(d) the number of schools in those settlements?

The Hon. Sri T. VISWANATHAM.—

(a) The number of people living in Siddhapuram settlement is 654 and the number living in Sitanagaram settlement is 284.

(b) Their occupations are as follows :—

Siddhapuram —Agriculture, Basket - making, cooly work etc.

Sitanagaram —Agriculture, quarry-work, cooly work, etc.

(c) The Officer-in-charge of each settlement is an Inspector of Police designated Manager.

(d) There are two elementary schools, one in each of the settlements.

(a) సిద్ధాపురంలో 654 గురు ఉన్నారు. సీతానగరంలో 284 గురు ఉన్నారు.

(b) సిద్ధాపురంవారు అవలంబించే వృత్తి వ్యవసాయము, బాస్కెట్ మేకింగ్, కూలిపని సీతానగరంవారు Agriculture, quarry work, ఇదే కాక వేరే కూలినాలి చేసుకోడం కూడాకలదు.

(c) Inspector of Police ఉంటాడు. అతనినే manager అంటారు.

(d) రెండు elementary schools ఉన్నాయి. ఒకటి సిద్ధాపురంలోను రెండవది సీతానగరంలోను ఉన్నాయి.

Sri T. LAKSHMINARAYANA REDDI - పోలీసుఆఫీసరు చేతుల్లో కాకుండా ఒక రివెన్యూ ఉద్యోగస్తుని చేతుల్లోఉంచి అక్కడ సేద్యాభివృద్ధికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri T. VISWANATHAM —మీరు అడిగిన ప్రశ్న, పోలీసువారి management లో కాకుండా Revenue వారి management లో ఉండాలనేకదా, సరే, అలా చేయడానికి ఆలోచిస్తాము.

Sri C. PULLA REDDI ;—మొదట ఆ సిద్ధాపురం సెటిల్‌మెంట్ తీసుకుంటే అక్కడ చెరువులోఉండే చేపలను పట్టుకోనివ్వడం లేదు. అందుచేత ముఖ్యంగా ఆచేపలవృత్తి అక్కడిప్రజలకు అప్పచెప్పాలని అడుగుతున్నాను. దానిమీద ఏమైనా చెప్తారా?

The Hon. Sri T. VISWANATHAM :—గంటి, కొర్ర మొదలైన మిగిలిన సాగంతా వారుచేసుకుంటున్నట్లు ఒప్పు

కుంటున్నారు. ఇకతప్పిపోయిందల్లా చేపలు మాత్రమేకదా! అవిజారిపోకుండా చేస్తాం. (నవ్వు)

Sri G. JOSEPH :—అయ్యా : సీతానగరం సెటిల్‌మెంట్‌లో లంచగొండితనం ఎక్కువగా ఉన్నట్లు నాకు ఒకపిటిషన్ వచ్చింది. అది మంత్రిగారికి సమర్పించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి పిల్లలకు మధ్యాహ్నం భోజనం పెట్టకుండా ఆపుచేశారని చెప్తున్నారు. ఈ లంచగొండి విధానం అంతా అరికట్టడానికి వచ్చిన పిటీషనుమీద ఏమిచర్య తీసుకున్నారు?

The Hon. Sri T. VISWANATHAM -మీరు ముందుగా చెప్పివుంటే జవాబు తెప్పించి ఉండేవాళ్ళం. ఇదివరకు మీరు Petition ఇచ్చాం అని చెప్పారు, దాన్ని, ఏమిచేయుదలచుకొన్నదికూడా చెప్తాను.

Sri R. SIDDANNA GOWD :—అధ్యక్షా! ఈ సిద్దాపురం సెటిల్‌మెంట్‌లో ఉంచబడ్డవాళ్ళయొక్క చరిత్ర ఏమి? వారు సాధారణ నేరస్తులా లేక ఇంకేవరైనానా?

The Hon. Sri T. VISWANATHAM — సిద్దాపురంలో ఉన్నటువంటి వారినిగురించి అడిగారు. వాళ్లు agriculturists కాదు. Habitual offenders అని అక్కడ వుంచారు.

Sri R. SIDDANNA GOWD :—వాళ్ళను అక్కడ ఉంచడానికి కారణ మేమిటండీ?

The Hon. Sri T. VISWANATHAM — ఏదో నేరస్థులయొక్క మనస్సు మార్చడానికని ఉద్దేశింపబడిందే కాని అంతకంటె దురుద్దేశ మేమీ కాదు.

Sri M. VENKATASUBBA REDDI :— అధ్యక్షా! అక్కడ నేరస్థులు మాత్రమే వున్నారని ఆర్థికమంత్రిగారు సెలవిచ్చారు. అక్కడ వారేకాకుండా వేరే కొంతమందికూడా ఉంటున్నారు. వారిలో కాంగ్రెస్ రాజకీయ బాధితుడు కోసలరెడ్డిగారు అనే ఆయన ఉన్నారు. ఆయనను కూడా ఈ క్రిమినల్ లిస్టులోకే చేర్చేస్తున్నారాండీ?

The Hon. Sri T. VISWANATHAM :— అక్కడ ఆయన ఎందుకు వున్నాడో తెలీదు. ఆ విషయం కనుక్కుంటాను.

Sri C. SUBBARAYUDU - ఈ Settlements లో గల నేస్థులకు, ఆ జాతికిగల దురలవాటులను, వాటికి అలవాటుపడినవారి మనఃప్రవృత్తులను మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న దన్నారు. అలాగ వారి మనస్సులను మార్చడానికి వారిని మంచి మార్గంలో పెట్ట డానికి తీసుకొన్న చర్య లేమిటో, అమలుజరిపే కార్యక్రమం యేమిటో సెలవిస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM:- అచ్చట criminal జాతుల వారందరికి సేద్యము, ఇంకా కొన్ని చిన్న చిన్న పరిశ్రమలను నేర్పుటకు యత్నిస్తున్నాము. ఈ విధంగా సేద్యం, పరిశ్రమలు నేర్చుకొని నట్లైతే వారు మంచి వృద్ధిలోనికి రావడానికి అవకాశముంటుంది. అందుకనే వారికి సేద్యము, చిన్న చిన్న పరిశ్రమలను నేర్చుకొనుటకు ఏర్పాటు చేస్తున్నాము. సేద్యం కొరకై రెండేసి ఎకరములు, మూడేసి ఎకరములు యివ్వడానిక, చిన్న చిన్న పరిశ్రమలను వాళ్ళు నేర్చుకొనేట్లు చేయుడానికి యత్నిస్తున్నాము. వారు మనస్సు మార్చుకుని సేద్యముచేసుకొని పరిశ్రమలను చేసుకొని వారు వృద్ధిలోనిక రావచ్చును. అసలు మనస్సు మారాలి అంటే ముఖ్యంగా, ఆర్థికంగా సౌకర్యములు కలుగజేయుట అవసరం. మనస్సు మారటానికి ముఖ్యంగా ఆర్థిక సౌకర్యము లుండాలి. అందుకోసమై చేసేటటువంటి యత్నములు ఈ కార్యక్రమములో ఉన్నవి.

Sri S. VEMAYYA— అధ్యక్షా ! ఈ settlements కు establishment charges క్రింద గవర్నమెంట్ కు ఎంత ఖర్చవు తున్నది ? Settlements లోనివారి చదువుకోసం ఎంత డబ్బును గవర్నమెంట్ ఖర్చు పెడుతున్నది ? తరువాత కేంద్రప్రభుత్వం నుంచి ఎంతడబ్బు ఈ settlements కు వచ్చిందో తెలియ చేస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM :— ఇది అంతా Administration Report లో ఉంటుంది. దానిలో ఉన్న విషయాలను అడిగితే, దానికి సంబంధించిన భోగట్టా నాదగ్గర లేదు.

Sri G. NAGABHUSHANAM :— The steps taken by the Government so far to bring about the mental

change are not inconsistent with the facts. I also want to know whether the Government are going to consider giving them religious instruction.

The Hon. Sri T. VISWANATHAM,— వీలైనంత వరకు religious instruction కూడా ఉంటుంది.

Sri G. ANJANEYULU — శ్రీ నాగభూషణంగారు తెలుగు బాగా మాట్లాడగలనని ఇదివరలో ఒక మాటు అసెంబ్లీలోనే చెప్పి ఉన్నారు. కాని వారు యెప్పుడూ ప్రశ్నలను ఇంగ్లీషులోనే అడుగుతున్నారు. అందువల్ల మేము ఇంకా సప్లిమెంటరీ ప్రశ్నలను తెలుగులో వేయటానికి వీలులేకుండా ఉంటోంది. అందుచేత వారు తెలుగులోనే ప్రశ్నలను వేయాలని కోరుతున్నాను.

Sri T. NAGI REDDI — Religious instruction ఉంటుందని మంత్రిగారు అన్నారు. Religious instruction యివ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూందా ?

The Hon. Sri T. VISWANATHAM—Religious instruction అవసరమైనంతగా యివ్వడానికి తప్పకుండా తగిన ఏర్పాటు చేస్తాము.

Sri A. VENKATRAMA RAJU — వారిపైన Police అజ్మాయిషీ ఉంటోంది, వారు ఒక Police officer అధీనంలో ఉన్నారు. అని మంత్రిగారన్నారు. అచ్చట వారికి విద్యా సౌకర్యములను కల్పించుటలోను వారికి విద్యను నేర్పే ఉపాధ్యాయులుగా కూడా పోలీసు వారే ఉంటున్నారా ?

The Hon. Sri T. VISWANATHAM :— పోలీసువారు ఉపాధ్యాయులెలాగవుతారండీ ? వేరే ఉపాధ్యాయులు ఏర్పాటు చేయబడతారు. అలాంటప్పుడు పోలీసువారు ఉపాధ్యాయులెందుకవుతారు. పోలీసు వారెప్పుడూ పోలీసువారే.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— ఈ Settlements లోనివారు Criminal వృత్తులకు, అక్రమమైన పనులకు అలవాటుపడినప్పుడు వారిని పోలీసు అజ్మాయిషీలో ఉంచి వారి మనస్సులను మార్చడానికి ప్రయత్నించితే లాభంలేదు. ఎందువలనంటే

పోలీస్ వాళ్ళు ఎంతసేపూ నిర్బంధించే అలవాటుతోనే ఉంటారు. ఈ criminal జాతులవారు ఎప్పుడూ criminal mentality తో వుంటారనే దురభిప్రాయంతో Police శాఖవారు వాళ్ళని నిర్బంధంలో ఎల్లప్పుడూ ఉంచడం జరుగుతూంది కాని వాళ్ళమనస్సును మార్చి, మంచిమార్గంలోపెట్టి అభివృద్ధిలోకి తెచ్చేందుకు ఏమాత్రం ప్రయత్నించడం జరగదు వాళ్ళ మనస్సులుమార్చి ఆ ప్రాంతాలవారిని అభివృద్ధిలోనికి తీసుకురావటానికి ఏ Development Department వారినో Education Department వారినో వారి అభివృద్ధి కొరకై నియోగించి, వారి అజ్మాయిషీ కింద ఈ జాతులవారిని ఉంచినట్లైతే వారుఅభివృద్ధిలోనికి రావడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల వారిపై అజ్మాయిషీ పోలీస్ అధికారుల చేతిలోనుంచి తీసుకొని Development శాఖాధికారుల అజ్మాయిషీక్రింద వీరిని ఉంచినట్లైతే వీరుకొంచెం అభివృద్ధిలోనికి వస్తారు. అందుచేత వీరిపై అజ్మాయిషీ పోలీస్‌వారి చేతిలోనుంచి తీసుకొని Development శాఖకిగాని విద్యాశాఖకిగాని ఇవ్వడానికేమైనా ప్రయత్నిస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM :— పోలీస్ వారు వీళ్ళను ఎల్లప్పుడూ నిర్బంధంలోనే ఉంచరు అనవసరంగా నిర్బంధంలోఉంచరు. వారు ఏమైనా తప్పుపనులుచేస్తే తప్ప నిర్బంధంలో ఉంచడం జరగదు. అయినా ఈ విషయంగురించి తప్పకుండా ఆలోచిస్తాము. ఒకరు Revenue Department వారికి, ఒకరు Development Department వారికి వీరిపై అజ్మాయిషీ యివ్వాలని అంటున్నారు. ఈ settlement అజ్మాయిషీ, ముఖ్యంగా ఎంతో ఆలోచించతగ్గ విషయము. తప్పకుండా ఆలోచిస్తాము.

Sri V. SRI KRISHNA.—Settlements లో వెనుకటి C. T. Act స్థానములో H. O. act అమలు పరుస్తున్నారు, దీనివల్ల Police దౌర్జన్యములు మరింత rigorous గా వుండి బాధలకు గురిఅవుతున్నారు అలాకాకుండా వారిపై పోలీస్ అజ్మాయిషీ లేకుండా పోలీస్ సిబ్బంది లేకుండా వారిని నిర్బంధంలో ఉంచకుండా వారిని యితర పద్ధతులతో మార్చుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

The Hon Sri T. VISWANATHAM :— ఈ Settlement విషయంలో ఇప్పుడున్న విధానంలో ఉండేటటువంటి తప్పులనన్నింటినీ సవరించమంటే తప్పకుండా అలాగే సవరించుతాము.

Sri R. SIDDANNA GOWD — అధ్యక్షా ! పోలీస్ శాఖ వారి అజ్మాయిషీక్రింద ఈ criminal జాతులవారుండుటవల్ల వారిని పోలీసువారు ఎక్కువగా నిర్బధించడం జరుగుతోంది. అలాగ వారిని నిర్బంధించడంవల్ల వారి మానసిక ప్రవృత్తి మారదు. అలాగ కాకుండా వారికి విద్య నేర్పించి వారి మనః ప్రవృత్తులను మార్చవచ్చును. పోలీస్ అజ్మాయిషీ ఉండడంవల్ల పోలీస్ వారు వారిని దినదినము నిర్బంధించడం హెచ్చవుతోన్నది. కాబట్టి వారికి విద్య నేర్పించి, పోలీస్‌వారి నిర్బంధం హెచ్చవకుండా, ఆ నిర్బంధంనుంచి వారిని తప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri T. VISWANATHAM .— వారిపై ఈ నిర్బంధం వాళ్ళేదైనా తప్పుపనులు ఎక్కువగా చేస్తుంటేనే సాధారణంగా హెచ్చవుతుంది. అలా కాకుండా వారిపై నిర్బంధం కనుక అనవసరంగా దినదినాధికములైన నిర్బంధాలు కనుక ఉన్నట్లైతే అటువంటి నిర్బంధాలను తప్పకుండా తొలగిస్తామని చెప్తున్నాను.

Sri K. MALAKONDAYYA :—ఇంతవరకు settlements లో వున్నవాళ్ళ మనస్సులను మార్చడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వంవారన్నారు. ఆ ప్రయత్నం ఎంతవరకు ఫలించింది ? ఎంతమందియొక్క మనసులు ఇంతవరకు మారాయి ?

Mr. SPEAKER: Is it a possible question to be answered?

Sri S. VENKATA RAO :— Settlements లోని ప్రజల మనస్సులు మారడానికి ముఖ్యంగా ఆర్థికపరిస్థితులే కారణమని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. కాని వారి ఆర్థికపరిస్థితి పెరగడానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకొనడంలేదు. ఈ settlements యొక్క మేనేజర్లే వాళ్ళని రాత్రిళ్ళు దొంగతనాలకు ప్రోత్సహించి బైటికి పంపుతూవుండడం జరుగుతోంది ! ఈలాంటి విషయాలవల్ల వారు ఆర్థికముగా కొంత

సంపాదిస్తున్నారు. ఇదికూడ వారి మనస్తత్వం మార్పుటలో ఒక భాగమా?

The Hon. Sri T. VISWANATHAM — ప్రశ్న అనేది ఏదైనా ఈ మోస్తరుగా ఉండదనుకుంటాను. ప్రశ్న ఏదైనా వేస్తే దానిపై మాటకు మాట అడుగోవడమే సరిపోతోందికాని, సరిగా వాటిని వేయడం జరగడంలేదు. వాటికి సమాధానములు చెప్పడానికి వీలులేకుండా ఉంటున్నాయి. ఆ managers కాని, ఏ ఆఫీసర్లైనా తప్పుచేసినట్లైతే తప్పకుండా శిక్షించడానికి వీలుంటుంది. నిజంగా వాళ్ళు తప్పుచేసినట్లు సాక్ష్యముంటే శిక్షించడానికి వీలుంటుంది.

*Starting of more Local Board medical institutions.*

*464 Q.- Sri K. KRISHNA RAO.— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state the steps taken by the Government or proposed to take that more Local Board medical institutions are started in such districts where the number of square miles for each medical centre exceeds 82 as per annexure G (10) to the report on the working of the Local Boards of Madras State for 1950-51?

The Hon. Sri D. SANJIVAYYA —As per annexure 'G' to the report on the working of the Local Boards in the Madras State for the year 1950-1951, the following are the districts where the number of square miles for each medical centre exceeds 82.

(1) Anantapur.
(2) Chittoor.
(3) Cuddapah.
(4) Kurnool.
(5) Nellore.

The above District Boards are not able to provide adequate number of Medical Institutions in their area due to their meagre finances. Further there is acute dearth of qualified medical personnel in the State.

1950-51 వ సంవత్సరంలో స్థానిక సంస్థల సంఘాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో పరిశీలించడానికి మద్రాస్ State Local Boards పై నియమింపబడిన కమిటీవారు సమర్పించిన నివేదిక Annexure (10) ప్రకారం చూస్తే ఈ క్రింది జిల్లాలలో వైద్యసంస్థలు 82 చదరపుమైళ్లు కంటె ఎక్కువ దూరదూరంగానే ఉన్నాయి. (1) అనంతపురం, (2) చిత్తూరు, (3) కడప (4) కర్నూలు, (5) నెల్లూరుజిల్లాలు. ఈ జిల్లాల జిల్లాబోర్డులు ఇంకా ఎక్కువగా హాస్పిటల్స్‌ను నిర్మించుటకు ఆర్థిక స్తోమత లేకుండా ఉన్నవి. రెండవది, qualified doctors కూడా దొరకడం లేదు.

Sri K. KRISHNA RAO.—ఈ జిల్లాలో ప్రత్యేకంగా హాస్పిటల్స్‌ని నెలకొల్పాలని applications వచ్చినప్పుడు వాటిని priority ప్రకారం sanction చేయడం జరుగుతోందా ? నెల్లూరు జిల్లాలో కొత్తగా హాస్పిటల్స్‌ను పెట్టమని కోరినప్పుడు వాటిని నిరాకరించడం జరిగింది. ఈ విధంగా హాస్పిటల్స్ sanction చేయడం విషయంలో ఏ మైనా rules ఉన్నాయాండి ?

The Hon. Sri D. SANJIVAYYA — దీనికి ప్రత్యేకంగా ఏమీ rules లేవు. స్థానిక సంస్థలు, హాస్పిటల్స్‌ను స్థాపించడానికి, qualified doctors ను వేయడానికి ప్రభుత్వం శాంక్షన్ చేస్తోంది. కడపజిల్లాలో 1954-55 వ సంవత్సరానికి కొన్ని dispensaries ను open చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది.

Sri R. V. JAGGA RAO:—ఈ స్థానిక సంస్థల స్వాధీనంలో ఉన్న Hospitals యొక్క ఆర్థిక స్తోమత సరిగాలేదు. మందులు అసలే ఉండుటలేదు చాలా అసహాయస్థితిలో వున్నాయి. అందుచేత వాటికి గవర్నమెంటు తగు ఆర్థిక సహాయం చేస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA :- ప్రభుత్వానికి కూడా అంతగా ఎక్కువగా సరిపడునంత డబ్బులేదు. మీరే ఈ Assembly సమావేశంలో taxation bill ను approve చేసినట్లైతే తప్పకుండా చేస్తాము.

11th May 1954]

Sri K. KRISHNA RAO — నెల్లూరు తాలూకా ఫిర్కా డెవలెప్‌మెంటు ఏరియాలో వైద్య కేంద్రాలు ఎన్ని open చేశారో భోగట్టా వున్నదా?

The Hon. Sri D. SANJIVAYYA.— అది యిక్కడలేదు.

Sri L. LAKSHMANA DAS — అధ్యక్షా! శ్రీకాకుళం జిల్లాలో ఆసుపత్రులు చాల తక్కువగా వున్నాయి. ఆర్థికస్థోమత లేదన్న కారణంచేత తగ్గించకుండా ప్రత్యేకశ్రద్ధతీసుకొని హెచ్చు ఆసుపత్రులను పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:—అటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది.

Sri K. SUBBA REDDI — స్థానికసంస్థలకు ఆర్థిక స్తోమతు లేకపోవడమే కాకుండా అనేకమంది qualified doctors పట్టణాలకు అలవాటుపడి గ్రామాలకు వెళ్ళకపోవడంవల్ల గ్రామ హాస్పిటల్సుకు అవకాశం లేకపోవడం గురించి qualified డాక్టర్లను గ్రామాలకు మరలించడానికి కృషిచేస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA — గ్రామాలకు మరలించడంలో ప్రభుత్వం కృషిచేస్తుంది. కాని మనకు కావలసినంత మంది డాక్టర్లు రావడంలేదు. దీనికోసం ప్రత్యేకమైన ప్రణాళిక కేంద్ర ప్రభుత్వంవారు రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులు జరిపి తయారుచేశారు. అప్పుడు ఎక్కువ గ్రామాల్లో ఆసుపత్రులు పెట్టే అవకాశం వుంటుంది.

Sri G. SIVASANKARA REDDI:—మంత్రిగారు చాల గ్రామాల్లో rural dispensaries start చేయ నుద్దేశించినట్లు చెప్పారు. ఈ విషయంలో అనంతపురం Special officer ను అడిగితే Contributions ఎక్కడవస్తే అక్కడ start చేస్తాం అని చెప్పారు. ఆ విధంగా వారికి ఏమైనా ఆదేశం పంపారా?

The Hon. Sri D. SANJIVAYYA:— ఆ విధంగా ఆదేశాల్ని పంపలేదు గాని ఏ ప్రాంతంలో ధనసహాయం విరివిగా లభిస్తుందో ఆ ప్రాంతంలో ఆసుపత్రులు స్థాపించడం ధర్మం అని నేను అనుకొంటున్నాను.

Sri M. VENKATASUBBA REDDI — డాక్టర్లు రాక పోవడానికి కారణం వేతనాలు తక్కువ కాబట్టి, వారి వేతనాలు పెంచ డానికి ఆలోచిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA — ఈ విషయం పరిశీ లించి తగు సహాకారం యివ్వడానికి పూనుకుంటాము. డాక్టర్లు రాకపోవడానికి కారణము వారు modern amenities కి చాల అలవాటుపడిపోవడ మేనని అనుకుంటాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— Local Boards లో డిస్పెన్సరీలు స్థాపించడానికి గవర్నమెంటు ఒక విధానం నిర్ణయించిందా ? డాక్టర్ల జీతాలవిషయంలో అభివృద్ధికరమైన మార్పులు ప్రభుత్వం చేస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA :— స్థానికసంస్థ ఆర్థిక స్తోమతునుబట్టి డాక్టర్ల జీతాలు నిర్ణయించవలసివుంటుంది.

Sri D. SEETHARAMIAH :— అధ్యక్షా ! Qualified వైద్యులు లేరని మంత్రిగారు సెలవిచ్చారు. అట్టివారు లభించువరకు ట్రైనింగుపొందిన విలేజి వైద్యులను నియమించుటకు ప్రభుత్వం ప్రయత్ని సుందా ?

The Hon. Sri D. SANJIVAYYA — విలేజి వైద్యులు ఎంతవరకు సహాయపడతారో ఆలోచించి ప్రయత్నం చేస్తాము.

Sri V. SRI KRISHNA — ప్రజల ఆరోగ్యమునకు సంబం ధించినది కాబట్టి యిది ప్రధానసమస్య. తాడేపల్లిలో హాస్పిటలుభవనం తయారయిన సంవత్సరంవరకూ డాక్టరూ, మందులూ లేవు. అప్పికట్లలో డాక్టరు transfer అయి సంవత్సరమైనా మళ్ళీ డాక్టరు రాలేదు. చారుకూరులో ఒక సంవత్సరం మొత్తానికి 5 వేలమందికి 80 రూపా యల మందు సప్లైచేయబడింది. జిల్లాబోర్డులు అప్పులుపాలై యీ దుస్థితి కలిగింది. యిప్పటికైన వున్న వాటికి డాక్టర్లు మందులు సప్లై చేయ టానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA :— ప్రభుత్వం అన్ని సక్రమస్థితులువంటి సౌకర్యాలు కలిగించాలని వుద్దేశపడుతున్నది. కాని ఆర్థిక పరిస్థితి బాగులేదు.

Sri S. NARAYANAPPA — ఇప్పుడు స్థానిక సంస్థల క్రింద పనిచేస్తున్న ఆసుపత్రులలో B క్లాసు డాక్టర్లువున్నారు. వారికి జిల్లా బోర్డులో వేతనాలు కాక ప్రభుత్వం యిచ్చుచుండిన అదనపు వేతనాలు హోల్ రద్దుచేసినారు. వారి వేతనాలు పునః యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA.—ప్రయత్నం చేస్తుంది.

*Amendment to the Madras Village Panchayats Act.*

466 Q. SRI S. NARAYANAPPA — Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state·

(a) whether it is under the contemplation of the Government to amend the Madras Village Panchayats Act to withdraw the powers vested in the panchayats ;

(b) whether any representation was received by the Government to consider the question of appointment of Secretaries to the President of notified Panchayats ;

(c) if so, what action the Government have taken in the matter ?

The Hon. Sri P. THIMMA REDDI —

(a) The suggestion has not yet been considered by Government.

(b) The answer is in the negative.

(c) Does not arise.

(a) విలేజి పంచాయితీలకు వున్నటువంటి అధికారాలను తగ్గించే విషయమై ప్రభుత్వం యేమీ ఆలోచనచేయలేదు.

(b) నోటిఫైడు పంచాయితీలకు శెక్రటరీలను వేయాలని ప్రభుత్వా మోచన చేయలేదు. అందువల్ల (c) ప్రశ్న వుద్భవించదు.

Sri S. NARAYANAPPA -ఇప్పుడున్న Executive officer స్థానంలోనే వారిని సెక్రటరీలని నామకరణంచేసి బోర్డుయొక్క పరిపాలన క్రింద పనిచేసే విధానం అనులుపరిస్తే పరిపాలనా సౌలభ్యం .చాలా సుక

రపూతుందనే ప్రజాభిప్రాయాన్ని గుర్తించి ప్రభుత్వం యీ విషయమై ఆలోచిస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI —అది ప్రజాభిప్రాయం అవునో కాదో నాకు తెలియదు గాని శ్రీ నారాయణప్ప గారి అభిప్రాయంవలె కనబడుతుంది. దీని విషయమై యోచన చేయ బడుతుంది.

Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా, జిల్లాబోర్డులు రద్దు చేయడానికి నిర్ణయించినారుకదా-జిల్లాబోర్డు అధికారాలను పంచాయితీ బోర్డులకు యిచ్చేవిషయంలో ప్రభుత్వం ఒకనిర్ణయానికి వచ్చినదా?

The Hon. Sri P. THIMMA REDDI — అది యింకా ఆలోచనలో వున్నదన్న విషయం అందరికీ తెలిసినదే.

Sri B. GANGAYYA NAIDU — పంచాయితీ ఆఫీసర్లపై ప్రెసిడెంట్లకు అధికారములు పెంచుఆలోచన వున్నదా ?

The Hon. Sri P. THIMMA REDDI — అవసరమైతే ఆలోచించి పెంచుతాము.

Sri B. SANKARAYYA — గత అసెంబ్లీలో పంచాయితీ ఎన్నికలు చీట్లలెక్కల పద్ధతిని నిర్ణయించ బడినట్లు తెలిపినారు. అలాగే అమలు పరచమని వుత్తరువులు పంపిస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI — వారు చెప్పిన విధంగా election జరపడానికి కొంచెం ఆలస్యం జరుగుతుంది.

Sri C. SUBBARAYUDU .— పంచాయితీబోర్డు ప్రసిడెంట్లకు లెక్కలు పెట్టడం చాల చిక్కు సమస్య ఏర్పడుతుందని మంత్రిగారికి తెలుసు ననుకుంటాను. దీని విషయంలో ఏదయినా మార్పు తెస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI.- అధ్యక్షులకు అంత బరువైన పనులులేవు. Executive officer లు లేనిచోట్ల కొంతమంది ప్రెసిడెంట్సుచేవ్రాలు రానివారు రావడం జరిగింది. తగిన సహాయం చేయడానికి యోచన జరుగుతున్నది.

Sri C. PULLA REDDI :— పంచాయితీలు ఖర్చుపెట్టే మొత్తాన్ని 250 నుండి కనీసం 500 రూపాయలకు పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri P THIMMA REDDI .— 250 రూపాయలున్నప్పుడే ఆ డబ్బును దుర్వినియోగం చేస్తున్నారని ప్రతిపక్షం నుండికూడా complaints వస్తున్నాయి. అందుచేత డబ్బు విషయంలో పంచాయితీ బోర్డుల అధికారాన్ని పెంచేముందు జాగ్రత్తగా ఆలోచించాలి.

Sri D. LAKSHMAYYA.— 250 రూపాయల అధికారం గురించి Complaints వస్తున్నాయి అని మంత్రిగారు సెలవిచ్చారు. గుంటూరు జిల్లాలో Overseer ల గురించి 6 నెలల్క్రితం తీర్మానం పంపించాము. Overseer వచ్చి 4 మాసాలు అయినా estimate లు తయారు కాక పనులన్నీ ఆగిపోయాయని మంత్రిగారికి తెలుసునా? అయితే యేమి చర్య తీసుకున్నారు?

The Hon. Sri P. THIMMA REDDI.-దీనిగురించి తీర్మానం కాకముందే ఈ చర్యతీసుకున్నాము. Chief Engineer కు ఉత్తరవులు పంపించాము Divisional Engineer, Assistant Engineers తో Engineering Section ఏర్పాటు చేయడానికి త్వరలో ప్రయత్నం చేస్తాము.

Sri CHANDRA RAMALINGAIAH.— ఎగ్జిక్యూటివు ఆఫీసర్లకు పంచాయితీబోర్డుకు ఎప్పుడూ తగాదాలు వస్తూనే వున్నాయి. ఇప్పుడున్న చట్టంప్రకారం పంచాయితీలు చేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఎగ్జిక్యూటివు ఆఫీసరు తన ఇష్టంవచ్చినట్లు నడుపడానికి అవకాశం ఉంది. దాన్ని గురించి నారాయణప్పగారు యిలాంటి వైరుధ్యాలు తొలగించడానికి executive ఆఫీసర్లను పంచాయితీబోర్డు Secretaries గా నియమిస్తారా అని అడిగారు. సూటిగా సమాధానం యివ్వలేదు. ఇది మంత్రిగారు ఆలోచించి రెండింటికి వైరుధ్యం లేకుండా చేయడానికి పంచాయితీబోర్డు Act ను సవరిస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI:— గౌరవనీయులైన సభ్యులు చెప్పినట్లు పంచాయితీలకు, ఎగ్జిక్యూటివు ఆఫీసర్లకు అనేకచోట్ల కూడికలేని మాట వాస్తవమే. కాని కారణంకూడా సభ్యులు కొన్నిచోట్ల వినే ఉంటారు. ఎన్నోచోట్ల ఎన్నోరకాల కేసులు వస్తూయున్నవి? అందువల్ల పంచాయితీలకు ఎలాంటి తకరారు లేకుండా పంచాయితీ పరిపాలన సక్రమంగా జరుగుటకు

అవసరమైన మార్పులు చేయుటకు ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నది. దాన్ని గురించి ప్రభుత్వోద్యోగస్థులు కూడా పరిశీలన చేస్తున్నారు.

Sri R. SIDDANNA GOWD — అధ్యక్షా! ఎనిమిది సంవత్సరముల క్రిందట పంచాయితీబోర్డులకు ఎగ్జిక్యూటివు ఆఫీసర్లను ఏర్పాటు చేసినప్పుడు పట్టభద్రులకు తర్ఫీదు ఇచ్చి ఏర్పాటుచేస్తూ ఉంటే తరువాత School final వారిని సిఫార్సులమీద, అభిమానాలచేత appoint చేస్తున్నారు. అంతా అనర్హులైనవారిని appoint చేయుటవల్ల పంచాయితీబోర్డులు పాడుచేస్తున్నారు ఇకమీదట వారిని appoint చేయుటకు ప్రభుత్వంవారు తమ అధికారం Service Commission కు delegate చేస్తారా ?

The Hon. Sri P THIMMA REDDI — ప్రభుత్వం ఇదివరలో అర్హులనే ఉద్యోగస్తులుగా నియమించారు. ఇప్పుడు training ఇచ్చి కొత్తగా ఏర్పాటుచేసే వారిని Intermediate B. A. చదివినవారినీ కూడా appoint చేస్తున్నారు.

Sri R. SIDDANNA GOWD :— నా ప్రశ్నలో కడపటి భాగానికి మంత్రిగారు సమాధానం ఇవ్వలేదండి. ఈ ఉద్యోగస్తులను appoint చేసే అధికారం Service Commission కు ఇస్తారా లేక ప్రభుత్వంవారే చేతులో పెట్టుకొని favouritism, nepotism వగైరాలు continue చేయుటకు నిశ్చయించారా ?

The Hon. Sri P. THIMMA REDDI :—గౌరవనీయులైన సభ్యుల కుటుంబంలోనుంచి కూడా కొంతమంది ఉద్యోగస్తులున్నారు. ఆ విషయాలన్నీ వారికి తెలుసును. Service Commission కు వప్పచెప్పే ఉద్యోగాలు కావివి.

Sri PILLALAMARRI VENKATESWARLU :— మంత్రిగారు సమాధానంచెబుతూ ఎగ్జిక్యూటివు ఆఫీసర్లకు, పంచాయితీలకు వైరుధ్యంలేకుండా చట్టం సవరించుతామని ఏదోసమాధానం చెబుతున్నారు. ఇప్పుడు ఏమికష్టంవస్తోందంటే పంచాయితీబోర్డులు ఏదైనా నిర్ణయంచేస్తే దానికిభిన్నంగా executive officer లు ప్రవర్తిస్తాంటే ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. సంస్థలలో లోపాలుండవచ్చును. ఏవైనా లోపాలుంటే అవి సవరించుకోవచ్చును. ఇప్పుడు సమస్య ఏమిటంటే

11th May 1954]

executive officer లు పంచాయితీ బోర్డుకు లోబడి ఉండేటట్లు చట్టం సవరించుటకు ప్రభుత్వం అంగీకరిస్తోందా ?

The Hon. Sri P THIMMA REDDI :— Executive officer పంచాయితీబోర్డు నిర్ణయాన్ని వ్యతిరేకించుటకు ప్రయత్నిస్తే Executive officer చర్య చట్ట విరుద్ధంగా ఉంటే దాన్ని గురించి పరిశీలించుటకు ఉద్యోగస్థులున్నారు. ప్రభుత్వం ఉంది. పంచాయితీబోర్డుకాని executive officer గాని సరిగా నడుచుకోకపోతే ప్రభుత్వం చర్యతీసుకుంటుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU — నా question కు సరిగా సమాధానం లేదండి.

Sri G. NAGABHUSHANAM —Is it a fact that the Andhra State has issued instructions not to open fresh panchayats in the Andhra State ?

The Hon. Sri P THIMMA REDDI —It is not fully correct.

Sri T. NAGI REDDI —How far is it correct ?

The Hon. Sri P. THIMMA REDDI — It is correct to some extent

పంచాయితీలను క్రొత్తగా ఏర్పాటు చేయుటకు, క్రొత్తపద్ధతిని ఏర్పాటు చేసుకుటకు అగత్యం వుంది. ఇంతవరకు కొన్ని కారణాలవల్ల నిలపడం జరిగింది. క్రొత్తపంచాయితీలను త్వరలో ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

Sri PILLALAMARRI VENKATESWARLU — ప్రశ్న ఏమిటంటే executive officer లు పంచాయితీ బోర్డు నిర్ణయాలకు లోబడి పనిచేయునట్లు ప్రస్తుత చట్టంలో లేదు. అల్లా కాకుండా executive officer లు పంచాయితీ బోర్డులకు లోబడి పనిచేయునట్లు చట్టం సవరిస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI :—పంచాయితీ బోర్డులకు సహాయపడుటకే executive officer లు. ఇక్కడ లోబడి, వెలుపడి అనే ప్రశ్న లేదు.

*Permanent Building for Stationary Sub-Magistrate's Court in Kanigiri*

*467 Q.—Sri G YELLAMANDA REDDI —Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government have sanctioned for a permanent building for Stationary Sub-Magistrate's Court in Kanigiri, Nellore District, and

(b) if so, when the work will be started?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) The Government have sanctioned a sum of Rs. 18,500/- for improvements to the District Munsif's Court, Kanigiri in order to accommodate the Court of the Stationary Sub-Magistrate, Kanigiri.

(b) The work was commenced in December 1953.

*Representation from the inhabitants of Harijan palems of Nellore Taluk*

*468 Q.—Sri K KRISHNA RAO —Will the Hon. the Minister for Land Revenue be pleased to state

(a) whether the Revenue authorities and or the Government received representations from the inhabitants of Harijanapalems and other hamlets of Madamanur, Zangamvari Doruvu (hamlet of Kothapalem), Peddacherukur, Guntakatla (hamlet of Molluru), Kakupalli, all of Nellore Taluk about the encroachments into pathways and Donkas leading to Harijanapalems, Gammallapalems etc., by the ryots owning lands near the said pathways and Donkas, and

(b) if so, the action taken thereon?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

Sri K. KRISHNA RAO :— దాన్ని గురించి representations పంపినది నేనే. గవర్నమెంటుకూ, తమకూ కూడా పంపినాము. ఎట్లా రాలేదో తెలియడంలేదు ?

*Recruitment of District Munsifs in the State*

*469 Q.—Sri P. RANGA REDDI —Will the Hon. the Minister for Finance and Law be pleased to state

(a) the number of District Munsifs who are in service in Andhra State, and who are temporarily appointed;

(b) the categories of services from which these temporary District Munsifs were recruited and how many from each category were selected,

(c) the basis on which the recruitment was made; and

(d) whether there is any proposal under consideration of the Government to fill up the vacancies, in which the temporary District Munsifs were appointed by candidates selected by the Andhra Public Service Commission.

The Hon. Sri T. VISWANATHAM —

(a) Total .... .... 66
Temporarily appointed 22

(b) *The Madras High Court Service:*

| | |
|---|---|
| Bench Clerk .... .... | 1 |
| Translator .... .... | 1 |
| *The Madras Judicial Ministerial Service:* | |
| Sherishtadars of District Courts and Sub Courts .... .... | 4 |
| Official Receivers .... .... | 3 |
| *The Andhra Subordinate Magisterial Service:* | |
| Sub Magistrates .... .... | 2 |
| Additional First Class Magistrates | 5 |
| *The Andhra General Subordinate Service Class XXX* | |
| Assistant Public Prosecutors .... | 6 |
| Total .... | 22 |

(c) On the basis of vacancies and candidates available.

(d) Yes. The claims of the temporarily appointed men also will be considered by the Andhra Public Service Commission.

(a) ఆంధ్రా స్టేటులో పనిచేస్తున్న జిల్లా మునసబుల సంఖ్య 66. అందులో temporary గా appoint ఐనవారి సంఖ్య 23.

(b) to (d) Madras High Court Service నుంచి, Bench clerk ఒకరు, Translator ఒకరు. The Madras Judicial Ministerial Service నుంచి జిల్లా కోర్టు, సబు-కోర్టు, సిరస్తాదార్ల నుంచి నలుగురు, Official Receivers ముగ్గురు. The Andhra Subordinate Magisterial Service నుంచి Sub Magistrates ఇద్దరు, Additional First Class Magistrates 5 గురు. The Andhra General Subordinate Service Class XXX నుంచి Assistant Public Presecutor లు ఆరుగురు. మొత్తం ఇరవై ఇద్దరు. చివరి భాగం whether those appointed etc. దానికి ఆలోచనలో యున్నది. ఇప్పుడు temporary గా appoint అయినవారు కూడా Service Commission ముందు వెళ్ళుటకు అవకాశం వుంటుంది

Sri P. RANGA REDDI:—అసలు Service Commission ఎందుకు temporaryగా తీసుకోవడం ఏర్పడింది? Temporary గా తీసుకోవడంలో legal profession నుంచి ఎంతమందిని, services నుంచి ఎంతమందిని తీసుకొన్నారు? ఈ విషయంలో ఏ నియమం పాటించ బడింది?

The Hon. Sri T. VISWANATHAM,— మొదట 50-51 లో అయినది. అది Composite Government లో ఉండగా జరిగింది. తరువాత జరిగే recruitment లో rules మారుద్దా మని అనుకున్నాము. Rules మార్చడం Andhra Province ఏర్పాటైన తరువాత జరిగింది. అలోపున మార్పులేదు. ఆ కాల పరిమితిలో ఇరవై ఇద్దరిని టెంపొరరీగా వేసుకున్నారు.

Sri T. N. VENKATASUBBA REDDI—This filling up of vacancies temporarily without any rules has become a custom with the Government in various departments. May I know why these temporary vacancies are being filled up without any rules and without reference to the Public Service Commission for a long time?

The Hon. Sri T. VISWANATHAM— నేను మొదటనే మనవి చేసుకున్నాను. Special rules promulgate కాక ముందు వీరిని తీసుకొన్నారు. అవి హైకోర్టువారు ఇచ్చిన పేర్లు. ఎన్నో డిపార్టుమెంట్ల నుంచి తీసుకొన్నారు. ఫలానా ఫలానా డిపార్టుమెంటు అనికూడా చెప్పాను. అందులో habit ఏమి లేదు. మనగవర్నమెంటు కొత్తగావచ్చిన తరువాత కొన్ని కొత్త రూల్సు promulgate చేసి పబ్లికు సర్వీసు కమీషనుకు ఒప్ప గించాము.

Sri T. NAGI REDDI—22 మందిని appoint చేశామని చెప్పారు. వారిలో ఆంధ్రప్రభుత్వం ఏర్పడిన తరువాత appoint చేయ బడినవారు ఎందరు?

The Hon. Sri T. VISWANATHAM:— నేను వచ్చిన తరువాత ఇద్దరిని appoint చేయడం జరిగింది.

Sri S. VEMAYYA.—May I know the number of scheduled caste members out of these 66 and 22 district Munsifs respectively?

The Hon. Sri T. VISWANATHAM:—I shall get the information.

Sri P. RANGA REDDI.—Temporary గా appoint చేయబడిన వాండ్లకు వెంటనే probation ప్రారంభించ బడుతుందా? వాండ్లకు ఏమైనా conditions ఉన్నాయా?

The Hon. Sri T. VISWANATHAM:- ఈ temporary appointments చేయడంలోకూడ qualification ఉన్న వారినే హైకోర్టు తీసుకొంటారు. వాండ్లు రికమండేషన్ మీాద తీసుకొనబడ్డ వారేగాని ఇతరత్రకాదు. ఈరూల్సు Promulgate

అయిన తరువాత ఇప్పుడున్న 22 మందిని పబ్లికు సర్వీసు కమిషన్ ఒప్పుకోకపోతే, వాండ్లు తిరిగి వెళ్ళిపోతారు.

Sri T. N. VENKATASUBBA REDDI —I think the Hon. Minister has misunderstood me. Whenever there are any vacancies in any Department of the Government, the Government are fully aware that such vacancies are going to arise beforehand. In such cases, why should not the Government make rules in time or refer the matter to the Public Service Commission instead of first filling up the vacancies and then framing rules in each case? By doing so, the Government can avoid the criticism that they are showing favouritism.

The Hon. Sri T. VISWANATHAM:— నేనేమి misunderstand చేసికొనలేదు. Life time వరకు దీనిని temporary చేస్తే దీని వల్ల ప్రయోజనం ఏమని అన్నారు. ఈ 22 మందిలో కూడ 20 మంది మాత్రమే temporary గా తీసుకొనడం జరిగింది. ఇప్పుడు స్పెషల్ రూల్సు promulgate చేస్తూఉన్నాము. ఇద్దరిని మాత్రము మేము తీసుకొన్నాము.

Sri M. VEERABHADRAM —ఆఇద్దరు ఎవరు? వాండ్లను ఎప్పుడు appoint చేశారు?

The Hon. Sri T. VISWANATHAM — జ్ఞాపకం ఉంటే ఇద్దరని చెప్పాను. వాండ్లు ఇద్దరు ఎవరో చెప్పలేను.

Sri T. N. VENKATASUBBA REDDI.— On a point of personal explanation. I was not referring to the Judicial department alone. I was talking generally and I shall be glad if the Hon. Chief Minister can make a comprehensive statement on this point.

The Hon. Sri T. PRAKASAM — That statement would be given very soon.

Sri P. V. R. GAJAPATHI RAJU :— Would the Hon. Chief Minister fix a date? "Very soon" may mean one month or ten years. (Laughter)

The Hon Sri T PRAKASAM -Not so long as that. Much earlier than that Everybody is there to think as he likes and feel as he likes. But so far as we are concerned, we shall try to give this information even before this session closes.

Sri P. V. R GAJAPATHI RAJU -If it is possible, he will make the statement? If it is not possible, he will not make the Statement.

The Hon. Sri T. PRAKASAM — That does not require any answer from me. The Raja Sahib can answer it himself.

*Schemes under Five-Year Plan in Andhra*

* 470 Q—Sri G. C. KONDIAH —Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state.

(a) the amount to be spent under 'Five Year Plan' in Andhra, and the details of the amount:

(b) the amount to be spent in Nellore District, and the details of the amount:

(c) whether the Nandikonda Project is included in the Five year Plan

(d) whether the Andhra Government recommended Somasila Dam' on Pennar River as a part of 'Nandikonda' project for the benefit of Nellore District; and

(e) Whether the Government are aware that the Madras Engineers have taken 'Nandikonda' right channel in a very low level which covers about 3½ lakhs of acres out of its use in Nellore District?

This question may be taken up tomorrow.

Mr. SPEAKER —Why?

Sri G. C. KONDIAH—It is an important question and there is no time now.

Mr. SPEAKER—All right, it will be taken up tomorrow.

*Sub-Inspectors and Circle Inspectors in Anantapur District.*

* 473 Q—Sri G. SIVASANKARA REDDI .— Will the Hon. the Deputy Chief Minister be pleased to state the number of Sub Inspectors and Circle Inspectors who have got a service of more than 30 years in the District of Anantapur and who are yet in service without being asked to retire ?

The Hon. Sri N SANJEEVA REDDI :— There is no Inspector of Police in the Anantapur District who has got a service of more than 30 years, but there are three Sub Inspectors of Police in that District with a total service of more than 30 years. The question of asking the three Sub-Inspectors to retire does not arise as none of them has attained the superannuation age of 55 years prescribed under the rules.

Sri G. SIVASANKARA REDDI — Probation కాలముకంటె ఎక్కువగ అక్టుచేసిన హెడ్ కానిస్టేబిల్సు చాలామంది అనంతపురం జిల్లాలో ఉన్నారు. అందువల్ల 25 ఏండ్లపైబడి సర్వీసుకల వాండ్లను రిటైర్ చేస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI — వాండ్లకు 55 ఏండ్లు కావాలి. అంతకు లోపలవాండ్లను రిటైరు చేయించుటకు అధికారములో ఏదో తప్పుచేస్తే రిటైరు చేయించవచ్చును గాని ఇతరులకు ప్రమోషన్‌కు అవకాశము కల్పించుటకు వీండ్లను రిటైరు చేయించడం సాధ్యంకాదు.

*474 Q.—Mr. SPEAKER.—The Hon. Member is not present. So it is deemed to have been withdrawn.

*Malarial belt in Nellore District*

* 475 Q—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) the places that have been declared as malarial belt in Nellore District;

(b) the special steps taken in the matter; and

(c) the amount incurred in this affair towards (1) staff and (2) medicine ?

The Hon Sri D SANJIVAYYA —
(a), (b) (c) :—A statement ([a]) is placed on the table of the House.

Sri T. NAGI REDDI, — ఈ స్టేటుమెంటు చూచిన తర్వాత, 1951, 1952 1953 సంవత్సరములలో మనము తీసుకొన్న చర్యలవల్ల మలేరియా వ్యాధిని యెంత తగ్గించగలిగామో ప్రభుత్వం తెలియచేయగలదా ?

The Hon. Sri D. SANJIVAYYA — I am sorry I shall not be able to give an answer straight-away now.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU — వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు అన్నిటికి రూల్సు మాట్లాడేవారు, Assembly Hall లో పేపరు చదువవచ్చునా ?

Sri VAVILALA GOPALAKRISHNAIAH - తరువాత వచ్చే ప్రశ్న విషయమై కొన్ని విషయాలకోసం చూస్తున్నాను.

*Candidates recommended for training in crop protection technique to United Kingdom*

* 476 Q—Sri K. GOVINDA RAO :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state

(*a*) the number of candidates recommended by our Government for being sent to United Kingdom for training in Crop Protection Technique during 1954, and

(*b*) of them, how many candidates have been approved by the Government of India ?

The Hon. Sri P. THIMMA REDDI .—

(*a*) No candidate could be recommended by the Government for the fellowship.

(*b*) This does not arise.

***Waste lands assigned to ex-army men in Kavali Taluk of Nellore District.***

*462 Q.—Sri K. KRISHNA RAO :— Will the Hon the Minister for Land Revenue be pleased to state :

([a]) Vide Appendix I at page 155 infra.

(*a*) whether it is a fact that ex-army men to whom Government waste lands were allotted and assigned for cultivation in 1945 in Thallapalem, Kavali Taluk, Nellore District, have been directed by the Revenue authorities in December 1952, to pay amounts at the rate of Rs.600/- per acre, or agree to pay the amount per acre for the entire extent assigned to them,

(*b*) the number of ex-army men who were assigned lands in the village in clause (a) between 1945 and 1950,

(*c*) of the number in clause (b) the number who are continuing to cultivate the lands assigned to them in Fasli 1362 and in Fasli 1363;

(*d*) whether it is a fact that the village munsif of Thallapalem has threatened violence against ex-army men who continue cultivation of the lands in clause (a) in Fasli 1362; and

(*e*) if so, the action taken on the representation of the said ex-army men in this regard to the officer of the Employment Exchange, Nellore?

The Hon. Sri P. THIMMA REDDI.—

(a) The answer is in the negative.

(b) One.

(c) None.

(d) The answer is in the negative.

(e) Does not arise.

## II. POINT RE: LOUDSPEAKER ARRANGEMENTS NEAR THE ASSEMBLY

Sri K. GOVINDA RAO:—నేను తమకూ, సభవారికి నిన్న చెప్పాను. ఈ ప్రేక్షకుల సంఖ్య చాలా పెరిగిపోతున్నది. రోజూ మా మీాద పడుతున్నారు. టెక్నికల్‌గా ఏమైనా చిక్కులు వుంటే, ఈ ప్రక్కనే వున్న లాబీలో ఒక దూరశ్రవణ యంత్రాన్ని ఏర్పాటుచేస్తే 200 మంది వినటానికి అవకాశం వుంటుంది. దానివల్ల యితరత్రా నష్టము ఏమీా వుండదని చెప్తున్నాను. కాబట్టి దానినిగురించి తగు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

Sri C. V. K. RAO:—ఎండలు తీవ్రంగా వుండుటచేత ఒక చిన్న పందిరి వేయుటం చాలా అవసరం. ఇది నేను serious గానే చెప్పు తున్నాను. మనకు ఎండల తీవ్రత తెలియుటం లేదు.

Mr. SPEAKER — Sri C. V. K. Rao has taken possession of the House without my permission. Therfore there is no fear of Mr. Varadachari doing so.

Sri K. VARADACHARI.—విసనకర్రల ఏర్పాటు చాలా కష్టముగా వున్నది. ఇతర ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

Sri K. RAJAGOPALA RAO.—శాసన సభ సమావేశాల టైము మార్పుచేసి ఉదయం ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుంది.

The Hon. Sri N. SANJEEVA REDDI.— నిన్ననే చెప్పారు మైక్స్ ఎక్కడ వేస్తే బాగుంటుందో తమతో సంప్రదించి, తరువాత ఒక నిర్ణయమునకు వద్దామని అనుకున్నాం. రెండో విషయం, Time మార్పు చేయుటం విషయంలో, ఉదయం 9 గంటలకు ఏర్పాటుచేసి, 1-30 వరకు వుంచడానికి మాకు ఆక్షేపణ ఏమీ లేదు. అదికూడ Speaker గారితో చేంబరులో మాట్లాడి, ఈ సాయంత్రంలోగానే చెప్పు తాను.

Mr. SPEAKER:—ఉదయం 8 గంటలకే పెట్టితే బాగుంటుందేమో? తరువాత మాట్లాడుదాము.

## III. PROHIBITION ENQUIRY COMMITTEE REPORT

Sri PILLALAMARRI VENKATESWARLU:—గత శాసన సభలో రామమూర్తి కమిటీ రిపోర్టును గురించి discuss చేయుటానికి ఒకరోజు ఏర్పాటు చేస్తామని వాగ్దానము చేశారు. దానిని ఏ రోజు చర్చకు ఏర్పాటు చేస్తారో చెప్పటం చాలా అవుసరం. ఆ విషయం గురించి, ఇందులో ఎక్కడా చెప్పబడలేదు. దానిని గురించి కూడా list of business లో ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

Mr. SPEAKER:—I think the information can be had to-morrow because the concerned Minister is not here now.

Sri PILLALAMARRI VENKATESWARLU — మంత్రిగారు, ఉప ముఖ్య మంత్రిగారు యిక్కడే వున్నారు. ఈ విషయాన్ని తేల్చేది వీరు యిద్దరే. అందువల్ల వీరు యిప్పుడు చెప్పటానికి వీలు వుంటుంది. ఇది చాలా ముఖ్యమైన విషయం. త్వరగా చర్చించడం చాలా మంచిది.

Mr. SPEAKER —If the Leader of the House or the Deputy Leader can answer, they may do so; otherwise it may be answered tomorrow.

The Hon. Sri N. SANJEEVA REDDI —important గవర్నమెంట్ బిల్సు చాలా వున్నవి. ముందు వీటిని గురించి ఆలోచించాలి. ఆ తరువాత అవసరమైతే వాటిని గురించి ఆలోచించుకోవచ్చును.

Sri K. VENKATANARAYANA DORA — మీరు అన్ని బిల్లులు సావధానంగా సాకల్యంగా చర్చించుకోటానికే వాల్తేరులో సమావేశమయ్యారు. శ్రీ విశ్వనాథంగారు, మనల నందరినీ ఆహ్వానించారు. ఆ బిల్లు లన్నింటిని ఈ శాసన సభలో 4 రోజుల కొకటి చొప్పున తీసుకొని రావచ్చును. తామందరూ శాంతముగా ఒక నెల రోజులు యిక్కడ గడిపి, యీ బిల్సును పూర్తి చేసుకోవచ్చును.

Sri C. V. K. Rao rose to speak.

Mr. SPEAKER.—Order, Order. What is all this about? There is no such subject before the House and every member rises and speaks. Let us now go to the next subject.

## IV—BUSINESS OF THE HOUSE.

Sri M. HANUMANTHA RAO.— ప్రోగ్రాం ఏమిటో, రూల్సు ఏమిటో మాకు వివరంగా తెలియటంలేదు. ఎంత time తీసుకుంటుందోగూడ ఒక అభిప్రాయంలేదు. ఇప్పుడే ఉపముఖ్యమంత్రిగారు శెలవిచ్చారు. అవసరమైతే, అనుకూలమైతే, తెద్దాము అని అన్నారు. ఇది చాలా అనుచితంగా వుంది. గత శాసనసభలో, యీ రామమూర్తి కమిటీ రిపోర్టును, తప్పని సరిగా, సాధ్యమైనంత త్వరగా చర్చనీయాంశముగా, చేస్తామని చెప్పారు. దానినిగురించి ఇప్పుడు ఏమీ చెప్పటం

లేదు. సాధ్యమైనంత త్వరగా చర్చకు తీసుకురావాలని, కోరుతున్నాను. వెంటనే ఆలోచించి time నిర్ణయించవలసినదిగా కోరుతున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU .— ప్రోగ్రాం విషయం, అడుగుతున్నారు. గత శాసనసభలో వాగ్దానం చేశారు ఇప్పుడు, దీంట్లో ఆ సంగతి ఏమీ లేదు ఇది నిర్ణయించమని, ఫలాని date న చర్చిస్తామని చెప్పటం అవసరం. వెనుకటి వాగ్దానం ఏమైంది ? దీనిని గురించి ఖచ్చితముగా చెప్పమని కోరుతున్నాను.

Mr. SPEAKER -We shall talk about this tomorrow.

Sri C. V. K. RAO — ఒక మంచి శుభవార్త. శ్రీ సంజీవయ్య గారు వివాహమైన నాలుగు రోజుల తరువాత, యీ సమావేశమునకు వచ్చినందులకు మనమందరము వారిని అభినందించు చున్నాము. మంత్రి గానే గాక, కుటుంబ బాధ్యతను గూడ వహించారు. ఈ శుభసమయ మును మనమందరము తలచు కొనుట మంచిది.

## V—ADJOURNMENT MOTION RE CONSTRUCTION OF ASSEMBLY HALL AT KURNOOL WITHOUT LEGISLATIVE SANCTION.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— Mr. Speaker, Sir, I beg to move

for the adjournment of the House to discuss a definite matter of urgent public importance, namely,

"that the House stands adjourned to discuss the situation arising out of the proposal of the Government to spend over and above the sum allotted in the Budget for 1954-55 for the construction of the Andhra Legislative Assembly Building at Kurnool."

Mr. SPEAKER :— How is it a matter of urgency ?

Sri VAVILALA GOPALAKRISHNAIAH:-Budget లో ఎంత మొత్తము ఏర్పాటు చేశారో, అంతే ఖర్చు పెట్టాలిగాని, అంత కంటే ఎక్కువ ఖర్చుచేయుటానికి వీలులేదు. Budget మొత్తం వరకే ఖర్చుచేయవలసి వున్నది, అసలు చెప్పిన మొత్తంకంటే, 10 కోట్లు ఖర్చు పెట్టితే, దానినిగురించి, యిక్కడ తీసుకొని రావలసిన అవసరం వుంది,

Mr. SPEAKER — How can you say that it is a matter of urgency. The House can refuse sanction when the matter comes before the House in the shape of supplementary demand and Government will suffer.

Sri VAVILALA GOPALAKRISHNAIAH - గవర్నమెంట్ డబ్బు ఎక్కువగా ఖర్చుపెట్టుతున్నారు. జిల్లాబోర్డులోను, తాలూకా బోర్డులోను, పంచాయితీబోర్డులోను, ప్రెసిడెంట్లు అనవసరముగా, ఎక్కువ ఖర్చుచేస్తే వారి వద్దనుండి, ఆ డబ్బును రాబట్టుకోటానికి, అవకాశం వుంది. గవర్నమెంట్‌లో, మంత్రులు అదనముగా ఖర్చుచేస్తే వారివద్దనుండి డబ్బువసూలు చేయటానికి, కాన్‌స్టిట్యూషన్‌లో, ఎక్కడా లేదు.

Supplementary Demand వచ్చేలోపల దీనిపైన ఎక్కువగా ఖర్చు పెట్టడం జరుగుతుంది. మరల రేపు Supplementary Budget వచ్చినపుడు ఏమి చేయడానికి వీలుండదు. దానివల్ల ప్రయోజనంలేదు అంతే కాకుండా supplementary demand అంటే మొదట ఒక పనికి ఒక లక్షరూపాయలు కేటాయించి ఉండిన దానికి మరొక 15 నెలలో ఆ విధంగా కొద్ది మొత్తమును అదనంగా అడగవలసియుంటుంది గాని ఒక లక్ష రూపాయలకు 9 లక్షలు రూపాయలు అదనంగా అడిగి మొత్తం 10 లక్షల రూపాయలకు demand చేయడమంటే అది చాలా అన్యాయంగా ఉంటుంది. రెండవది token grant అని చెప్పి వందరూపాయలకు వెయ్యిరూపాయలు అడిగితే గవర్నమెంటు ఆ విధంగా ఎంత మొత్తాన్నైనా ఖర్చు పెట్టడానికి హక్కు ఉన్నదా అని అడుగుచున్నాను. ఇది వరకే గవర్నరు Guest House కట్టడానికిని Assembly Hall కట్టడానికిని ఇంత మొత్తమని కేటాయించుకొన్నారు. అటువంటప్పుడు మరల అదనంగా అడగడం సరికాదు. ఈ సందర్భములో ఆంధ్రపత్రికలో ప్రచురింపబడిన ఒక Statement ను వినిపిస్తున్నాను.

పది లక్షల రూపాయలు ఖర్చుపెట్టి శాసనసభా భవనమును నిర్మించ దలచుకొన్నాము. అని సంజీవరెడ్డిగారి స్టేట్‌మెంటు ఉన్నది.

Mr. SPEAKER — I have not yet admitted the motion.

11th May 1954]

The Hon. Sri N. SANJEEVA REDDI —అధ్యక్షా, గోపాలకృష్ణయ్యగారు Guest House గురించి ఒక ప్రశ్న లేవదీశారు. Guest House కు వారే sanction చేశారనేది మరచి పోయారు కాబోలు. Guest House కు budget లో provision ఉన్నది. కొత్తగా, దానికి ఎక్కువ ఖర్చు పెట్ట దలచ లేదు. ఈ Assembly విషయములో మట్టుకు మొట్టమొదట ప్రస్తుతమున్న అసెంబ్లీ భవనము దగ్గరనే కొత్త భవనమును కట్టదలచుకొని ఇప్పుడెట్లాగు ఒక బిల్డింగు ఉండనే ఉన్నది, దానికి తోడు దాని ప్రక్కనే ఒక రెండు లక్షలరూపాయల లోపుగా ఖర్చు పెట్టినట్లైతే సరిపోతుందని అనుకొన్నాము. కాని ఇప్పుడు ఆ స్థలం మార్చి నందువల్ల ఒక శాసన సభా భవనమే కాకుండా Reporter Rooms, Members కు Lobbies ఇవన్నీ కట్టవలసి యున్నది. వీటన్నిటికి డబ్బు ఎక్కువ పడుతుంది. కనుక ఈ విధంగా మొదట అనుకొన్న స్థలము మార్చడంవల్ల, అదనంగా డబ్బు కావలసి యున్నది. అయితే ఇప్పుడు దీని కొరకు ఖర్చుపెట్టబోయే ధనము ఏవిధంగాను నష్టంకాదు. ఎందుకంటె ఇప్పుడున్న Assembly Building, ఇంకొక ఆఫీసుకు P. W. D. ఆఫీసుకో, మరోఆఫీసుకో ఉపయోగపడుతుంది. ఈ విధంగా ఇంకొక ఆఫీసుకు building కట్టనవసరం లేకుండా అవుతుంది. ఇంకో ఆఫీసు కొరకు ఖర్చు పెట్టే డబ్బు ఈ అసెంబ్లీ భవనానికి ఖర్చుపెట్టితే బాగుంటుందని స్థలం మార్చడమైనది. ఇంకొక కొత్త ఆఫీసుకు 4 లక్షల ఖర్చు పెట్టే బదులు ఆ ఖర్చు దీనికే పెట్టి మంచి స్థలములో శాసన సభా భవనమును నిర్మించ దలచాము. ఇపుడున్న శాసనసభా భవనము ఏ ఇతర చిన్న ఆఫీసుకైనా గాని, మరొక చిన్న Secretariat కు గాని ఉపయోగ పడుతుంది. దీనివల్ల ఏ మాత్రము నష్టంలేదు. ఇప్పుడున్న Assembly ఉన్నచోటు బాగలేదు, ఇంకా కిక్కిరిసి పోతుందనే అభిప్రాయముతో ఆ స్థలం వద్దనుకొన్నాము. స్పీకరుగారు చెప్పినట్లు ఈ ప్రభుత్వము అప్పుడప్పుడు బడ్జటులో provision లేని ఖర్చులుకూడా పెట్ట వలసి వస్తుంది, ఆ అధికారము గవర్నమెంటుకు ఉన్నది. వారు చెప్పినట్లు ఈ అదనపు ఖర్చులను అసెంబ్లీలో సభ్యులు అంగీక

రించవచ్చు లేదా త్రోసి వేయవచ్చు. ఈ సందర్భంలో ఈ ఖర్చులకు శాసనసభ ఆమోదము ఇవ్వకపోతే మంత్రులు surcharge భరించవలసి యుంటుందేమోనని గోపాలక్రిష్ణయ్యగారు అన్నారు. దీనిని అందరు భరించడానికి సిద్ధముగా ఉంటాము. అసలు ఈ విషయములో గవర్నమెంటు అదనంగా ఖర్చుచేసే దేమిలేదు. ఇంకొక ఆఫీసు బిల్డింగుకుగాను పెట్టబోయే ధనము దీనికి ఖర్చుపెట్టి ఇపుడున్న అసెంబ్లీ బిల్డింగును ఆ ఆఫీసుకు ఇవ్వవచ్చు అనే ఉద్దేశ్యముతోనే ఈ విధంగా చేశాముగాని మరేమికాదు. ఈ మార్పు మీ అందరి ఆమోదము పొందుతుందనే విశ్వాసముతో ఇటువంటి విషయాలలో ప్రభుత్వము ప్రతిఅణా ఖర్చు చేసినపుడు కూడా adjournment motion అంటే ఈ అసెంబ్లీ కార్యక్రమం నడవడం చాలా కష్టమవుతుంది. బడ్జెట్‌లో provision లేని వాటికి ఎన్నిటికో ప్రభుత్వము ఖర్చుపెట్టవలసి యుంటుంది. వాటన్నిటికి adjournment motion అంటే ఏ పని జరుగదు కనుక దీనికి ప్రత్యేకంగా ప్రాముఖ్యతను ఇవ్వవద్దని అధ్యక్షుల వారిని ప్రార్థిస్తున్నాను.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU:—అధ్యక్షా, హైదరాబాద్ మనకు రాని రోజున అనగా విశాలాంధ్ర రానిరోజున కర్నూలే మనకు శాశ్వత రాజధాని అని సంజీవరెడ్డిగారు ఒక ప్రకటన చేశారు.

The Hon. Sri N. SANJEEVA REDDI:—హైదరాబాదు వచ్చేంతవరకు అని చెప్పాను.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU:—వచ్చేంతవరకు అని ఇదివరకే చెప్పారు. ఇప్పుడు కొత్తగా చెప్పనవసరం లేదు. ఇప్పుడున్న capital temporary గానే అని నిశ్చయించుకొన్నాము. అటువంటప్పుడు విశాలాంధ్ర రానిరోజున ఇదే శాశ్వత రాజధాని అని సెలవిచ్చారు. కనుక ఈ విధమైన Statements ఇచ్చి ప్రజలలో అలజడి కలుగజేయవద్దని మనవిచేస్తున్నాను.

Sri D. Dasaratharamaiah Naidu rose tospeak.

Mr. SPEAKER:—What is the matter? I have not admitted the motion.

11th May 1954]

Sri P. PUNDARIKAKSHACHARYULU — రాజా గారు మాట్లాడిన point of order మీద మీ రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. SPEAKER —I shall give my ruling. This is not a fit matter to be discussed in an adjournment motion. Therefore I rule it out of order.

## VI. GOVERNMENT BILLS.

## THE MADRAS HINDU RELIGIOUS AND CHARITABLE ENDOWMENTS (ANDHRA THIRD AMENDMENT) BILL, 1954.

The Hon. Sri T. VISWANATHAM —Mr. Speaker, Sir, I beg to introduce the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Third Amendment) Bill, 1954 and move that the Bill be taken into consideration.

అధ్యక్షా! ఈ బిల్లు వివరాలుగురించి కొంత మనవి చేస్తున్నాను. ఇప్పుడు మనము చేసేటటువంటి amendments list ఒకటి అచ్చువేసి పంచిపెట్టడం జరిగింది. ఇందులో ముఖ్యమైనటువంటి మార్పులు మూడు రకములుగా ఉన్నవి. Supreme Court దగ్గరకు Seruru Matam Merchants case వెళ్ళిన సందర్భములో మద్రాసు హైకోర్టులో ఉండగా, Hindu Religious and Charitable Endowments Bill లో అనేక sections చెల్లవు, చట్టవిరుద్ధమని, constitution కు విరుద్ధముగా వున్నవని మద్రాసు హైకోర్టులో చెప్పారు. దానిపైన చెన్నపట్టణం గవర్నమెంటువారు Supreme Court కు వెళ్లారు. అక్కడ ఏమి చెప్పారంటే, ఈ బిల్లు శాసన బద్ధంగానే వున్నది, కాని, కొన్ని సెక్షనులు శాసన విరుద్ధంగా వున్నాయని చెప్పారు. ఆ విధంగా Supreme Court వారు తీర్పుఇచ్చారు. అందులో ఏమి చెప్పారంటే :

"The result therefore is, in our opinion, that sections 21, 30 (2), 31, 55, 56, 63, 64, 65, 66, 67, 68, and 69 are the only sections which should be

declared invalid as conflicting with the fundamental right of the respondent."

అని కొన్ని sections పేర్కొని, అవి invalid అని అన్నారు. ఎందుకని అంటే Section 76 (1) if void is beyond the competence of the Legislature.

అని ఈ sections అన్ని కూడా ultravires అని చెప్పారు. ఈ section ultra vires అని అన్నట్లైతే, అసలు Act అంతా రద్దయినట్లవుతుంది. ఎందుకంటే, గవర్నమెంటుకు ఈ Charitable Endowment మీదను, Religious Institution మీదను ఏ హక్కులైతే వున్నవో, ఆ హక్కులు నిలుపుకోనేందుకు కావలసిన ఈ sections అన్నీ కూడాను ultra vires అని అన్నట్లైతే అసలు ఈ Act రద్దయినట్లవుతుంది. కనుక దీనికి వెంటనే తగిన amendments చేసుకోక పోయినట్లైతే, Temples మీదను, Religious Institutions మీదను మనకు పూర్తిగా అధికారము పోతుంది. అందుచేత Constitution కు విరుద్ధంగా వున్నదని ఏ కారణముల వల్ల చెప్పారో, ఆ లోపములను సరిదిద్ది, వాటిని ఏ విధంగా సమర్థించడానికి వీలగునో, ఆ విధంగా ప్రతి section సవరించవలసి వచ్చింది. ఉదాహరణకు 21 వ సెక్షను ఫలానా కారణం చేత Constitution కు విరుద్ధమని అన్నారనుకోండి, వారు చూపించిన లోపములను సవరించి ఆ సెక్షనును సమర్థించవలసి యుంటుంది.

ఇప్పుడు 21-వ సెక్షను అయితేనేమి మరొకటి అయితేనేమి ప్రతిదానికి ఇదేవిధంగా వున్నది. ఇటువంటివి statement of objects and reasons లో కొన్ని సూచించి యున్నారు. అవి మీరు చదివే యుంటారు. ఇప్పుడు Section 21 వున్నది. దేవళములో సరిగా పనిచేస్తున్నారా లేదా? అనే విషయము వున్నది. Inspecting Officers Temples లోకి వెళ్ళవచ్చును. గుడిలోపలికి పోవచ్చును. రిపోర్టులు వగైరా తనిఖీ చేయవచ్చును. ఇవన్నీ వివరంగానే కన్పిస్తున్నవి. కాని సుప్రీం కోర్టువారు యిచ్చిన జడ్జిమెంటులో ఏమి వున్నదంటే, Inspection కు ముందుగా నోటీసు యివ్వాలని వున్నది.

Temple లోపలికి వెళ్ళిన తరువాత అక్కడ వుండే usages ప్రకారం ''గర్భగుడిలోపలికి పోకూడదు'' అని యేమి లేదనిన్నీ అందువల్ల ultra vires అయినదనిన్నీ అన్నారు. అందుచేత Inspecting Officers Temple వద్దకు వెళ్ళి Inspection చేసేటటువంటి హక్కు ప్రభుత్వానికి వున్నప్పుడు, కొన్ని reasonable restrictions తో వారి విధులను నెరవేర్చుకోవాలి. అక్కడ వున్న privileges use చేసుకోవాలి అందుచేత యిప్పుడు యీ amendment చేస్తున్నాము. Inspecting Officers, Inspection కు వెళ్ళినప్పుడు అక్కడ వున్న సాంప్రదాయాన్ని బట్టి గర్భగుడిలోనికి వెళ్ళకూడదు అనే దాన్ని తప్పించి, మిగిలినవి inspection చేసుకుందామని అంటున్నాను. అటువంటి యిబ్బందులు యీ సవరణవల్ల తీసి వేస్తున్నాము. యింకా మిగిలినవి ఎన్నో వున్నవి. అవన్నీ మీరు చదివివుంటారు. ఈ సందర్భములో నేను దీర్ఘ ఉపన్యాసము యేమీ చేయదలచలేను. సభ్యులుకూడా అంత సీరియస్‌గా తీసికొని పెద్ద ఉపన్యాసాలు చేయనక్కరలేదు. ఈ institution పైన గవర్నమెంటుకు వున్న హక్కు మనము పోగొట్టుకోకూడదు అలాగు చేయకపోతే మనకు వున్న హక్కు పోతుంది. అందుచేత సుప్రీం కోర్టువారి జడ్జిమెంటు పైన యీ యాక్టులోని 21, 30 (2), 31 (2), 55, 56 సెక్షనులకు amendments చేయడం జరుగుతున్నది.

ఇక 63 నుంచి 69-వ సెక్షనువరకు Temples notification కు సంబంధించినవి. ఈ సెక్షనుల ననుసరించి Temples లో మేనేజిమెంటు సరీగా లేకపోతే temple ను నోటిఫై చేయవలసి వుంటుంది. అసలు యీ నోటిఫికేషను విషయము పాత యన్డోమెంటు యాక్టులోనే provide చేసి వుంది. అయినప్పటికి సుప్రీం కోర్టువారు చెప్పింది యేమిటంటే, దానికి judicial review యేమి లేదు. కాబట్టి Executive గా temples ను మేనేజిమెంటు చేయించాలని నోటిఫై చేయడమువల్ల నోటిఫికేషను proceedings పైన judicial appeal లేదుకాబట్టి, (63 నించి 69 వరకు) యీ సెక్షనులుకూడా invalid చేస్తున్నామని అన్నారు. అందుచేత

సుప్రీం కోర్టువారు చెప్పింది ఏమిటంటే, కోర్టువారికి Right of judicial review లేనిదే యీ నోటిఫికేషన్ proceedings తప్పు అని అన్నారు. మఠం నోటిఫికేషను పవరు పెట్టుకోకుండా వుంటే టెంపుల్ మేనేజిమెంటు సక్రమంగా నడపటానికి వీలుండదు. అందుచేత notification కు power పెట్టుకొని, కావలసి వుంటే, aggrieved party కి judicial review కు వీలుండే టట్లుగా చేసుకోవటానికి వీలుగా ఒక amendment పెట్టడం అవసరం వచ్చింది. ఇందుకుగాను సుప్రీం కోర్టువారు చూపించిన శెక్షనులను సవరించుచున్నాము. యాక్టులో మరొక శెక్షను వుంది. అది కేవలము మఠాలకే apply అవుతుంది. ఆ శెక్షను మఠాలకు చెల్ల నేరదు అని అన్నారు. మఠాలకు సంబంధించినంత వరకు యాక్టులోని 56-వ శెక్షను complete గా delete చేస్తున్నాము. Religious Endowment కు వర్తిస్తుంది కాని, మఠాలకు వర్తించదని అన్నారు. అందువల్ల మఠాలకు వర్తించకూడదు అని ఒక చిన్న సవరణ పెట్టాము. కాబట్టి గవర్నమెంటు పర్యవేక్షణ క్రింద వుండటానికి వీలుగా ఒక చిన్న సవరణ తెస్తున్నాము.

ఇక రెండవది యేమిటంటే, యిప్పుడు రాష్ట్రంలో దేవాలయాలకు అక్కడక్కడ కొన్నిచోట్ల surplus funds వుంటున్నవి. ఈ surplus funds temples లో కొన్ని specific purposes కు మాత్రమే ఖర్చు చేయటానికి వుద్దేశింపబడి యున్నవి. కాని ఆ పనులకు వుపయోగపరచని కారణముచేత, ఆ funds అక్కడనే వుండటానికి సావకాశము వున్నదే కాని, యీ funds మరొక దేవళమునకు వుపయోగించి తక్కిన దేవళములు కూడా వృద్ధికి తీసుకొని వచ్చే అభిప్రాయము ప్రభుత్వం ఆలోచిస్తున్నది. యాక్టులోని 59-వ శెక్షను క్రింద టెంపులులో కొన్ని మంచి పనులు చేయవలసియుంది, అదేవిధంగా వెనుకబడిన దేవళములను వృద్ధికి తేవాలంటే, యీ సొమ్ము అక్కడ వుపయోగపరచ వలసి వున్నది. లేకపోతే, యీ సొమ్ము వృథాగా అనుపయోగముగా surplus గానే వుంటున్నది. ఇంతవరకు యాక్టు ప్రకారము ఒక దేవళము సొమ్ము మరొక దేవళమునకు వుపయోగించ

టానికి యాక్టువల్ల హక్కు లేదు. ఇటువంటి హక్కు ఇప్పుడు తెచ్చుకోవలసి యున్నది. అందుచేత రాష్ట్రములో దేవళముల యొక్క surplus funds అంతయు జమచేసి, ఒక Common Good Fund అనే పేరుతో ఏర్పాటుచేయవలసి వున్నది. రాష్ట్రంలో ఎక్కడైనా, ఏ టెంపుల్ అయినా, ప్రజాను రాగముగల దేవళమునకు డబ్బు లేకపోతే, యీ సొమ్ములో నుంచి కొంత ఖర్చుపెట్టి, దాన్ని వృద్ధికి తేవాలని వుద్దేశ్యముతో యీ fund ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నది. ఇదికూడా Co-operative Institutionలో మాదిరిగానే ఏర్పాటు చేయాలని ప్రభుత్వోద్దేశము. కాబట్టి, ఈ Common Good Fund అన్ని temples లోనూ వైద్య, విద్యకు సంబంధించిన సంస్థలకు ఉపయోగపరచటానికి వీలు అవుతుంది. ఇంతవరకు ఏమిజరుగుతున్నదంటే, ఏదైనా టెంపుల్‌కి surplus fund వుంటే, దానిలో కొంత సొమ్ము యివ్వమని కోరేటట్లైతే ఒక దరఖాస్తు చేసుకోవాలి. అందుమీద ఆ ట్రస్టీలు తీర్మానం చేయాలి. దానిమీద, Assistant Commissiner, Commissioner గవర్నమెంటుకు సిఫార్సు చేయాలి. ఆ తరువాత గవర్నమెంటు శాంక్షను యివ్వాలి. ఇదంతా జరిగేటప్పటికి చాలా కాలయాపన అవుతున్నది. అట్లా కాకుండా, యీ బిల్లునుబట్టి, ఎక్కడెక్కడ అయితే surplus funds వుంటవో అది Common Good Fund కు చేర్చాలి. అందులోనుంచి ఎక్కడైతే టెంపుల్సు వెనుకబడి వుంటున్నవో ప్రభుత్వంవారు ఆ fund లో నుంచి కొంత సొమ్ము ఆ దేవళమునకు అందజేసి అభివృద్ధికి తోడ్పడుతుంది. టెంపుల్సుకు సంబంధించిన విద్యాసంస్థలుగాని, హాస్పిటల్సుగాని, సరిగా నడవకపోతే యీ fund నుంచి కొంత ఉపయోగపరచటానికి వీలు అవుతుంది. అంతే కాకుండా యిది వరకు voluntary contribution అనేది వున్నది. వారి యిష్టం వస్తే యిస్తారు, లేకపోతే లేదు. దానికి కూడా application పెట్టుకోవాలి. ఉదాహరణకు ఏ టెంపుల్‌కునైనా ఒక అయిదువందల రూపాయల డబ్బు సహాయము కావలసివస్తే

దానికి దరఖాస్తు పెట్టితే దానికి వారు అభ్యంతరాలు పెట్టవచ్చు. కాని దానిని గవర్నమెంటుకాని, కమిషనరుగాని శాంక్షను చేయవచ్చు. లేకపోతే టెంపుల్ యొక్క ఆదాయమునుబట్టి నూటికి రెండుగాని, మూడుగాని పరసెంటు ప్రకారము విరాళాలు యివ్వవలసి యుంటుంది. ఇదంతా కష్టతరమైన పనిగనుక యీ Common Good Fund అనేది అన్ని దేవళముల surplus fund లోనుంచి ఏ రెండు మూడు పరసెంటో ఒకే చోటుకు కేంద్రీకరించి, వెనుకబడిన దేవళములయొక్క అభివృద్ధికొరకు ఏర్పాటు చేయనలెనని ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము. ఇప్పుడు ఉదాహరణకు శ్రీశైలము దేవళము తీసుకోండి. ఈ దేవాలయము జన ప్రసిద్ధికెక్కినదిగా వుందని అందరికి తెలుసు. దానికి యాత్రీకులు యిచ్చేటి, దిబ్బెములో వేసే డబ్బు తప్ప వేరే Landed Endowments నుంచి ఆదాయము లేదు. ప్రజలు శివరాత్రి, ఉగాది ఉత్సవాలకు వేలకొలది వెళ్ళుతున్నారు దానియొక్క రాబడి, అక్కడికివెళ్ళే ప్రజలకు కావలసిన సౌకర్యాలు చేయటానికి చాలదు. ఇది ప్రపంచములో ముఖ్యంగా మన దేశంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన దేవళముగనుక దీనికి ఇతరత్రా ధన సహాయము యివ్వవలసి వున్నది. ఈ రెండు మూడు పరసెంటే కాకుండా, యింకా ఎక్కువగా విరాళాలు కూడా యీ దేవాలయములనుంచి వసూలు చేసి, యీ Common Good Fund ఏర్పాటు చేయాలని అంటున్నాను. ఈ విధముగా చేస్తేనేగాని రాష్ట్రములో వున్న పేరు సంపాదించిన ముఖ్యమైన దేవాలయాలను అభివృద్ధికి తేవటానికి వీలుండదు.

Sri C. PULLA REDDI :— గవర్నమెంటువారు నిర్ణయించిన ప్రకారము యీ surplus fund లో నుంచి యిచ్చి తీరవలసిందేనా, లేక అది వాలంటరీ అంటారా ?

The Hon. Sri T. VISWANATHAM :— Voluntary basis మీద contributions యివ్వడమునకు యిది వరకే ఒక సెక్షను పాత యాక్టులోనే వున్నది. ఇష్టమైతే యింకా ఎక్కువగానే యివ్వవచ్చు. అది Common గా అన్ని temples యొక్క ఉపయోగముకొరకు ఏర్పడే Fund కాబట్టి

యీ Fund ను వృద్ధిచేయుమనే నా కోరిక. అట్లాచేయక అడిగినప్పుడు యిస్తామంటే, అది కాలయాపనయే, అవుతుంది.

ఇక పోతే మూడవ విషయము యేమిటంటే, దేవాలయాలకు 20 వేల రూపాయలుగాని అంతకు తక్కువగా ఆదాయము వచ్చే దేవాలయాల అజమాయిషీ చేయుటానికి అసిస్టెంటు కమీషనరుకు తోడ్పడటానికి ఏరియా కమిటీలను పాతయాక్టు క్రింద ఏర్పాటు చేశారు. ఈ దేవాలయాలన్నీ గూడ యీ ఏరియా కమిటీవారి యొక్క మేనేజిమెంటు క్రింద జరుగుచున్నవి. ఇదివరకు మన శాసనసభ సమావేశాలలో అనేక మంది సభ్యులు యీ ఏరియా కమిటీలను వేశారేగాని, యివి సరిగా పనిచేయుడము లేదు అని అనేక విధాలుగా విమర్శించారు, ఈ కమిటీలను తీసి వేయమని కూడా సలహా యిచ్చారు. ఒక్కొక్కప్పుడు సభ్యులలో చాలా మంది చాలా నిరసన భావంతో గూడా మాట్లాడారు. అసలు ఈ కమిటీలో వారిని నామినేటు చేయించుకోవడమేగాని వారు ఏ విధముగాను శ్రద్ధ తీసుకోవడము లేదు. మీటింగులకు గూడా హాజరు కావడములేదు, అందువల్ల యీ కమిటీలు వృథాగా వున్నవని అన్నారు. అంతేకాకుండా యీ కమిటీలు కేవలం Intermediary bodies గా వున్నవి. అసలు టెంపుల్సులో పనిచేసేది ట్రస్టీలు. అటువంటి వారిని యీ కమిటీవారు తమ యొక్క అదుపు ఆజ్ఞలలో వుండాలని అంటున్నారు. ఆవిధంగా జరిగితే, temple administration కు చాలా యిబ్బందులు వస్తున్నవి. ఈ కారణములచేత temple administration సక్రమంగా నడిచే పద్ధతికి యీ Area Committees అడ్డుగా వున్నవి గాన, యివి తీసివేస్తూ యీ బిల్లులో ఒక amendment ను తెచ్చాము. యిక మీదట Assistant Commissioner యీ administration లో చాలా భాగము జవాబుదారీ వహిస్తాడు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు యీ బిల్లును సెలెక్టు కమిటీకి వేయాలని అంటున్నారు. సెలెక్టు కమిటీకి వేయుటానికి మాకేమి అభ్యంతరములేదు. గాని, యీ బిల్లును త్వరలో ప్యాసుచేయవలసి యుంది అనేది సభ్యులు గ్రహించాలని అంటున్నాను. సెలెక్టు కమిటీవారు చూడవచ్చును. తగిన

మార్పులు అంటే reasonable గా మార్పులు సూచిస్తే, ప్రభుత్వం అంగీకరిస్తుందికూడా. కాబట్టి సుప్రీం కోర్టువారు యిచ్చిన తీర్పునుబట్టి యీ amendments ను ప్రభుత్వం తెచ్చింది. యీ బిల్లును సెలెక్టు కమిటీలోనే పరిశీలించటానికి నాకు అభ్యంతరము లేదు. దీనికి నేను అంగీకరిస్తున్నాను. కాబట్టి యీ బిల్లును యీ సభవారి యెదుట ప్రతిపాదిస్తూ సెలెక్టు కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాము.

Sri C. V. K. RAO — Sir, May I know what has become of my motion for reference to the Select Committee.

Mr. SPEAKER :— Motion moved is "that the Madras Hindu Religious and charitable Endowments (Andhra Third Amendment) Bill,' 1954 be taken into Consideration."

Sri Vavilala Gopala Krishnaiaha will now move his amendment. Afterwards such of the hon. Members who want to speak can also speak on the amendment.

Sri VAVILALA GOPALA KRISHNAIAH — I move, Sir ' that the Bill be referred to a Select Committee."

Sri C. V. K. Rao:—I Second it.

Sri VAVILALA GOPALAKRISHNAIAH -అధ్యక్షా, క్రిందటి శాసనసభా సమావేశంలో యీ దేవాదాయుల ధర్మాదాయాల బిల్లు చర్చించిన సందర్భంలో మేము ఒక సమగ్రమైన act శాసన రూపంలో తెస్తామని శ్రీ విశ్వనాథంగారు చెప్పారు. ఇప్పుడు తీసుకువచ్చిన యీ amending bill ను చూస్తే, ఎనిమిది పేజీలు పై చిర కనబడేటట్లు చేయడానికి చూస్తున్నారు. ఇది చదవడానికే చాల time అవుతుంది. ఇది Comprehensive గా వుంటుంటూ, యేవో కోర్టులలో వచ్చే చిక్కులు సర్దుకోవటానికి తప్ప, వేరేమీ కనబడడంలేదు. అయితే యిప్పుడు యీ ధర్మాధిపతులు క్రింది వుద్యోగులు మొత్తంగా కలిపి ఆలోచించ వలసిన విషయం ఒకటి. శ్రీ విశ్వనాథంగారు అధికారం

స్వీకరించడంతోనే ఒక విషయం చెప్పారు. ఆంధ్రరాష్ట్రంలో వుండే, ధర్మాదాయాల దేవాదాయలనుండి వచ్చే డబ్బునంతా ఒక నిధిగా యేర్పాటుచేసి, అందునుండి చిన్న చిన్న పనులకు వుపయోగించుకోవడానికి యేర్పాటు చేస్తామని అన్నారు. బహుశః యీ Comprehensive bill, నిజానికి తీసుకు వస్తున్నామంటే, ఈ అభిప్రాయముతో కూడిఇది తీసుకు వస్తున్నారని అనుకొన్నాము. నిజానికి యిదివరకు అర్చకుడు దేవుడిపేర తింటూవుంటే ఇప్పుడు మఠాల అధికారులు అందరూకూడ దేవుడుపేర తింటూండడము మొదలు పెట్టారు. దేవుడు నోరులేనివాడు కనుక వీరు తింటూవుంటే అడ్డురాకుండా చూస్తూ వూరుకొంటున్నాడు. అధికారులు తమ పంపిణీలో మరొకభాగం వచ్చేవిధానం యేలాగున అని అనుకొని, Area Committees ను వేశారు. ఈ Area Committees లో పూర్వపు ప్రభుత్వపక్ష శాసనసభ్యులు తదితరులు కొందరు సభ్యులుగా వున్నారు. మేము Area Committees ను విమర్శ చేస్తున్నాము కనుక యీ bill లో Area Committees నే తీసివేస్తున్నామని చెప్పారు. ఈ రోజున యెందుకు తీసివేస్తున్నామని అడుగుతున్నాను. Area Committees లో యింతకు ముందు వున్న సభ్యులు 5, 6 గురు వుంటే వారు భాగాలు పంచుకొంటున్నారు. రెండు తాలూకాలు వుంటే, నీకు ఒక తాలూకాయని, నాకు ఒక తాలూకాయని భాగించుకొంటున్నారు. నా portfolio లోకి నీవు రావద్దు. నీ portfolio లోకి నేను రాను అని వారు adjustment చేసుకొన్న తాలూకాలు వున్నవి. కాని శ్రీ విశ్వనాథంగారు చెప్పినటుల administration కోసము తంటాలు పడటమేకాని, తరువాత దీనిలో ప్రతిఫలం శూన్యమనుకొని లాభం లేదని మానుకొన్నారు. మరొక మార్గం, గత్యంతరములేక వారు మానేస్తున్నారు. మేము ఏరియా కమిటీలను వ్యతిరేకించలేదు. ఏరియా కమిటీలలో ఈ నాడు జరిగే అక్రమాలను వ్యతిరేకించము. ఈ రెండు విషయాలు ఆలోచిస్తే, యీ amending bill ను తీసుకొని వచ్చుటకు ఆచరణీయమైన మరొక మార్గం లేదా? Centralisation అక్కరలేదు, decentralisation కావాలని చెపుతున్నాము. అధికారాలన్నీ రాష్ట్రప్రభుత్వ అధికారుల చేతుల్లో పెడుతున్నారు. అందుచేత, రాష్ట్రంలో ప్రజాస్వామికం ఒక ప్రక్కన కావాలంటూ అధికారాన్ని కమీషనరు మొదలగు వుద్యోగుల చేతుల్లో పెడుతున్నారు. వారికి

దేవునిమీద విశ్వాసము వుందా ? లేదా ? అంటే వారికి యేలావుంటుంది! ఈ నాటివరకు కూడ యే పెద్ద ఉద్యోగికో కావలసిన సౌకర్యాలు, లంచాలు అన్నీ యిస్తే ఆయనకు దేవాలయంలో యేమి జరుగుతూన్నప్పటికీ అభ్యంతరం వుండదు దేవాలయంలో వుండే దేవుడి వస్తువులు పోతేకూడా, దానిని గురించి ఆలోచించే వారులేరు. ఈ పరిస్థితులన్నీ ఆలోచించి, administration సక్రమంగా నడిపేటట్లుచేస్తే, యెంతో పెద్ద ఆదాయం వస్తుంది. పూర్వపు రోజుల్లో విద్యాభివృద్ధి మొదలైన వాటికి చాలా డబ్బు వుపయోగించేవారు. పూర్వం వుండేటటువంటి village republic మాదిరిగా గ్రామస్వరాజ్యాలు తీసుకువస్తామన్నారు, అందుచేత యీనాడు వారు సమగ్రంగా తగిన బిల్లును తీసుకు వస్తారనుకొన్నాము. అటువంటి Comprehensive bill యేమీ లేకుండా వేరు అంశాలతో బిల్లును తీసుకు వచ్చారు. Comprehensive bill తీసుకు వస్తామంటే మేము వొప్పుకున్నాము. అది చాలవరకు నిజమనుకొన్నాము. కాని మేము యిప్పుడు Area Committees ను విమర్శన చేస్తున్నందువల్ల, వాటిని తీసివేస్తున్నామని చెప్పారు Administration సరిగా నడవడంలేదు కాబట్టి, యీ Area Committees ను తీసివేస్తున్నామన్నారు. ఇదే విధంగా prohibition విషయంలో కూడా administration బాగుగా లేక పోవటంవల్ల, prohibition విధానంలో మార్పు తీసుకొనివచ్చుటకు, ఒక కమిటీని నియమిస్తే, ఆ కమిటీ రిపోర్టును యేమీ పాటించ లేదు. అప్పుడు మేము బాగులేదన్నాము కనుక, తీసివేస్తామన్నారు, యిప్పుడు యీprohibition విషయంలో తీసివేయ మంటున్నారు. అందువల్ల ప్రభుత్వం అవలంభించే యీ వైఖరి ఒక పద్ధతేనా యని అడుగుతున్నాను. వారు ప్రజాస్వామికములో వుండి ఆలోచిస్తున్నారని అంటే, వీరి విధానంలో ప్రజాస్వామికము యేమీలేదు. మంత్రిగారు మాత్రం యీ amending bill చాల పెద్దదైనది అని చెప్పారు.

మరొక విషయం యీ Common Good Fund, certain percentage ప్రకారము దేవాదాయాల ధర్మాదాయాలనుండి తీస్తామన్నారు. కాని, యిందులో "యెంత ఆదాయం వస్తోంది. ఇది లాభం, దీనికి capital యింతవుంది, capital యెంత invest చేశారు" అనే విషయాలు మాత్రం చూడటంలేదు, Common Good Fund

అనే పద్ధతి కాకుండా, దీనిలో వుండే డబ్బును సాంప్రదాయ సిద్ధంగా ప్రధానమైన వాటికే ఖర్చు చేయవలసిన అవసరం వుంది. లేకపోతే, దీనివల్ల లాభంలేదు ఈ amending bill లో clauses తక్కువగా వుండటంవల్ల, యిందులో రెండు, మూడు points తప్ప యేమీ లేవని మంత్రిగారు 1, 2 గంటలలో చర్చ ముగిస్తామంటున్నారు ఇంకా చర్చ continue అయినా సంతోషమే. దీనిని Select Committee కి పంపటకు చాలమంది శాసనసభ్యులు అంగీకరించడమైనది. అక్కడక్కడ మనకు యిష్టమైతే క్రొత్త clauses ను చేర్చడానికి substitute చేయడానికి వీలుగా వుంటుంది. ఇదివరకు సమగ్రంగా తీసుకు వస్తామన్న బిల్లువలె యీ నాలుగు points మాత్రమే కాకుండా, తక్కిన సవరణలతో కూడా బిల్లు తీసుకు వచ్చేటందుకు వీలుగా వుండేటట్లు చేయమని నేను కోరుచున్నాను. కనుక Select Committee కి పంపవలెనని అంటున్నాను కాని, ప్రధానంగా యిప్పుడు మొత్తం బిల్లును approve చేసేముందు యీ common good fund విషయంలో వారి అభిప్రాయాలు యేమిటో చెపితేనే తప్ప, యీ fund యేర్పాటు చేయ వీలుండదు. రెండవది, యీ ధర్మాదాయ దేవాదాయ సంస్థలలో వుద్యోగుల, తదితర సభ్యుల నియామకములో nepotism చూపించటం జరుగుతోంది. అధికారులు యేమి చేస్తున్నా, దేవుని చూచి చేసేదేమీ లేదు. దేవాలయంలోని దేవుని సంగతి యెవ్వరికీ అక్కరలేదు. ఈ రోజునకూడా దేవాలయాలలో నిత్యదీపారాధన జరుగుటలేదు. ఇప్పుడున్నట్లుగా మన యొక్క పార్టీ పాలసీప, పద్ధతిని నడవడానికి ఈ దేవుని డబ్బును ట్రస్టీలు ఉపయోగించడం భావ్యం కాదు.

Mr. SPEAKER —Maths only should be referred.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :- అయితే మంత్రిగారు కూడా ఈ మఠాలను గురించి మాట్లాడవలసి వస్తుంది. మఠాల గురించి నేను మాట్లాడడానికి వీలులేక పోతున్నది కాబట్టి ఆ విషయాన్ని నేను ముట్టుకోలేదు.

ఈ మఠాలవిషయంలో administration బాగా లేదుకాబట్టి ఇంకో అధికారిని వేసి ఆయనకు అప్పచెప్తాం అని చెప్పారు. ఎటువంటి వాడిని వేస్తారంటే, చేసిన తప్పులన్నిటినీ కప్పిపుచ్చేవాడిని వేస్తారు, అతని మీద మీరు ఏమైనా చేయు డానికి వీలుంటుందా అంటే, లేదు. కాబట్టి

వాళ్ళకు ఇష్టం వచ్చిన వాళ్ళనే వేసుకుంటారు. పూర్వం సంస్థానాధిపతులను అమర్చలో పెట్టుటకు Viceroy ని నియమించేవారు. ఈయన పోయి నా యిష్ట ప్రకారం నేను చెప్పినవానిని నియమిస్తూ సంతకం చేస్తావా లేదా అని చెప్పితే ఆయన సంతకం చేసేవాడు. Viceroy ముద్ర వేసినదానిమీద ఇంకోసారి ముద్ర వేయడానికి తప్ప సంస్థానాధిపతుల ఉపయోగములేదు. ఆవిధంగా చేయవలెనని ఆలోచిస్తున్నారా? దేశంలో ఉన్నటువంటి ఆదాయం మీద ప్రభుత్వానికి సంపూర్ణ అధికారంఉంది పౌర నిబంధనలకు అడ్డంవస్తున్నది కాబట్టిఅసలు రాజ్యాంగంలో ఈ క్లాజును మార్చమని కేంద్రప్రభుత్వానికి కూడా వ్రాయడం అవసరం. ఒక బిల్లును మనం ప్రతిపాదిస్తున్నప్పుడు Article 207 ప్రకారం ఆ బిల్లువల్ల ఎవరెవరికి ఎఫెక్టు అవుతుంది ఎంతమట్టుకు నష్టం వస్తుందని, లాభం వుంటుంది అని వివరాలు యివ్వవలసి వుంటుంది. మేము చేప్పేది ఒక్కటే. ఇది ఎన్ని దేవాలయాలకు ఎఫెక్టు అవుతుంది, ప్రయోజనం ఏమైనా ఉందా అని ఆలోచించి దానివల్ల ఆదాయం ఎక్కువ లేకపోతే మనం దాన్ని ignore చేయవచ్చు. అందువల్ల సమగ్రమైన వివరాలతో రిపోర్టును ఒకటి ఇప్పించమని కోరుతూ దీన్ని Select Committee కి పంపించమని కోరుతున్నాను.

Sri C. V. K. RAO— అధ్యక్షా! తమరు ఏ ఆర్డరు ప్రకారం స్పీకర్సును నిర్ణయించారని అడుగుతున్నాను.

Mr. CHAIRMAN :—I have been given a chit containing list of Members by the Speaker, and I find Mr. Varadachari's name in it, and I call upon him to speak.

Sri C. V. K. RAO— నేను ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించాలని ఒక amendment యిచ్చాను. కాబట్టి నా పేరుకూడా అందులో ఉందా, అని అడుగుతున్నాను.

Mr. CHAIRMAN:—The hon. Member's name is not here.

Sri K. VARADACHARI:—Sir,....let me speak in English. (Several Members : Telugu, please)

11th May 1954]

Sri T. NAGI REDDI.—తమకు తెలుగు వచ్చునని అను కుంటాను కాబట్టి స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడితే బాగుంటుంది.

Srı K VARADACHARI — Mr Nagi Reddi can speak equally well ın English and Telugu. Anyway I shall speak ın Telugu.

సరే తెలుగులోనే మాట్లాడుతాను. ఇది చట్ట సంబంధమైంది కాబట్టి కొంత ఇంగ్లీషు వాడవలసి ఉంటుంది. కాబట్టి తెలుగుమాట్లాడితే అందరికీ అర్థంకాదు. మంత్రిగారు సమగ్రమైన చట్టం తీసుకు వస్తామని చెప్పారు ఇదిసమగ్రంగా లేదనే అభిప్రాయంతో శ్రీవావిలాల గోపాల కృష్ణయ్యగారు మాట్లాడారు. అది ఎంత సమగ్రమైనదో నాకు తెలియదు. కాని ఈ చట్టంలో అత్యవసరంగా కొన్నిమార్పులు చేయవలసి వచ్చింది. ఇందులో కొత్తగా ఒకటిరెండు మార్పులు చేయబడ్డాయి. ఆ రెండింటి మీద చర్చ చేయవలసి ఉంటుంది. మిగతా వన్నీకూడా formal గా ముగించ వలసి ఉంటుంది. ఇందులో కొన్ని ఏరియా కమిటీలను ఎత్తివేయడంతోటి దానిని అనుసరించిన మార్పులు అన్నీ చేయవలసి వచ్చింది. ఈ ఏరియా కమిటీలను దృష్టిలో పెట్టుకొని మద్రాసు శాసనసభలో దీన్ని పాస్ చేసుకొన్నాం అప్పుడు నేనూ, శ్రీ విశ్వనాథంగారూ కూడా ఈ ఏరియా కమిటీల విషయంలో చాలా ఆందోళన పడ్డాం. సభలో మాట్లాడినప్పుడు ఇవి ఏమైనా ఉపయోగ కరంగా ఉంటాయా లేదా అనే అభిప్రాయం కూడా వెలిబుచ్చాం. ఆ అభిప్రాయాన్ని ఈ చట్టంలో వెలిబుచ్చి ఈ ఏరియా కమిటీలను ఎత్తివేయడం మంచిదని యీ బిల్లును తెచ్చారు. ఈ ఏరియా కమిటీలు మొదటి నుంచి కూడా నాకు నచ్చలేదు. ఈ ఏరియా కమిటీలలో ఉండే మెంబరులకు అలవెన్సు క్రింద బత్తెముల క్రింద ఖర్చు పెట్టడమే తప్ప ఇంకేమీ ఉపయోగకరమైన కార్యక్రమం వీరిచేత అయ్యేది లేదని అభిప్రాయం నాకు బాగా ఏర్పడింది. నేను ఆశించినట్లుగా మంత్రిగారు ఈ ఏరియా కమిటీలను తీసివేయాలని చెప్పడం నాకు చాలా నచ్చింది. అయితే దీని మీద వాదం మనం చేయవచ్చు.

ఈ కమిటీలను రద్దుచేయటం ఆపివేసి వాటిని రద్దు చేయుటానికి బదులుగా వాటి నిర్వహణలో వాటి విధానంలో కావాలంటే కొన్ని సవరణలు చేసి కొనవచ్చును. కమిటీ వారు సరియైనవారు కాకపోవడం

వల్ల అవినక్రమంగా నడుచుటలేదు. అందులో సరైన వారిని వేసినట్లయితే వాటినిర్వహణ ఎంతో సక్రమంగాఉంటుంది. అందువల్ల వాటిని కమీషనరు అధీనంలోనే అసిస్టెంటు కమిషనరు యొక్క అజ్మాయిషీ క్రింద ఉంచి పనిచేయించినట్లయితే బాగుంటుంది. అలాగున కనుక ఉంటే బాగుంటుందని సభ్యులు చెప్పచున్నారు ఈ విషయం సెలెక్టు కమిటీకి వెళ్ళటం నాకు యిష్టమే. దీనిని సెలెక్టు కమిటీకి పంపటంవల్ల దీనిని రద్దుచేయకుండా ఉంచి సక్రమంగా పనిచేయటంవల్ల దేవాలయముల నిర్వహణ, దేవాదాయములు సక్రమంగా వినియోగింపబడడం జరుగుతుంది. దానికి మనంరూల్సుకు వ్యతిరేకంగా స్పీకరు అనుమతితో హౌసుయొక్క అనుమతితో గవర్నమెంటువారి అనుమతితో ఈ ఏరియా కమిటీలయొక్క powers ను ఇంకా extend చేయవలసి ఉంటుంది. వాటికి scope of the Committee extend చేయడానికి అధికారం వున్న ఆ సవరణలుకూడా చేసుకొనవచ్చును.

దీనిని సెలెక్టు కమిటీకి పంపాలనే దానిని నేను కూడా support చేస్తున్నాను Select committee కి పంపినట్లయితే దానిలోకొంతమంది మేధావంతులుంటారు వారు మంచి సలహాలు ఇస్తారు. అది కూడా మనం చూద్దాము. రెండవ దేమిటంటే ఈ ఎండోమెంట్సు విషయంలో ఈ బిల్లుకు సవరణలు చేయడం విషయమై మొట్టమొదట మద్రాసులో చర్చించబడిన సందర్భంలో నేను, విశ్వనాథంగారు, కె. భాష్యంగారు కూడా ఉన్నాము. ఈ ఏరియా కమిటీల విషయంలో మా యొక్క అసమ్మతిని తెలిపినాము. అప్పటి మా అభిప్రాయము ఇప్పుడు ఈ సవరణ చట్టంలో సూచించబడింది. ఇక మఠాలు సక్రమంగా పరిపాలన జరుగుటకు మానేజరును నియమించే విషయంలో ఒక సవరణ సూచించబడినది. సవరణ సరియైన భాషలో తయారు కాలేదని నా అభిప్రాయము. అసలు చట్టంలో ప్రయోగించిన పదములు administration of the secular affairs of a Math అనేదానికి బదులుగా 'If the Commissioner has reason to believe that a Math is being mismanaged" అని ప్రారంభించారు. అలా కాకుండా ' The secular affairs of the math are mismanaged" అని ఆరంభించి యుంటే బాగుంటుం దనుకుంటాను.

11th May 1954]

Sri K. GOVINDA RAO — సెక్యులర్ అఫైర్సు అంటే ఏమిటండీ ?

Sri K. VARADACHARI — అంటే మతానికి సంబంధం లేకుండా ఉండే విషయాలు. ఈ common fund విషయంలో కొంచెం కష్టం వస్తుందేమో ? మనం చేసే చట్టం కోర్టులోకి పోతుంది. అక్కడ తప్పు పట్టడానికి అవకాశం లేకుండా చూచుకోవాలి. Charitable endowments, religious endowments అనేవి రెండు distinct items. వీనిలో నుండి మనం ఫండ్సు సంపాదించి common purpose కు ఉపయోగించడం సమంజసమని కోర్టులో ఒప్పుకోరేమో ? Charitable purposes వేరు. Religious purposes వేరు. Charitable purposes కు సంబంధించిన డబ్బును religious purposes కి ఉపయోగించడంలో కొంచెం కష్టం వస్తుందేమో. అదే విధంగా religious purposes కి సంబంధించిన డబ్బు charitable purposes కి వినియోగించడం వల్ల కష్టం వస్తుందేమో బాగా ఆలోచించాలి. కాబట్టి దీనిని కొంచెం విభజించి సవరణ చేసుకుంటే ఆ సవరణ అనుకూలిస్తుందని నా అభిప్రాయం Select Committee విషయములో నాకు ఆక్షేపణలేదు.

The House then adjourned for lunch.

(After lunch 3 0 A. M.)

Mr. SPEAKER.—We resume discussion on the Hindu Religious and Charitable Endowments (Andhra Third Amendment) Bill, 1954.

Sri PILLALAMARRI VENKATESWARLU :— శ్రీ వరదాచారిగారు పూర్తిచేయలేదని విన్నాను.

Mr. SPEAKER :—I am told that Sri Varadachari finished his speech.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా ! Religious Endowment Act పరిపూర్ణంగా సవరిస్తాం అని గతంలో విశ్వనాథంగారు వాగ్దానం చేశారు. మున్న పత్రికల్లో ఈలాంటి బిల్లు రాబోతుందని చూసినపుడు ఆ విధంగా సవరిస్తూవచ్చే బిల్లు వస్తుందని ఆశించాం. కాని Supreme Court Judgement

ననుసరించి కొన్ని సవరణలు ప్రతిపాదించి వుంచుకున్నారు. దీంట్లో ఎక్కువమంది అంగీకరించినట్లు Area Committee ను బాగు చేయడం, popular opinion reflect చేసేటట్లు చర్యలు తీసుకుంటారని ఆశించాము. కాని ఆవిధంగా జరగలేదు. కేవలం Supreme Court Judgment అనుసరించి కొన్ని సవరణలు చేస్తూ యీ బిల్లు తయారు చేయబడింది. దీనితోబాటు Area Committees రద్దుచేయాలని ప్రదిపాదించారు. అసలు యీ Act చూస్తే కనుపించే లోపాలు మనవి చేస్తున్నాను. మొదటిది కమీషనరుకు చాలా అత్యధికమైన అధికారాలు యివ్వబడినవి. కమీషనరుల అధికారాలు తగ్గించే మార్గంలో సూచనలు చేయాల్సిన అవసరం వున్నది అంతేకాకుండా Area Committee పునర్నిర్మాణంచేసి పంచాయితీ బోర్డులు మొదలైన యింకా అనేకరకాల popular opinion reflect చేసే మార్గాలున్నాయి. దీంట్లో Area Committees ను ఆవిధంగా పునర్నిర్మిస్తూ సవరణ చేస్తారని అనుకున్నాను అంతేకాదు. గతంలో మనం ఒక amending bill pass చేశాము. దానిప్రకారము తిరుపతి దేవస్థానం కమిటీ రద్దుచేస్తూ యింకోకమిటీ తిరిగి నిర్మించాలని తీర్మానించుకున్నాం. ఆనాడు విశ్వనాథంగారు చెప్పినమాటల్లో రేపు ప్రకటన రాబోతుంది చూడండి, ఎల్లుండి వస్తుంది చూడండి అని చెప్పారు. ఈ నాటివరకు ఏమీ రాలేదు. వాగ్దానాలు చేశారు. శాసనరూపంగా లేకపోవడంవల్ల మంత్రివర్గంపైన binding కాదు.

The Hon. Sri T. VISWANATHAM:— అదేమన్న మాట?

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఏమీలేదు, అమలులోకిమాత్రం రావడంలేదు.

The Hon. Sri T. VISWANATHAM :— శాసనాల కన్న వాగ్దానాలు ఎక్కువ పవిత్రమైనవని నా అభిప్రాయము.

Sri PILLALAMARRI VENKATESWALU :— విశ్వనాథంగారి అభిప్రాయాలు ఆలాగే వుంటాయి. ఆచరణ మరోవిధంగా వుంటుంది. దానివల్ల నేటికీ వాగ్దానాలేగాని శాసనాలు రావడంలేదు.

11th May 1954]

Mr. SPEAKER :— So, hereafter there will be more promises than Bills.

Sri PILLALAMARRI VENKATESWARLU — దేవస్థానాలు reconstitute చేసి దానిలో శాసన సభ్యులకు ప్రత్యేకించి స్థానం వుండాలి అనుకున్నాం. ఆ విధంగా రాలేదు. ఒక explanation కూడా లేదు. ఈ సవరణ చట్టం చూస్తే ప్రధానంగా popular opinion కూడా eliminate చేయడానికి సంకల్పించినట్టు కన్పిస్తున్నది. Area Committtees రద్దు చేయాలని మా పార్టీ రు కోరలేదు. Opposition party లో ఎవరు కోరినట్లూ నాకు గుర్తులేదు. Area Committees పునర్నిర్మించాలి అన్నారు. రాజకీయ పోటీలకు యెక్కువ ప్రాముఖ్యత యివ్వబడింది. అట్లా కాకుండా పంచాయితీబోర్డు మొదలైన popular opinion కి representation యిస్తూ Area Committees పునర్నిర్మించే బదులు వాటిని పూర్తిగా ఎత్తివేయడం సూచించబడింది. ఇది మా పార్టీ అంగీకరించలేదు. Area Committees వుండాల్సిన దేనని విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత Supreme Court judgment వచ్చింది. కొద్దిగా ఒక గంట చదివాను. ఆ Supreme Court Judgment చూసినప్పటికీ కూడా 7 వ page లో ఒకటి వున్నది. ఆ judgment అనుసరించి చూచినా

"It is true that the beneficial interest which he enjoys is appurtenant to his duties and as he is in charge of a public institution, reasonable restrictions can always be placed upon his rights in the interest of the public."

దీనినిబట్టి మఠాధిపతులపై reasonable restriction పెట్టవచ్చునని Supreme Court judgment లో వున్నది. ప్రతిబంధకాలు కూడా జడ్జిమెంటులో వున్నాయి. అంటే మన Constitution చూసినప్పటికీ reasonable restrictions పెట్టవచ్చును అని అంగీకరించడం జరిగింది. అందుచేత Supreme Court judgment దృష్టిలో పెట్టుకొని ఏవిధమైనటువంటి restrictions పెట్టవచ్చునో Select Committee ఆలోచించవలసి వుంటుంది. ఈ విషయమై Law Department

(Sri Pillalamarri Venkateswarlu) [11th May 1954

ఆలోచించలేదని నేను యీనాటికీ అభిప్రాయపడుతున్నాను. మఠాధిపతులు దుబారా ఖర్చుపెడుతున్నారని అందరికీ తెలిసిన సంగతే. Public money మీద మఠాధిపతికి personal property right ఎంతవరకు ఉన్నది అనేది reasonable restrictions ఎంతవరకు పెట్టవచ్చునని ఆలోచించాలి. ఈ విషయం Law Department సరిగా ఆలోచించలేదని ఆరోపిస్తున్నాను.

దీనివల్ల తేలేది ఏమిటి ? మఠాధిపతులకు పరిపూర్ణమైన అధికారాలు ఇవ్వడం జరుగుతోంది. విశ్వనాధంగారు. Law department ప్రధానంగా ఆలోచించ వలసిన విషయం. మఠాధిపతులమీద restrictions ఎట్లా పెట్టవలసి వుంటుందో ఆలోచించాలి. ఆ రకమైన ఆలోచన Law department చేయడం లేదనే నా ఆరోపణ. ఈ విషయం ఆలోచించి నప్పుడు Supreme Court Judgment దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది. ప్రధానంగా చూచుకున్నప్పుడు Supreme Court Judgment అనుసరించే కేవలం ఈ బిల్లు తయారు చేయబడ్డది. Area committees విషయం తీసివేస్తే Supreme Court Judgment అనుసరించే ఈ బిల్లు తయారుచేయబడ్డది. Supreme Court Judgment ఈ area committee లను తొలగించడం సూచించలేదు. దానిని అంగీకరించి అదేవిధంగా యథాతథంగా తీసుకు వచ్చి పెట్టారు. కాని సవరణలు సూచించలేదు. తరువాత clause by clause చర్చించ వచ్చును. Supreme Court Judgment by pass చేయడంలో Law department కు ఆలోచనలేకుండా పోయిందనే అనుమానం నాకున్నది. తరువాత దానిలో ముఖ్యంగా Section 30 లో చూస్తే increased expenditure కు మఠాధిపతులను exempt చేశామని ఉన్నది. Pilgrims ని గురించి మఠాధిపతులు ఇష్టంవచ్చినట్లు చేయుటకు అధికారం ఇవ్వబడ్డది. pilgrims సదుపాయాలు వాటిని గురించి public health వారుగాక మఠాధిపతులు నిర్ణయించవలసినదే. దాన్ని గురించి మనం ఆలోచించకుండా

మఠాధిపతులకు విడిచిపెట్టడం ఎందుకో నా కర్థం కావడం లేదు. Detailed గా clause వారీగా చర్చిస్తోన్నప్పుడు మఠాధిపతులను ఎట్లా rope in చేయాలని ఆలోచించాలి కాని వారిని exempt చేయుటకు ఆలోచించకూడదు. కాని మనం అదే చేస్తున్నామని నా ఆలోచన. Supreme Court Judgment తరువాత Constitution లో ఎట్లా మార్పు చేయాలనే ఆలోచన చెయ్యాలి. Constitution ను బట్టి చూస్తే మఠాధిపతులకు Heriditary rights ఉన్నవా అనే విషయం మనం ఆలోచించి మార్పులు చేయకపోతే వీటన్నిటికీ Constitution అడ్డు వస్తోంది. Constitution ప్రకారం ఆటంకాలు కల్గుతున్నాయని గతంలో చెప్పాము. జమీందారీ Act సమాచారం వచ్చినప్పుడు సుబ్రహ్మణ్యం కమిటీ 200 కోట్లు ఇస్తేగాని వారి ఆస్తి స్వాధీనం చేసుకోకూడదన్నారు. మరల మఠాధిపతుల సమాచారం వచ్చేసరికి Constitution అడ్డం వస్తోంది. మన State Government, Law department కూడా defects చూపించి Constitution లో సవరణలు చేయండని కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావాలి. కాని విశ్వనాథంగారు అట్లాంటి ఒత్తిడి తీసుకు వచ్చినట్లు చెప్ప లేదు. అట్లాంటి ఒత్తిడి తీసుకు రాకుండా తాత్కాలికంగా చట్టం, చట్టంప్రకారం ఉంచి, దాని నుంచి బైటపడే మార్గం ఏమిటని ఆలోచిస్తే ఏమి లాభం. మఠాధిపతులమీద ప్రభుత్వం ఏవిధంగా అధికారం నిలవబెట్టుకోవాలనే ఆలోచన లేకుండా ఈ చట్టం తయారు చేయబడింది. అందువల్ల లోపభూయిష్టంగా యున్నదని నేనను కుంటున్నాను. అందువల్ల Select Committee లో Supreme Court Judgment ను అనుసరించి తగిన మార్పులు చేయవలసిన అవసరం ఉన్నది. నేను ఇందాక చదివిన Judgment లో భాగం ఆధారంగా తీసుకుని చూచినా మఠాధిపతులను control చేసే అధికారము గవర్నమెంటు కున్నది. ఈ చట్టంద్వారా విశ్వనాథంగారు ఆ అధికారం వదలివేస్తున్నారు. Area committee లను గురించి మార్పులు మేము అంగీకరించం. తరువాత పశ్చాత్తాపపడితే లాభం లేదు. సెలక్టు కమిటీ చర్చలలో అందులో ఉండబోయే సభ్యులు సరియైన రీతిని బిల్లును సవరిస్తారని ఆశిస్తూ నా ఉపన్యాసం ముగిస్తున్నాను.

Sri S. NARAYANAPPA :— అధ్యక్షా! ఈ Hindu Religious and Charitable Endowments Amendment

(Sri S Narayanappa) [11th May 1954

Bill ను గురించి Supreme Court వారిచ్చిన తీర్పు ననుసరించి మన శాసనసభలో ప్రభుత్వంవారు కొన్ని అవసరమైన సవరణలు ప్రతిపాదించారు. Constitution కు సంబంధించిన వ్యవహారం ఇది. ఒక Court ఇచ్చిన తీర్పును సరాసరిగా మనం తు. చ. తప్పకుండా అనుసరించవలసినది మన విధానం. తరువాత అవసరమైన మార్పులు దేశ పరిస్థితుల ననుసరించి కాలానుగుణ్యంగా దేవదాయ ధర్మదాయములను గురించి మార్పులు చేసుకోవచ్చును. చేసుకొనుటకు కాలం వున్నది కాబట్టి, ప్రభుత్వం తెచ్చిన ఈ సరియైన సవరణలు ఆమోదించుటకు ఏ విధమైన అభ్యంతరములూ లేవు. దీనిని కొంతమంది సభ్యులు సెలక్టు కమిటీకి పంపించా లంటున్నారు. సెలక్టు కమిటీలో పరిశీలన జరుపుటకు చాలా అవకాశములున్నవి. మెజారిటీ మెంబర్లు కోరినప్పుడు అక్కడ చర్చించి, అవసరమైన మార్పులు చేయుటకు వీలుంటుంది. అయితే ఎమెండుమెంట్లలో area committee లు రద్దు పరచవలెననేది ఒకటి కన్పిస్తున్నవి. ఈ area committee లలో నాకు అనుభవము లేకపోయినా, ఈ area Committees ఏదో రూపంగా ఈ నామం లేకపోయినా, ఇంకో నామంపెట్టి దేవాలయములకు trustee లను నియామకం చేయడంలో కాని, దేవాలయ endowments పై ఒక విధమైన నిగాచేసే పెత్తందార్లుగా నామినేటు చేయబడినవారు కాని, లేక commissioner చేత nominate చేయబడినవారు గాని ఏ విధమైన పద్ధతి అనుసరిస్తే బాగుంటుందో ఆలోచించుటకు non-official committee వేయుటకు నేను అంగీకరించేవాణ్ణి. Area Committee లు దాదాపు 4 సంవత్సరాలనుంచి పనిచేస్తున్నవి. కొంతమంది సభ్యులు, అవి సరిగా పనిచేయడం లేదని తప్పులు ఆరోపించారు. అక్కడక్కడ వున్న పరిస్థితులనుబట్టి ఏదో కొంత దుర్వినియోగము జరిగిందని మనం అనుకొన్నా ప్రజలకు సంబంధించినంతవరకూ దేవాలయ ఆదాయంలోగాని ట్రస్టీల నియామకంలోగాని popular voice ప్రజాఅభిప్రాయం వెలిబుచ్చుటకు మంచి నడతకలిగి, మత విషయకంగా శాస్త్రములు అర్థం చేసుకుని దేవునిమీద భక్తియున్న వారిని పరిశీలించి అట్టి వారిని నియమించుట సమంజసముగ వుండును. దేవుడు లేడనే మనుష్యులు దేశంలో యున్నారు. నాస్తికత్వం నానాటికీ దేశంలో ప్రబలిపోతోంది. ఆధ్యాత్మికంగా మన దేశంలో

శంకరాచార్యులవారు, రామానుజాచార్యులవారు ప్రచారం చేయడమే కాకుండా వివేకానంద స్వామి మొదలైనవారు విదేశాలకు వెళ్ళి దేవుడు ఒక్కడున్నాడనియు, అందరం ఆతని బిడ్డలం అని ప్రచారం చేశారు. కాబట్టి అటువంటి వున్నత సాంప్రదాయాలకు సంబంధించిన ఈ బిల్లుపై మనం సవరణలు ప్రతిపాదిస్తూ యున్నామని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, Area Committee లను రద్దుచేయు ఉద్దేశ్యంతో ముందుకు రాకూడదని నేను మనవి చేయుచున్నాను. Area Committee లకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వానికి ఖర్చు ఎక్కువవుతుందని కొందరు సభ్యులు చెప్పినారు. ప్రభుత్వం తలచుకుంటే ఏమైనా చేయగలదు డబ్బు ఖర్చుగురించి ప్రభుత్వం తలుచుకుంటే కావలసినంత డబ్బు వస్తుంది. ప్రభుత్వమునకు ప్రజా సహకారం అత్యవసరం ప్రభుత్వానికి ఇది అనవసర ఖర్చుకాదని మనవి చేస్తున్నాను. ఇతర section లకు సంబంధించిన సవరణలు ప్రభుత్వం తీసుకురావలసిన అవసరం వుంది. దీన్ని మనం దీర్ఘ చర్చలు లేకుండానే వాయిదా వేయకుండా తెచ్చిన సవరణలు అమోదింపవలయును. Area Committee ల విషయంకూడా వీలైనంతవరకూ అమలులోకి వచ్చునట్లు సెలెక్టు కమిటీ యోచనచేసి వాటిని ఏ రూపంలో వుంచితే ప్రజాసీకానికి అనుకూల్యము, అనుకూలము వుంటునో యోచించి వాటిని అమలుజరుపు విధానము అమలులోనికి తెచ్చే ప్రయత్నం చేయవలయునని మనవి చేయుచున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :- అధ్యక్షా, ఈ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్ట బడుతుంది అని తెలిసినప్పుడు నాకు చాల సంతోషము కలిగింది. కాని మన ఎదుట ఉన్న బిల్లును చూచినప్పుడు ఆ సంతోషము తగ్గిపోతూ ఉన్నది. కారణం ఏమంటే కర్నూలు శాసన సభలో ఒక amendment bill మంత్రిగారు ప్రవేశ పెట్టుతూ ఉన్నప్పుడు ఇది చాలా తొందరగా ప్రవేశపెట్టే పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నాయి. ముందు ఇందులోని లోపాలను సవరించి, ఒక సమగ్రమైన amendment bill ను తీసుకొని వస్తాను అని వారు చెప్పినట్లు నాకు జ్ఞాపకము. అయితే అటువంటి బిల్లు మన ఎదుట లేదు. సుప్రీముకోర్టు జడ్జిమెంటువల్ల ఇప్పటి పరిస్థితులలో మార్పులు ఏర్పడ్డాయి. ఇది సమగ్రమైన బిల్లుకాదు. ఇప్పుడు ఉన్న పరిస్థితులను తొలగించుటకు చేసిన చిన్న ప్రయత్నమే కాని వేరుకాదు. ప్రభుత్వం ఏ విషయంలో

గాని పరిస్థితులను సమగ్రంగా విచారించి ఒక నిర్ణీత అభిప్రాయానికి రావడం లేదు. ఇది చాలా విచారకరమైన విషయం. Area కమిటీల abolition గురించి ఇందులో ఉన్నది. ఇవి పనిచేయడంలేదని వాటిని abolish చేయవలెనని మంత్రిగారు చెప్పారు. పూర్వము district కమిటీలు ఉండేవి. అవి బాగానే పనిచేశాయి. ఆనాడు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కమిటీ సభ్యులను ఏర్పఱచినపుడు, ఇవి బాగా పనిచేస్తాయి అని వాటిని ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఉన్న designations లేకుండా, మరి కొన్ని designation ల కోసము వేరే కారణాలచేత వీండ్లను appoint చేయడంవల్ల పనిసరిగా చేయడంలేదు. సక్రమంగా పనిచేసే వాండ్లను appoint చేస్తే మంచిది అని నా అభిప్రాయం. ఈ కమిటీలలో ఒక లాయరును appoint చేయడం మంచిది. ఫలానా లాయరును అని మనము కోరుకొనే దానికంటె, local Bar Association ను ఒక representative ను పంపించమని అడిగితే బాగాఉంటుంది. అదేవిధంగ పంచాయితీబోర్డు మెంబరునుకూడా తీసుకొంటే బాగా ఆలోచనచేయుటకు అవకాశం వుంటుంది. ఈ విధంగా representation ఇవ్వడం మంచిది అని నేను అభిప్రాయ పడుతూ ఉన్నాను. మా జిల్లాలో ఆరు వందలకు ఎక్కువగ ఆదాయంలేని దేవాలయాలకు executive ఆఫీసర్లను వేశారు. వచ్చే ఆదాయం ఆఫీసర్ల జీతానికే సరిపోతుంది. చిన్న చిన్న ఎండోమెంట్ల విషయంలో executive ఆఫీసర్లను వేయకుండా local గా వుండే ప్రజలకే ఒప్పగించడం మంచిది అని నా అభిప్రాయం. Common Good Fund వసూలుచేయడంలో కొన్ని temples ను exempt చేయడం మంచిది. ఇప్పటికే వాండ్ల ఆదాయమునుండి ఆఫీసర్ల జీతాలు మొదలైనవి ఇవ్వడం కష్టముగా ఉన్నది. కాబట్టి deficit temples నుండి ఈ Common Good Fund వసూలు చేయడం మంచిది కాదని నేను చెప్పుతూ ఉన్నాను.

ఈనాందారి బిల్లు విషయంలో ప్రభుత్వం తగినచర్య తీసుకొనడం లేదు. అందువల్ల ప్రభుత్వం ఎంత Compensation ఇవ్వవలెనో దానిని చెల్లించవలెనని కోరుతూ ఉన్నాను. కొన్నికొన్ని temples కు, estates కు రావలసిన Compensation చాలాఉన్నది. ఇది ప్రభుత్వం చెల్లించనందువల్ల దేవాలయాలు సక్రమంగా నడిచే పరిస్థితులలో లేవు.

ఈ బిల్లును తప్పకుండా సెలెక్టు కమిటీకి పంపించవలెనని కోరుతూ ఉన్నాను.

Sri K. V. RAMESAM —అధ్యక్షా, ఈ బిల్లు సెలెక్టు కమిటీకి పంపించే విషయంలో నేను ఏకీభవిస్తూ ఉన్నాను. కొంతమంది సభ్యులు సూచించిన ప్రకారం area committee లను abolish చేయడం దురదృష్టము. ఇందువల్ల local గా ఉండే usage తెలియక పోగా ఎక్కడనో వుండే కమీషనర్లకు executive officers లకు వీటిని ఒప్పగించితే వాటికి చాలా అన్యాయం కలుగుతుంది. అందువల్ల లోకల్ గా ఉండే పెద్దలతోనే తప్పకుండా కమిటీని ఏర్పాటు చేయవలెను. కొంతమంది మెంబర్సు కమిటీని abolish చేయడానికి పూనుకొన్నారు. ఏదోవిధంగా ఇప్పుడు కొంతమంది suggest చేసినట్లు ఈ అధికారము పంచాయితీ బోర్డులకు ఇయ్యవచ్చును. అధికారమును పూర్తిగ local representative కు ఇచ్చి సక్రమంగా మరొక దానిని ఏర్పాటుచేయడం చాలా అవసరం.

రెండవది ఇప్పుడు ఉన్న కమీషనర్లు డెప్యూటి కమిషనర్లు ప్యాసు చేసిన ఆర్డర్లు నిరంకుశముగా ఉన్నవి. వాటి విషయమై సివిల్ కోర్టుకు వెళ్ళేఅవకాశం కల్పించకపోతే చాలా అన్యాయం జరుగుతుంది సాధ్యమైనంతవరకు ఈ ప్యాసు చేసిన ఆర్డర్సుమీద relief ఉండుటకు సివిల్ కోర్టులకు jurisdiction కల్పించడం మంచిది.

ఈ Common Good Fund రాష్ట్రం మొత్తం మీద ఖర్చు చేయడానికి అవకాశం లేదు. ఒక ప్రొసెస్ ప్రకారం లోకల్ గా అక్కడ వున్న పరిస్థితులను బట్టి అక్కడ institutions కు చాలా వరకు ఈ Common Good Fund వి. యోగపర్చటానికి అవకాశం యివ్వాలి. అట్లాగాకుండా ఎక్కడికో ఆసామ్ము తీసుకొనిపోయి వినియోగ పర్చటం వల్ల Local గా ఉత్సాహాము తగ్గిపోతుంది. Local condition బట్టి ఖర్చు చేయటానికి అవకాశం పోతుంది. ఈ బిల్లుకు సుప్రీం కోర్టువారు కొన్ని మార్పులు సూచించారు. మనయొక్క conditions బట్టి అనుభవములను బట్టి, చాలా మార్పులు కావలసి వున్నది. కాబట్టి reform చేయటానికి యీ బిల్లును select కమిటీకి రిఫర్ చేయవలసినదిగా కోరుతున్నాను.

Sri R. SIDDANNA GOWD.— అధ్యక్షా! గౌరవనీయులైన మంత్రిగారు యీ బిల్లును ప్రతిపాదిస్తూ, ఇది సమగ్రమైన బిల్లు అని చెప్పినారు. ఇది అర్థరహితమైనదని విజ్ఞప్తి చేయటానికి నేను సాహసించుచున్నాను.

Sri T. NAGI REDDI.—ఇక్కడ విశ్వనాథంగారు మాటి విరుస్తున్నారు. వీరిద్దరిమధ్యా ఏమున్నదో నాకు తెలియటం లేదు.

Sri R. SIDDANNA GOWD.—ఈబిల్లుకు కోర్టువారి దృష్ట్యా కొన్ని సవరణలు చేయబడ్డాయి. ఇది Comprehensive బిల్లు ఎంత మాత్రంకాదు. అసిస్టెంట్ కమీషనర్-కమీషనర్ మధ్యా, టెంపుల్ ట్రస్ట్రీస్-టెంపుల్సుమధ్య ఒక సంస్థగాని, ఒక వ్యక్తిగాని వుండి, దేవస్థానాలను control చేయటానికి, దేవస్థానాలయొక్క పనులు, విధులు సక్రమంగా నిర్వహింపబడేలాగున చేయటం చాలా అవుసరమని చెప్పుతున్నాను. ఏదైన మూడవ సంస్థగా వీరిమధ్య కొందరు వ్యక్తులు వుండుట చాలా అవుసరం. పంచాయితీ బోర్డులు వున్నాయి, కోఆపరేటివ్ సంఘాలు వున్నాయి వీటిలోని ప్రెసిడెంట్లనుగాని, మెంబర్లనుగాని లేక తాలూకా తాహశీల్‌దారులనుగాని ex-officio మెంబర్లుగా వేసి, దేవస్థాన పనులు సక్రమంగా నడిపించే ఏర్పాట్లు చేయడం చాలా అవసరం. ప్రభుత్వ వ్యవహారాలు, యింకా అనేక వ్యవహారాలు వికేంద్రీకరణ జరిపించటం మంచిది. అధికారాలను కేంద్రీకరణముచేయటమువల్ల ప్రజాస్వామ్యానికి చాలా విరుద్ధముగా వుంటుంది. ప్రభుత్వం మధ్యన ఏ సంస్థా వుండవలసిన అవుసరము లేనిచో, దేవస్థానముల యొక్క పరిపాలనా సౌష్ఠతకు చాలా భంగముగా వుంటుంది. ఈ కారణంచేత వీరిమధ్య మూడవ సంస్థ వుండుట చాలా అత్యవసరము. అసిస్టెంట్ కమీషనర్—కమీషనర్ ఉత్తరువులపైన ప్రభుత్వమునకు appeal వుండవలెనని నేను చెప్పుతున్నాను. ఎక్కడైనా తప్పులు జరుగవచ్చును. తప్పులు చేయనివారు ఎవరు వుంటారు? Civil Court కు అధికారము వుండుట చాలా సమంజసముగా వుంటుంది. Common Good Fund ను గురించి సమగ్రంగా, clear గా define చేయటం చాలా మంచిది. దీనిలో ప్రభుత్వానికి నిరంకుశాధికారం వుండటం అంత బాగుండదు. Select Committee దీనిని clear గా నిర్వచనముచేసి, ఏ పనులు యేయే విధంగా గ్రామాలలో వుపయోగించవలసినదీ అనేది

నిర్వచనం చేస్తే బాగుంటుంది. అన్ని విషయాలు యిక్కడ చర్చించటా చాలా ఎక్కువకాలము తీసుకుంటుంది. ఈబిల్లును Select Committee కి పంపిస్తూ, అక్కడ సమగ్రంగా చర్చించి యే యే సవరణలు కావలయునో సూచిస్తే బాగుంటుందని చెప్పుతూ, ఇంతటితో విరమిస్తున్నాను.

Sri C. PULLA REDDI.—ఈ బిల్లునుగురించి చర్చ జరుగుచున్నప్పుడు, శ్రీ చెంచురామనాయుడుగారు, మాట్లాడుతూ, ఇది దైవముపైన నమ్మకము వున్నవారికి, దైవముపైన నమ్మకము లేనివారికి మధ్య జరుగుతున్న తగ్గనభిర్జవలని, చెప్పారు. అది సరైనదిగాదు. దైవాన్ని, దైవంగానే నమ్ముతున్నామనేవారు, వారి సిద్ధాంతాలను, ఎంతవరకు అమలు జరుపుతున్నా, యీ బిల్లుద్వారా ఏమీ పోవటం లేదు. దేవ ఆదాయము ఒకవ్యక్తి ఖర్చుచేయుటకు అధికారం వుందా ? లేక జనం అందరికి ఖర్చు పెట్టే అవకాశం వుండవలసి వున్నదా ? ఈ బిల్లును ఈ రూపములో అంగీకరించితే, అసలు ఈ religious institutions మీద గవర్నమెంటుకు వుండే కంట్రోల్ ఏమిటో నాకు తెలియటంలేదు. ఈ బిల్లు ఎంత పరిమితమైందో ఎవరికి ఏలాంటి లాభం వుందో, మొదలైన వాటినిగురించి, సరియైనరిపోర్టు Houseముందుకు రాలేదు. ఎన్ని institutions కు ఎంత ఆదాయం వస్తున్నది. వాటిఖర్చు ఎంత ? అన్నివిషయాలు పూర్తిగా తెలిసివుంటే ఈ బిల్లుద్వారా, ప్రభుత్వమునకు వచ్చేటటువంటి లాభముగాని, నష్టముగాని ఎంత వుంటుందో ఆలోచించటానికి వీలువుండేది. ఇంతవరకు ఆలాంటి సమగ్రమైన విషయం House ముందుకురాలేదు. ఎన్నిమఠాలు వదలిపెట్టింది, ఎన్ని స్వాధీనం చేసుకున్నది, మొదలైన విషయాలు సమగ్రంగా House ముందుపెట్టాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

రెండవది, ఈ బిల్లులోని objects and reasons లో ఇచ్చినటువంటి explanations చూస్తే ఈ Religious Institution పైన Government వేసేటటువంటి Inspection లకు ఏదైన ఒక తగాదా జరిగితే, దాన్ని తెలుసుకోడానికి ముందుగావెళ్ళి check up చేయడానికి వీలులేదు. ఆ trustee కి ముందుగా నోటీసు ఇచ్చి, నేను రాబోతున్నానని చెప్పి, ఆయన అదంతా సరిచేసుకొన్న తరువాతనే వెళ్ళవలసి యుంటుంది. ఇదంతా అయిన తరువాత అతనువెళ్ళి

మాత్రము అక్కడ చేయగలిగిం దేమిలేదు. తరువాత Religious Institutions కు వచ్చేటటువంటి surplus ఆదాయాన్ని, ఎలా ఖర్చుపెట్టాలో, వాటిని గురించి Deputy Commissioner కు ఏలాంటి అధికారము లేకుండా యున్నది. ఉన్న కొద్దిపాటి అధికారము ఈ బిల్లుద్వారా తొలగిపోతున్నది. ఈ Religious Institutions కు వచ్చేటటువంటి surplus ఆదాయాన్ని ఖర్చుపెట్టే విషయంలో గవర్నమెంటు యొక్క అజ్మాయిషీ తీసివేస్తున్నాము. ఎక్కడైనా mismanagement జరిగిందని ప్రభుత్వానికి తోస్తే, దానికి, వెంటనే ఒక Manager ను వేయడానికి గవర్నమెంటుకు అధికారం ఈ బిల్లు ద్వారా, లేకపోతున్నది. ఒక Manager ను వేయవలెనంటే ఆ Trustee కి తెలిపి నీవు Manager ను వేయుమని అతనిని అడిగితే అతను తన ఇష్టము వచ్చినవారిని, ఆయన తమ్ముడినో మరి ఎవరినో ఒకరిని Manager గా వేసుకొంటాడు అంతేగాని Mismanagement జరిగిందని స్పష్టమైనపుడు గవర్నమెంటు తనకు నమ్మకంగాఉండే అతనిని Manager గా వేయడానికి అవకాశంలేదు. తరువాత Executive Officer ను వేయడానికి కూడ ప్రభుత్వానికి అధికారంలేదు, అందరికి సంబంధించి నటువంటి దేవుని విషయములో, ఆ వ్యవహారాలను చూచుకోడానికిగాను ఒక Executive Officer ను నియమించడంగాని, లేక వాటిమీద పెత్తనంగాని గవర్నమెంటుకు ఉండాలా లేక పూజారికి గాని, trustee కి గాని ఉండాలా అనే అధికారం ప్రభుత్వానికి లేకపోతున్నది. Religious Institutions యొక్క surplus ఆదాయాన్ని ఖర్చుపెట్టడానికికూడా అధికారం లేదు. ఒక Executive officer ను వేయడానికి అధికారం లేదు. ఒక Manager ను వేయడానికి అధికారంలేదు. ఇకపోతే గవర్నమెంటుకు ఈ Endowment మీదను, Religious Institutions మీదను మిగిలినటువంటి అధికారమేమిటో నాకు కన్పడలేదు. Supreme Court లో ఇచ్చేటటువంటి Judgment అనుసరించుకొని, ఏ విషయాలపైన అయితే గవర్నమెంటుకు అజ్మాయిషీ ఉండాలో, వాటిని తొలగిస్తూ ఈ Religious Institution పైన గవర్నమెంటుకు అజ్మాయిషీ ఇంకా ఉంటుందని చెప్పుకోడానికి ముసుగులాంటి ఘట్టాన్ని ఒకటి తయారుచేస్తున్నారంటే. ఇది ఒక ఆత్మ సంతృప్తికొరకే

నని అనుకోవలసి యుంటుంది. ఈ విధంగా ఈ చట్టాన్ని చూస్తే చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. ఎందుకంటె ఈ Religious Institutions లో పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతూయున్నది. ఇవి ప్రజలకు సంబంధించినటువంటివి, కనుక వీటి ఆదాయాన్ని సక్రమంగా ఖర్చుపెట్టడానికి, గవర్నమెంటుకు అజమాయిషీ ఉండాలని ఆందోళన జరిగినతరువాత, వీటినిగురించి కొన్ని చట్టాలు తీసుకురావడం జరిగింది. ఈ వచ్చినటువంటి చట్టాలు, చెల్లవుఅని, fundamental rules కు వ్యతిరేకమని Supreme Court అన్నారు. ఇవి ఏవ్యక్తియొక్క స్వంత ఆస్తులు కాదు, ప్రజలందరికి భాగముండే ఆస్తులివి. కాని మన దురదృష్ట వశాత్తు Constitution కు ఇవి విరుద్ధంగా ఉన్నాయని Supreme Court వారు తీర్పుచెప్పారు. ప్రజలందరికి సంబంధించి నటువంటి వీటిపైన గవర్నమెంటుకు హక్కులు ఉండవలసి నప్పుడు, ఇది Constitution కు విరుద్ధంగా వున్నప్పుడు ఆ Constitution ను మార్చడానికి ఎవరు ప్రయత్నం చేయకపోవడం చాలా విచారకరము, ఆ విధంగా కాకుండా Supreme Court ఈ విధంగా తీర్పుచెప్పిందని, గవర్నమెంటుకు వీటిమీద ఏలాంటి అధికారాలు లేకుండా ఈ చట్టాన్ని మార్చుకోడానికి కృషిచేస్తున్నారంటే, ఈ చట్టముయొక్క purpose లేకుండా పోతుంది.

ఇటీవల Supreme Court అనేక ఇనాము చట్టాలగురించి ఏవిధమైన అభిప్రాయమిచ్చినది తెలుసును, ప్రజలకు సంబంధించినటువంటి ఇనాము Act నిష్ప్రయోజన మైనటువంటి విషయంకూడా మంత్రిగారికి తెలియనిదికాదు, అధికారములో ఉన్నటువంటిపార్టీ, ప్రజలకు సంబంధించి, ప్రజలకు వాటిపైన హక్కులు ఉండే విషయంలో Supreme Court అయినా దయుదలుస్తుందంటే అది చెల్లదన్నారు. కనుక Religious Institutions ప్రజలందరికి సంబంధించినటువంటి విషయము కాబట్టి వాటి ఆదాయాన్ని సక్రమంగా ఖర్చుచేసే లాగున, వాటిపైన సరియైన హక్కులుండేటట్లు Select Committee లో సరియైన మార్పులు చేయవలసిందని ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

**Sri G. NAGABHUSHANAM** :—Mr. Speaker, Sir, this is a Bill for improving the Madras Hindu Religious and Charitable Endowments Act of 1951. The Hindus

have given endowments and charities with the avowed object of attaining Moksha not only here in this world, but in the world to come. The essence of Hindu Dharma, is Artha, Kama and Moksha. These are the four things desired by the Hindus. The Hindus believe not only in the attainment of prosperity and enjoyment in this life but also in the life to come. We have different ideaologies in the world emphasising different aspects. Our ancestors emphasised and we believe in, the prosperity in this world and also in the prosperity in the world to come or in the life to come, that is Nirvana and Moksha, with the result that our ancestors have created a number of charities and endowments. That is the underlying motive of the creation of these charities and endowments. While criticising the endowments and charities, this fundamental question is ignored, because certain people belonging to certain ideaologies, absolutely different from our ideaologies, have got different notions both materially and spiritually.

Now there are certain sections in this Act which deal particularly with Mahants. There was a good deal of controversy in the Madras Assembly about this Act in the matter of the Mahants. They wanted to impose certain restrictions on the Mahants. (Interruption.) The hon. member says 'uncharitable'. Our Hindus are perfectly charitable. Look at the number of endowments that exist as also maths and other religious institutions. They are proof positive to show that the Hindus are highly religious and charitable. Now I was discussing about the powers of the Mahants. It is necessary that the Mahants also must be controlled properly. We cannot give them absolute powers. The property in the possession of the Mahant must be property controlled. He should not be allowed to use the money that he gets as he pleases. The Supreme Court Judgment has no doubt given him

some extraordinary powers. But it is for us to consider and see how to exercise the necessary control over the Mahant. The Hon. Minister for Finance has already agreed to send the Bill to a select committee. There it will be considered whether the powers of the Mahants should be curtailed and if so in what manner, whether they should be modified and if so how they should be modified consistent with the judgment of the Supreme Court. That is one question.

The second question is as regards the difference between charitable and religious endowments. My friend has already suggested in the Bill the creation and establishment of a common good fund. Such a fund is known in Co-operation law. We will have to consider whether in this matter of charitable and religious endowments we can create a common good fund. There is a doubt in my mind whether this may not lead to further litigation, because a donor who has given money for a particular religious purpose may say that by the creation of a common fund, his money is not used for the purpose for which he has donated Such objections may be taken by the donors. There is that lurking fear in my mind, whether the creation of a common good fund is valid in law.

These are all the points which require consideration, thought and patience. All these points may be considered in the select committee. The Act passed by the Madras Government is really a very good Act, placing several restrictions over the Mahants. These restrictions are now sought to be removed by the Supreme Court Judgment. It is necessary in the select committee stage to consider how far we can restrict the powers in the hands of the Mahants consistent with the Supreme Court Judgment.

Then there is the question of notifications. These notifications are necessary taking the history of these institutions into consideration. There are several

religious institutions which are not properly administered. It is necessary to bring the religious institutions under control. Now a provision is made that within 0 days of the notification, a suit may be filed. In that way I am afraid there will be more litigation than relief. Therefore all these things should be considered by the select Committee. We should accept this motion for reference of the Bill to a select Committee

Sri C. V. K. RAO :—నాకు ముందు మాట్లాడిన శాసనసభ్యుడు చాలా దూరము వెళ్ళాడని అనుకుంటున్నాను. ఆయన ఒక ప్లీడరు ప్లీడరు అయివుండి, నిజంగా తాను ఆ సుప్రీంకోర్టు జడ్జిమెంటు అర్థము చేసుకోగలిగారో, ఎంతమట్టుకు యీ సవరణలు ఆ జడ్జిమెంటు ఆధారము చేసుకొని అనుగుణంగా వున్నదో సభ్యులకు ఎరుక పరిస్తే బాగుండేది. అంతే కాకుండా చాలా idealogical గా వెళ్ళుతూ ఆయన చాలా వ్యంగ్యమైన ధోరణి అవలంభిస్తున్నారు. ఆ విధంగా చేయడం ఆయనకు అలవాటు గనుక, తాను ప్లీడరుగా వుండి ఏ సమస్యనైనా తీసుకొని తెలియనివారికి విజ్ఞానము కలిగించే అవకాశము కలుగజేసి, కొంతలోతుగా చదివి, తర్కిస్తే బాగుంటుందని నేను అంటున్నాను. మంత్రిగారు యీ బిల్లును ప్రవేశ పెట్టేటప్పుడు, సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఏమిటో స్పష్టంగా తెలియజేయలేదు. వాస్తవంగా సభ్యులందరు కూడా యిక్కడ ఒక శాసనమును చేసేటప్పుడు సుప్రీంకోర్టు యీ యాక్టును సవరించాలనే తీర్పునిచ్చినప్పుడు, ఆ జడ్జిమెంటుయొక్క కాపీలు సభ్యులకు అందజేస్తే బాగుండేది. కాని ఆ విధంగా జరగలేదు. ఈ బిల్లుయొక్క ఉపయోగానుపయోగములు తెలుసుకోవాలంటే దీన్ని సెలెక్టుకమిటీకి పంపించి, అక్కడ కమిటీలో దీన్ని క్షుణ్ణంగా చర్చించాల్సి వుంది గనుక, దానికి పంపమని కోరుతున్నాను. అసలు యీ సుప్రీంకోర్టు జడ్జిమెంటు షిరూరు మఠాధిపతియొక్క Fundamental rights ను బలపరుస్తూ యీ చట్టములో వున్న కొన్ని సెక్షన్సు విరుద్ధముగా వున్నవని తీర్పు చెప్పారు. ఇంత చెప్పినను, మన న్యాయశాఖవారు అసలు Constitution కు విరుద్ధముగా యాక్టులో వున్న క్లాజులను సవరించాల్సి వుంటుందని నేను అర్థము చేసుకుంటున్నాను. అసలు సుప్రీంకోర్టువారు సూచించినవి ఏవో, మఠాధిపతియొక్క Fundamental rights రద్దు అయినవి అని యీ సెక్షన్లు సూచించినప్పుడు, అవి రద్దు అయితే అయినవి,

Inspecting Officers ఏదో Inspection చేసేటప్పుడు వాళ్ళువెళ్ళిన ప్రదేశాలకు వెళ్ళినప్పుడు వాళ్ళ విధులను సక్రమంగా నిర్వహించారా లేదా అని పరిశీలించి చూడాలి. అసలు యీ యాక్టులోవున్న సెక్షనును మార్చడం సరికాదు. యీ విషయం పరిశీలించవలసియుంది. రేపు ఏర్పడబోయే సెలెక్టు కమిటీవారు ఈ విషయాన్ని పరిశీలించాలని నా అభిప్రాయము. ఇంకను మఠాధిపతులు డబ్బు ఖర్చుపెట్టాలని యీ యెన్డోమెంటు ఆఫీసర్ల అనుమతిపొందాలని కోరుతున్నట్లు వున్నది. అట్లా చేయటానికి వీలు లేదని సుప్రీంకోర్టువారు తీర్పు యిచ్చారు అన్నమాట ఇప్పుడు ప్రభుత్వం తీసుకొచ్చిన amendments సరియైనవి అవునా కాదా అనేది చూడాలి. అవి సరియైనవి కాకపోతే ఏ ఉద్యోగి ఏ విధంగా పనిచేస్తున్నాడు, ఆయన క్రిందవున్న వుద్యోగులు, అసిస్టెంటు కమీషనరు సరిగా పనిచేస్తున్నారా లేదా, అనేది బైటవారు చూడాలి. ఒక మఠాధిపతిని డబ్బు సరియైనవాటికి ఖర్చుపెట్టమని అనడం పొరబాటు ఏమికాదు గనుక యీ విషయం మంత్రిగారు పరిశీలించినట్లు కనబడలేదు. అందువల్ల యీ amendments సవ్యమైనవి కావని నా ఉద్దేశ్యము. మిగతావి కూడా యిదే విధంగా వున్నవని నేను అభిప్రాయ పడుతున్నాను. నా భావములో యీ బిల్లును amend చేయకూడదు అని అంటున్నాను. యాక్టును amend చేయటానికి ఒక బిల్లును తీసుకొనివస్తే, అది Legislature ముందుకు తీసుకొని రావడమే అవుతుందికాని వేరేమికాదు. అందువల్ల యిప్పుడు ప్రభుత్వం తెచ్చిన యీ బిల్లు సరిగా ఉపయోగపడే టట్టుగా చూడాలంటే యాక్టులోవున్న లోపాలనుబట్టి, సుప్రీం కోర్టువారు యిచ్చిన తీర్పునుబట్టి Legislature సరియైన పంథాలో బిల్లును వ్రాసు చేయాలని నా అభిప్రాయము. అందువల్ల యీ బిల్లు సరిగా వుండకపోతే, దీన్ని మరొక రూపంలో తీసుకొని రావలసి వుంటుంది. లేకపోతే శాసన సభ అధికారాన్ని, శాసనసభ ఉద్దేశ్యాన్ని కించపరచినట్లే అవుతుంది కాబట్టి యీ బిల్లును సెలెక్టు కమిటీవారు క్షుణ్ణంగా పరిశీలించాలి. అసలు యీ Endowments Act ను ముందు శాసన సభ్యులు చాలా భాగము విమర్శించారు. ఈ చట్టము ఎందుకు చేయబడింది, దీని ముఖ్యోద్దేశమేమిటి అనేవి చూడాలి. Religious and charitable endowments క్రింద వచ్చే డబ్బును యింతవరకు ముందుగా వున్న పెత్తనందార్లు సరిగా పనిచేయకపోవడంవల్ల యీ చట్టం చేయబడ్డది.

ఈ చట్టము చేయడంలో ప్రభుత్వోద్యోగస్థుల మీదను, ట్రస్టీల మీదను అజమాయిషీకి గాను ఏరియా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలను వేసిన వుద్దేశమేమిటంటే ప్రజలయొక్క అభిప్రాయాలను సరిగా అందజేయుటకు నియమించారు. ఈ కమిటీ వారు ప్రజలకు సహకారంగా వుండాలి. కమీషనరు క్రింద వివిధ తరగతి ఉద్యోగాలలో వున్నవారిని కాలతన్నటానికి ప్రభుత్వం తల పెట్టుతున్నది. Area Committees ను యీ బిల్లు పూర్తిగా రద్దు చేస్తున్నది, ఈ విషయంకూడా పరిశీలించవలసి యున్నది. ఇది వరకు అధికారంలో వున్న పార్టీలోనివారిని, సమర్థతలేని వారిని స్వార్థపరులను ప్రభుత్వము వేశారు. అందువల్లనే యిన్ని విమర్శలు వచ్చినవి. సమర్థత లేనివారిని పెట్టడమే యీ ప్రభుత్వమునకు ఒక అలవాటుగా కనబడు తున్నది. విమర్శలు రాకుండా వుండాలంటే, యీ ఏరియా కమిటీలో సరియైన వారిని వెయ్యాలి. సరియైన వారినివేసి, యీ religious and charitable institutions మేనేజిమెంటు సక్రమంగా, సరియైన పంథాలో నడపాలంటే యీ కమిటీలలో సరియైనవారిని వెయ్యాలి. అందువల్లనే యీ కమిటీలను reorganise చేయాలని అంటున్నాను. అసలు యీ కమిటీలు యింతవరకు సక్రమంగా పనిచేసినవా లేదా అనే విషయం చూడాలి. ఏరియా కమిటీలలో నియమింపబడేవారు ప్రజోపయోగకరంగా వుండాలి. ఈ విషయాలన్ని మంత్రిగారు పరిశీలించినట్లు కనబడదు. వారు దానికి పూనుకోలేదు. అందుకని వారు యీ కమిటీలను రద్దుచేయాలని అంటున్నారు. దీనికి మేము తీవ్రంగా విమర్శించవలసి వస్తున్నది. ఈ బిల్లును పరిశీలించుటకు సెలెక్టు కమిటీని వేయబోతున్నారు గనుక, యీ బిల్లులోని విషయములు, సవరణలు పూర్తిగా పరిశీలించి, యీ institutions యొక్క మేనేజిమెంటు, అజమాయిషీ సక్రమంగా నడిపించటానికి తగిన మార్పులు సూచిస్తారని సెలెక్టు కమిటీమెంబర్లను నేను ప్రార్థిస్తున్నాను.

టైము ఎక్కువగా ఉపయోగించుకొన్నందులకు నన్ను క్షమించాలని అధ్యక్షులవారిని కోరుతున్నాను.

Sri PRAGADA KOTAIAH:—అధ్యక్షా! మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లులోని ప్రధానాంశము ఏరియా కమిటీలను రద్దు చేయుటయే తప్ప మరేమీ లేదు. ఈ బిల్లువల్ల ఏరియా కమిటీలు తే

వలసిన విధులు అసిస్టెంటు కమీషనరు చేయవలసియున్నది. ఏరియా కమిటీలు సరిగా పనిచేయలేదన్న విమర్శ చాలా కాలంగా వస్తున్నది. ఇంతవరకు ఏరియా కమిటీలలో వున్నవారు పాత గవర్నమెంటు వారి పార్టీలకు సంబంధించిన వారు. వారు సరిగా పని చేయకపోవడమువల్ల కొంతమంది శాసనసభ్యులు యీ విషయములో విమర్శించి, యీ కమిటీలను పునర్నిర్మాణం చేయాలని సూచించారు బహుశ ఆ కారణమువల్ల యీ ప్రభుత్వం యీ ఏరియా కమిటీలను తీసివేయాలని సంకల్పించినట్లు కనబడుతున్నది. ఈ ఏరియా కమిటీలలో సక్రమంగా పనిచేసేవారిని ఎందుకు పెట్టగూడదని నా ప్రశ్న. ఈ బిల్లువల్ల యీ కమిటీల విధులు అసిస్టెంటు కమీషనరు చేతులలో పెట్టుతున్నారు. ఆయన గజిటెడ్ ఉద్యోగిగా వుంటే జిల్లాలో వున్న దేవాదాయ ధర్మాదాయ సంస్థల వ్యవహారాలన్నియు చూడవలసి యున్నది. ఆయన క్రిందవున్న Inspecting Officers సక్రమంగా పని చేస్తున్నారా లేదా అనే అజమాయిషీ చేసేటటువంటి ఏరియా కమిటీ యీ బిల్లువల్ల ఆ పనిచేసే అవకాశము లేకుండా పోతున్నది. ఇకనుంచి వారు చేసే కార్యక్రమం సక్రమంగా వుందా, లేదా తెలుసుకొనటానికి అవకాశము లేదు. కాబట్టి యీ బిల్లులో దీనికి సంబంధించిన సవరణను గురించి సెలెక్టు కమిటీవారు దీర్ఘంగా పరిశీలించవలసియున్నది. ఒక్కొక్కప్పుడు అసిస్టెంటు కమీషనరు ఒక జిల్లానే కాకుండా మరొక జిల్లా వ్యవహారం కూడా చూడవలసి వుంటుంది. అటువంటప్పుడు యీ అజమాషీ చేసే కమిటీని తీసివేయడం ఎంతవరకు సమంజసమనేది చూడాలి. ఒకవేళ యిదివరకు వున్న ఏరియా కమిటీ మెంబర్లు సరియైన కార్యక్రమం నడపని యెడల, వారిని తొలగించి మరొకరిని వేయడం ఉత్తమము అని నా అభిప్రాయం. ప్రభుత్వం యీ కమిటీల విషయము పునరాలోచించి, వేరే మెంబర్లను వేస్తే బాగుంటుంది. ఈ విషయముకూడా సెలెక్టు కమిటీవారు ఆలోచించాలని కోరుతున్నాను.

దేవాదాయ ధర్మాదాయ సంస్థలలో Surplus fund వుంటే, యీ సొమ్ము వేటివేటికి ఉపయోగపరచాలి అనే విషయము ఆ సెక్షను లోనే వున్నది. ఈ surplus fund అంతయూ పోగుచేసి కమీషనరు చేతులలో పెట్టడమంటే, ఆ సొమ్ము చాలా భాగము స్వల్పప్రయోజనాలకే

(Sri Pragada Kotaiah) [11th May 1954

వుపయోగపరచడ మవుతుంది. దీనికి బదులు యేయే జిల్లాలోవున్న దేవాదాయ ధర్మాదాయ సంస్థల surplus సొమ్ము ఆయా జిల్లాలో వున్న వెనుకబడిన దేవాలయ సంస్థలకే ఉపయోగపరిస్తే బాగుంటుంది. ప్రతి జిల్లాలోను వెనుకబడిన ప్రాంతాలలోని దేవాదాయ ధర్మాదాయ సంస్థలు ధనాభావమువల్ల సక్రమంగా నడపబడకుండా వుండేవి అనేక మున్నవి. అట్టి సందర్భములో యే జిల్లాలో సొమ్ము ఆ జిల్లాలోనే ఎందుకు ఖర్చు పెట్టకూడదు అని నేను ప్రశ్నిస్తున్నాను. అంతేగాని రాష్ట్రములోని సంస్థల surplus fund అంతయు కేంద్రీకృతముచేసి ఒక్కచోటనే దేనికో వుపయోగించడమంటే, యీ సంస్థల సొమ్ము దుర్వినియోగము చేసినట్లే అవుతున్నది. జిల్లాలలో వైద్య సంస్థలుగాని, విద్యా సంస్థలుగాని అర్థహీనతతో బాధపడుచున్నవి ఎన్నో వున్నవి. కాబట్టి, వాటికి ఆర్థికసహాయము చేయవలసి వుంటుంది. ఈ విషయము సెలెక్టు కమిటీవారు ఆలోచించవలసి యున్నది. అంతేకాని కమీషనరుకు యీ సొమ్ము హస్తగతము చేయడమంటే దీనిలో అర్థం లేదు. మంత్రిగారికి యీ విషయంలో నేను ప్రత్యేకంగా మనవి చేయడమే కాకుండా, యీ విషయము సెలెక్టు కమిటీవారు పరిశీలించే సమయములో చాలా ఆలోచించి చేయాలని అంటున్నాను. అందుచేత యీ బిల్లులో వున్న ముఖ్యాంశము ఏరియా కమిటీలు రద్దు చేయడమువల్ల అసిస్టెంటు కమీషనర్లను యింకను పెంచాల్సి వుంటుంది. ఆ విధంగా చేస్తే ప్రభుత్వం యింకను అదనంగా ఖర్చు చేయవలసి వుంటుంది. అలాంటప్పుడు ప్రభుత్వముయొక్క ఖర్చులు పెంచినట్లే అవుతుంది ఇంతవరకు యీ ఏరియా కమిటీలు ఎట్లా పనిచేశాయి అంటే, స్వప్రయోజనాలకోసము పార్టీ అభిమానముతో పనిచేసినవి. అందువల్ల అవి సక్రమంగా పని చేయలేదు. ప్రభుత్వం ఒకవేళ యీ ఏరియా కమిటీలను తీసివేయాలని వుద్దేశించినట్లైతే యీ సంస్థలు, జిల్లాబోర్డుల ద్వారాగాని, అవి లేని పక్షములో తాలూకా బోర్డుల ద్వారాగాని, పంచాయితీ బోర్డుల ద్వారాగాని నిర్వహింపబడినట్లైతే యీ దేవాదాయ సంస్థలు యింత అధ్వాన్న పరిస్థితులను పొందవు అని నా అభిప్రాయము. కాబట్టి, పార్టీ అభిమానాలు, దురభిమానాలు పెట్టుకోకుండా యీ సంస్థలు సక్రమంగా నిర్వహింపబడటానికి వీలుగా సెలెక్టు కమిటీవారు దీర్ఘాలోచన చేసి, యీ బిల్లులో తగిన మార్పులు చేస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

11th May 1954]

(At this Stage Sri G. Nagabhushanam occupied the Chair)

Sri B. SANKARAYYA.— ఉపాధ్యక్షా, శ్రీ విశ్వనాథంగారు ఆంధ్రరాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయాలనుండి వచ్చే డబ్బు దుర్వినియోగము కాకుండా సక్రమమైన, అనుసరణీయమైన పద్ధతులలో ఖర్చుపెట్టేలాగు ఒక సమగ్రమైన బిల్లును తీసుకువస్తామని చెప్పారు. ఈ ధర్మాదాయ దేవాదాయంలోవుండే ట్రస్టీలు తమ తమ పనులను సక్రమంగా నిర్వర్తించ డానికి అనుగుణంగా యీ బిల్లును తీసుకురాలేదు. ఈ సంస్థలనుండి వచ్చే ఆదాయము దుర్వినియోగము చేయకుండా, సద్వినియోగ పడేటట్లు చేయాలంటే, యీ ట్రస్టీల నియామకము ఒక ప్రజాతంత్రపద్ధతులలో యేర్పాటు చేయాలి. ఆ ఆదాయము దుర్వినియోగ పడకుండా సద్వినియోగము చేయడానికి, అటు ప్రజలు యిటు ప్రభుత్వముకూడా అజమాయిషీ చేయవీలుంటుంది. అటువంటిది యిప్పుడు ప్రవేశపెట్టిన బిల్లులో యేమాత్రము అవకాశము లేకుండా పోయింది. ఈ వేళ రాష్ట్రములోవుండే దేవాదాయ ధర్మాదాయాలనుండి వచ్చే ఆదాయాలన్నీ సద్వినియోగము చేయడానికి, యీ ట్రస్టీలను ప్రజాతంత్ర పద్ధతులతో ఏర్పాటు చేసినప్పుడే అటు ప్రజలు యిటు ప్రభుత్వము సహకార సానుభూతులలో ఎప్పటి కప్పుడు సరిచేసి పనిచేయించడానికి సదవకాశము వుంటుంది. అటువంటిది యీ ట్రస్టీల appointment ప్రసక్తి యీ బిల్లులో తీసుకురాలేదు.

ఎప్పుడూ ప్రతివిషయంలోనూకూడా రెండువైపులనుండీ విమర్శలు వస్తూవుంటాయి. ఒకపక్షమువారు అభివృద్ధి చేయాలనేదృష్టిలో అందులో వుండే లోపాలను తొలగించుటకు concrete suggestions యిస్తారు. రెండవపక్షంవారు దానికి అభివృద్ధి నిరోధకంగా విమర్శలు చేస్తారు. Area Committees నియామకంలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి కనుక, వాటిని తీసివేస్తామనడం సబబుకాదు వాటిని తీసి వేసే బదులు, వాటిలో ప్రజాప్రతినిధులను, తదితరులను, ప్రజాసేవానిరతి గలవారిని సరిగా పనిచేయగలవారిని నియమించాలని కోరుతున్నాము. కాని, యిప్పుడు వున్నటువంటి Area Committees ను తీసివేయమని మేము యెన్నడూ కోరలేము. ఒకవిషయం మాత్రము యీ సందర్భంలో చెప్పదలచుకొన్నాను. ఈ రోజు వరకూ Area Committees లో ముఖ్యంగా సంబంధించిన వారిని మాత్రము నియమించటం

జరిగింది. అటువంటివారు Area Committees లోకి వచ్చినప్పుడు వారి పరిపాలనా నిర్వహణ యెట్లా వుంటుందో చెప్పనవసరములేదు. అందుచేత సక్రమంగా యీ ట్రస్టీల నియామకము జరిగినపుడే, అవి సరిగా పనిచేయటం జరుగుతుంది. అందువల్ల, ప్రతిపక్షంవారి విమర్శలను తీసుకొని, సమగ్రంగా సక్రమమైన పద్ధతులలో యీ బిల్లును అనుసరణీయముగా సవరించివుంటే, వీటి కార్యనిర్వాహణ బాగుగా జరుగుటకు అవకాశము వుంటుంది. కాని యిప్పుడువున్న Area Committees ను వెంటనే తీసివేసి, వాటి అధికారమును Assistant Commissioners తదితర వుద్యోగుల హస్తగతము చేయటం మంచిదికాదు

గత సమావేశంలో bill చర్చకు వచ్చినప్పుడు యీ లోటుపాటులను మంత్రివర్గం దృష్టికి తీసుకువచ్చాము. అప్పుడు మంత్రి విశ్వనాథంగారు యీ దేవాదాయ ధర్మాదాయాల డబ్బు సద్వినియోగపర్చుటకు గాను దుర్మార్గులైన ట్రస్టీలను తొలగించి మంచివారిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాని, యీరోజుకుకూడా నూతనట్రస్టీల నియామకము జరుగలేదు. ఇప్పుడుకూడా వారిని నియమించే విధానంలో మార్పు యేమీతీసుకురాలేదు పాతట్రస్టీలే వారిష్టమొచ్చినట్లు పరిపాలన కొనసాగిస్తున్నారు. డబ్బును దుర్వినియోగపరుస్తున్నారు. ఇకముందు కూడా సరియైన మార్గంలో యివి నడుచుటకు మార్పులు యేమీ తీసుకొని వచ్చేటట్లు కనబడటంలేదు. ట్రస్టీలు తమ పాతపద్ధతులలోనే డబ్బును దుర్వినియోగపరుస్తున్నారు. ఇవి సరియైన పద్ధతిలోనడచే మార్గమే కనపడడం లేదు.

ఇక Supreme Court తీర్పులనుబట్టి చట్టమును సవరించడానికి గాను బిల్లులో కొన్ని సూచనలను చేశారు. Supreme Court తీర్పులవల్ల మనకు వున్న అధికారాలు అంటే both hereditary and non-hereditary యిప్పటికప్పుడే చాలామట్టుకు లేకుండా పోతున్నవి. వారు డబ్బు కాజేస్తున్నప్పటికి కూడా ప్రభుత్వం యేమీ చేయలేకుండా వున్నది. ఈ వేళ అక్కడ నియమించబడ్డ Executive Officers సక్రమంగా పనిచేయకున్నా ప్రభుత్వం మాట్లాడడం లేదు. యిదివరకు మంత్రులుగాను, శాసనసభ అధ్యక్షులుగాను, శాసన సభ్యులుగాను వున్నట్టువంటివారు ట్రస్టీలుగా వుండి, డబ్బు కాజేస్తున్నారు. ఉదహరణ

ణకు మా నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డి పాలెంలో శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డిగారి కుటుంబంలోనివారు ట్రస్టీలుగా వుంటూ వారు డబ్బును సక్రమంగా ఖర్చుపెట్టలేదు. డబ్బు దుర్వినియోగపడుతోంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలిసికూడా దానిని అరికట్టడానికి పూనుకో లేదు. ఈ విధంగా పరిస్థితులు గోచరిస్తున్నా కూడా, సమగ్రమైన amendment bill ను తీసుకువస్తున్నారా? లేదు. అటువంటప్పుడు అన్ని విషయాలుకూడా సంపూర్ణంగా చర్చించి చేయాలనే వుద్దేశ్యంతో మనకు వుండే అధికారాలను నిలబెట్టుకొనుటకు వీలుగా సరియైన పద్ధతిలో తీసుకురావాలి. అందుచేతనే వెంటనే దీనిని Select Committee లో సరిగా చర్చించి సమగ్రమైన బిల్లును తీసుకువస్తారని ఆశిస్తూ, నేను యింతటితో విరమిస్తున్నాను.

Sri K. AUDIKESAVALU NAIDU :— అధ్యక్షా ! ఈ మఠాధిపతులు మాత్రం వాళ్ళ మఠాలను అభివృద్ధిలోకి తీసుకు- రావడంకోసం, వాటి కార్యక్రమాలు సక్రమంగా చేయడంకోసం మతబోధకోసం వాటికి డబ్బు ఇచ్చారు. ఇప్పుడు వాటి ఆదాయం అనుభవిస్తున్నారు. ఈ మఠాధిపతుల స్వంత ప్రయోజనాలకోసం డబ్బు ఏమాత్రం ఇవ్వలేదు. ఇంతకు పూర్వం తిరుమలై తిరుపతి దేవస్థానం ఆక్టు రాకపూర్వం, కమిటీ గుడిని స్వాధీనం చేసుకోక పూర్వం నుంచి ఈ రోజువరకు యీ దేవస్థానానికి మహంతికి కోర్టులో వ్యవహారాలు జరుగుతున్నవి. ఈ రోజువరకూ కొంత ఆస్తి ఆయన అనుభవిస్తున్నారు. వీలయినంతవరకు అమ్ముకొని ఖర్చుపెట్టుకుంటున్నారు. కొంతమంది ఆయన దగ్గరకుచేరి 60, 70 రూపాయలకు కౌలుకు పుచ్చుకొంటున్నారు. 10 రూపాయలు అవసరం వచ్చినప్పుడు ఆయన చేతులో పెట్టి 1000 రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ విధంగా జరుగుతున్నది. Constitution వ్రాసేప్పుడు ఈ ఇబ్బందులు వాళ్ళకు బోధపడి ఉండక పోవచ్చును. ఈ విధంగా ప్రజోపయోగం కోసం ఉన్న ఆస్తులు దుర్వినియోగం కాకుండా వెంటనే దీనిమీద చర్య తీసుకోడానికి ప్రభుత్వం ఒక Act తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ఈ రోజువరకు కూడా ఈ మహంతుకు మద్రాసులో ఒక site ఉంటే, దాన్ని, 50 వేల రూపాయలకు అమ్మి వేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ డబ్బు తిరుపతి దేవస్థానానికి బాకీ

క్రింద ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది. మహంతులు ప్రజల ద్వారా వచ్చిన డబ్బు ఈ విధంగా దుర్వినియోగం అవుతున్నదని తెలియ చేస్తున్నా దానిమీద వెంటనే చర్యతీసుకోలేదు. ఈచిన్నచిన్న Committee లు ఉన్నందువల్ల ఏమీ ప్రయోజనంలేదు ట్రస్టీలు దుర్వినియోగం చేస్తున్నారు. స్వంతప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నారంటే, ఎంతమంది ఉద్యోగులుండి అర్జీలువ్రాసినా చర్యతీసుకోవలసిన దానిమీద చర్యతీసుకోవడంలేదు. దేవుని పేరుతో ఆస్తులుంటే స్వంత పట్టాలు వ్రాసుకోడానికి వీలులేకుండా చర్యతీసుకోమని చెప్తున్నాను. ఈ కమిటీలు సరిగా పనిచేయుటలేదని చెప్తున్నారు Action తీసుకోమని చెప్పినా Assistant Commissioner action తీసుకోనందువల్ల ఎన్నో, అన్యాయాలుకూడా జరిగాయి. ఎక్కడో ఒకచోటవుండి ఒక్క ఆఫీసరుకు అన్ని పనులను చేయుడం సాధ్యంకాదు కాబట్టి ప్రజలు తరఫున కూడా ప్రతినిధులు ఉండి వీటిని న్యాయంగా జరిగేట్టు ప్రయత్నంచేయాలి. ఒక ట్రస్టీఉన్నాడంటే ఆయనకు ఆఫీసరకు సంబంధం ఉంటుంది కాని ప్రజలకు ఏమీ తెలియదు. మా జిల్లాలో మా ఊరులో ఉన్న గుడిపేరు, ఎప్పుడో ఒకసారి లిస్టు తిరగవేసి చూస్తే ఫలానా ట్రస్టీ పేరులో ఉంటుందేకాని, అంతవరకు ఎవరికీ తెలియదు. అందుచేత దీనికి అనుగుణంగా బిల్లును సవరిస్తారని ఆశిస్తున్నాను.

Sri K. KRISHNA RAO — ఉపాధ్యక్షా! ఈ బిల్లును సుప్రీంకోర్టు వారు ఒక జడ్జిమెంట్ ఇచ్చారనే కారణంవల్ల మరోగత్యంతరంలేక ఖచ్చితంగా సవరణ చేయాలని చెప్పారు. ఇది ఒక formal amendment అని కూడా చెప్పారు. సుప్రీంకోర్టువారు ఒక జడ్జిమెంట్ ఇస్తే మన act లు అన్నీ మార్చాలనికూడా చెప్పారు. మనం Constitution వ్రాయ లేదు. Government of India వారు వ్రాశారు. అందుచేత విశ్వనాథంగారు చెప్పినపద్ధతి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అనుసరిస్తారా అని, అడుగుతున్నాను. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చి రావడంతో, Government of India వారు చేసిందేమంటే first constitutional amendment తీసుకు వచ్చారు. మొదట Vernacular Press Acts వచ్చిన తరువాత Constitution మారుస్తున్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందంటే ఖచ్చితంగా Act లు అన్నీ మార్చాలా? మద్రాసులో క్రిమినల్

లా అమెండ్‌మెంట్ తెచ్చారు, అదేమంటే 4 గురు మనుష్యులు కలిసి ఒక సంఘం పెట్టుకోడానికి గల హక్కును నిర్బంధించడానికి క్రిమినల్ లా అమెండ్‌మెంట్. తరువాత High Court కూడా ఈ క్రిమినల్ లా అమెండ్‌మెంట్ పనికి రాదని చెప్పారు. ఈ రోజువరకు ఆ Act ఉంది. దాన్ని వాళ్ళు అమలు చేస్తున్నారా లేదా అనేది వేరే విషయం. అది అలాగే Statute Book లో ఉంది. ఏమంటే క్రిమినల్ అక్టు అనేది ఉంటే కమ్యూనిష్టులని అందరినీకూడా అరెస్టు చేయవచ్చు. అందుచేత, ఆ క్రిమినల్ లా అమెండ్‌మెంట్ అక్టును ఇంకా Statute Book లోనే ఉంచారు. ఈ వేళ ఖచ్చితంగా act amend చేయవలసిన అగత్యం ఏమీలేదు. ఏమంటే, ఒకటి, గవర్నమెంట్ ఈ వేళ act amend చేయవలసిన అవసరంలేదు, రెండవది, దీనికోసం Constitution కూడా amend చేయాలి. ఈ రెండూ కూడా చేయడానికి వీలులేకపోతే, మరొక పద్ధతి కూడా ఉంది. ఈ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్సు విషయంలో వాటికీ State కి కూడా తగాయిదా ఉంటుంది. State ఎప్పుడూ కూడా progressive గా ఉంటుంది. చర్చికి, State కి దెబ్బలాట రావడం ఈ నాటిదికాదు. Raja of Panagal నాటినుంచి కూడా వస్తున్నది. అందుచేత దాన్ని చేయడానికి మనకు అధికారం లేదని అనుకుంటాను. ఒకసారి మా ఊరు ఒక స్వాములవారు వచ్చారు. అప్పటికి నేను కొంతవరకు materialist గా మారాను అంటే కమ్యూనిష్టును కాదు. నేను దేవుని యందు అట్టే నమ్మకం లేనివాడినని తెలుసుకొని, ఆయన నా కొరకు శ్రీ ముఖం పంపించారు.

నాకసలు దేవుడంటే నమ్మకం లేదు. అసలు churches కు సంబంధించిన ఆస్తులు మన ప్రాంతంలో చాలా వున్నాయి. ఈ churches యొక్క ఆస్తులు, దేవాలయాల ఆస్తులు, ధర్మాదాయాలు చాలా కాలంనుంచి, పూర్వీకుల కాలంనుంచి వస్తున్నాయి. ఈ వేళ ఏమిజరుగుతోందయ్యా అంటే, ఈ leaders కు దేవాదాయాలపై ఉన్న interest ఏలాగుందీ అంటే, ఈ religious endowments ను election method ననుసరించి పరిపాలిస్తున్నారు. అసలు ఈ దేవాదాయాలను దేవుడి పేరుతో మోసం చేసి వాటిని దుర్వినియోగం చేస్తున్నారు. అలా చేయడం వీళ్ళకు మోసాపాపం, అసలు వీళ్ళనేంచేసినా పాపం లేదు, అసలు క్షేత్రాలకు

పంపెయ్యాలి. అసలు దేముడి పేరుమీద మోసం జరుగుతోంది. ప్రజలలో చాలామందికి దేముడిపైన నమ్మకం చూపించి మోసం చేయడం జరుగుతోంది. మా ప్రాంతానికి వచ్చిన స్వాముల నాకు శ్రీముఖం పంపితే నేను వెళ్ళలేదు. నా సంగతి ఆయనకు తెలుసు నేను దేముడ్ని నమ్మనని. అందుచేతనే ఆయన నాకు శ్రీముఖం పంపడము కూడాను. దానితో నేను ఆయన దగ్గరకు వెళ్ళలేదు నాకు అసలే దేవుడిపై నమ్మకంలేదు. Scientists ఉన్నారంటే, science లో ఎక్కువగా రిసెర్చిచేసి ఏదైనా ఎక్కువ ఫలితాన్ని పొందాడా అంటే వానికి దేవుడిపై నమ్మకం వుండదు. ఒకవేళ అతను దేముణ్ణి నమ్మాడా అంటే, అతను సరైన scientist కాదన్నమాట. అసలు సైన్సులో ఏదైనా ఒకటి achieve చేసి ఉన్నట్లైతే అతను ఎప్పుడూ దేవుణ్ణి నమ్మడు, ఒకవేళ దేవుణ్ణి నమ్మాడా అంటే అతను scienceలో ఏమీ achieve చేసినట్లు కాదన్నమాట అందువల్ల ఈ రోజుల్లో ప్రతి scientist కూడా material సిద్ధాంతాన్నే నమ్ముతాడు. అందువల్ల దేముడున్నాడంటే నమ్మడు. పూర్వంకూడా ఇలాంటివారు వుంటూవచ్చారు. శ్రీ వీరేశలింగంగారి కాలాన్ని మీ అందరి గుర్తుకు తీసుకువస్తున్నాను. ఈ దేవాలయ సంస్థలకు చాల finance వుంటూవుంటుంది. దానిని కాజేసి స్వార్థంకోసం, రాజకీయ ప్రయోజనాలకోసం దొంగతనంగా తీసుకుని వినియోగించడం జరుగుతోంది. కొంతమంది ఆ finances పైన fundamental rights వున్నట్లుకూడా అనుకుంటూ వుంటారు. ఈ finance వల్ల చాలామంది లాభం పొందుతూంటారు. ఈ Religious property, Rupees, annas and pice క్రిందనే లెక్క ఉంటుంది. కాని వాటిని వారి fundamental right వున్నట్లుగా ఉపయోగించుతుంటారు. అసలు ఇటలీలో ముస్సోలినీ నియంతకు finance చేసినవారు Catholic church మాత్రమే. ఈరోజున కూడా ఇక్కడ మద్రాస్ రాష్ట్రంలో Catholic Churches చాలా finance కలిగివుంటున్నాయి. వాటిపై కొంతమంది fundamental rights కలిగినట్లు దానిని ఉపయోగించడం జరుగుతోంది. చాలామంది fundamental rights వున్నట్లు encroach చేసి, ఆ finance ని వినియోగించుచున్నారు. అసలు ఈ churches కు trustees అనేవారు లేకపోవడంవల్ల ఆ finance ను ఇంక వేరే ఖర్చులు ఈ[illegible]

యోగించడం జరుగుతోంది. పైగా ఈ ద్రవ్యాన్ని దేశంయొక్క శ్రేయస్సుకోసం ఉపయోగిస్తున్నామనికూడా అంటూ వున్నారు. దీనిని కేవలం ఒక మార్కెట్ గాచేసి అందరూ వ్యవహరిస్తూంటారు. అసలు ఈ finances ని ఎవరూ వినియోగించడానికి వీలులేదు. కొంతమంది దీనిని advance requirements తోనే తీసుకొంటారు. అసలు ఆ finance ను దేశంయొక్క అభివృద్ధికి ఉపయోగించాలి. ఈ churches మీద వచ్చే ఆదాయములపై management సరైనదై వుండాలి. అప్పుడు కాని ఈ ధనాన్ని దేశశ్రేయస్సుకు, దేవునికొరకు వినియోగించడం జరగదు. వీరేశలింగంగారి కాలంలోని ఈ లాంటి విషయాలను ఒకమారు జ్ఞాపకం చేసుకుంటే సరిపోతుంది. అప్పుడు ఈ విషయములు సక్రమంగా, సవ్యంగా ఉండాలి. ఇప్పుడు ఈ దేవాదాయాల విషయంలో వాటిని స్వాధీనం చేసుకోడానికి చాలమంది చాలా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అసలు మన దేవాలయాల ఆస్తులను చాలావరకు దుర్వినియోగం చేస్తున్నారు. Churches లో కూడా ఈ మధ్య ఇదేవిధంగా వుంటున్నది. ఈ Christian churches యొక్క properties అన్నీకూడా యిలాగే వినియోగింపబడుచున్నవి. ఈ విషయముల నన్నిటినిగురించి కమీషనర్ కు ఎంతోమంది ఎన్నో petitions పెట్టుకున్నారు. మొత్తంమీద ఇంతవరకు ఈ విధానంలో మార్పు రాలేదు. అసలు ఈ విధంగా దేవాదాయాలను దేవుని పేరు మీదుగా అన్యాయంగా స్వాధీనం చేసుకుంటున్న వాళ్ళను ఏ విధంగా శిక్షించినా పాపం లేదు అంటాను. అసలు ఈ దేవాదాయాల చట్టం చాలా amend చేయవలసి వుంది. అందువల్ల మనం ఈ Endowment Bill ను amend చేయడమో అసలు Constitution ను amend చేయడమో చేయాలి. ఈ దేవాదాయములను, మఠములయొక్క properties ను దుర్వినియోగం చేయకుండా ఈ Bill ని amend చేయాలి. అసలు దేవుడిపేరుతో వెనకాల వాళ్ళంతా మోసంచేయడం జరుగుతోంది. అటువంటి వాళ్ళను ఎంత కఠినంగా శిక్షించినా తప్పులేదంటాను. అందుచేత ఈ దేవాదాయాలను తీసుకోవడంలో మోసం చేస్తున్న వాళ్ళకు ఏ మాత్రం scope లేకుండా ఈ Bill ను amend చేయాలి.

రెండవ దేమిటంటే ఈ దేవాలయాలకు, మఠాలకు సంబంధించిన Board of trusteesల్లోని members, Area Committeeల్లోని members అందరు సరిగా ప్రవర్తించడం లేదు. వారే ఈ మోసములు చేస్తూండేది కూడాను. అందుచేత ఆ కమిటీల లోని Members గా మంచివారిని వుంచేటట్లు చూడాలి. ఈ Bill విషయంలో చర్చను ఈ విధంగా సాగిస్తూ freedom of members ఉండేటట్లు చూసి, వారియొక్క opinion తీసుకోవలసి వున్నది. దాని ప్రకారం. ఈ Bill ను amend చేయడం కాని Constitution ను amend చేయడంకాని చేయాలి. ఈ దేవాదాయాలకు సంబంధించిన కమిటీలలోని మెంబర్లందరూకూడ సరైనవారు కాకపోవడంవల్ల అనేక యిబ్బందులు వస్తున్నాయి. ఆ విధంగా పరిస్థితులను సృష్టిస్తున్నారు. ఈ వేళ ఈ కమిటీలలో వుండే మెంబర్లు ఎటువంటి వాళ్లో ఈ విషయములనుబట్టి తెలుస్తుంది అసలు Government of India వారు Provincial Government వారిని Constitution కు కొన్ని amendments పంపడానికి పూనుకోమన్నారు. కనుక Constitution కి amendments ను పంపేటప్పుడు యీ బిల్లుకు సంబంధించిన amendments ను కూడా పంపాలి. ఇలాగే మైసూర్ గవర్నమెంట్ Constitution కు amendments తీసుకొచ్చింది.

ఇప్పుడు విశ్వనాధంగారికి విపరీతమైన interest తో ఈ విషయంలో పనిచేద్దామనే ఉద్దేశ్యం ఉన్నట్టు కన్పిస్తుంది. ఇప్పుడు విశ్వనాధం గారు ఇప్పుడున్న trustees అందరిపైన ఒక విధమైన interest చూపి ఇటువంటి వారందరికీ help చేయవలసిన పరిస్థితుల్లో ఆయన పెట్టారు. అసలు ఈ Endowments కి సంబంధించిన విషయాల గురించి కనీసం పూర్వచరిత్ర చూసుకుంటే మన దేశంలో Raja of Panagal మద్రాస్ Premier గా ఉన్నకాలంలో కూడా తిరుపతి మహంత్ విషయంలో ఆ మహంత్ పై కేసు పెట్టడం, అవన్నీ మనకు తెలిసినవే. ఇవన్నీ తెలిసి ఉండికూడా విశ్వనాధంగారు దీనిలో వీలులేదని ఈ విధంగా చెప్పారంటేచాలా పొరపాటు. వారు ఈ Committee ల Jurisdiction Commissioner కు మాత్రమే ఉండాలని చెప్పారు. దానిని lead చేయడానికి దానిని guide చేయడానికి వాటికిగల activities ను develop చేయడానికి ఉపయోగ పడేలాగ Constitution ను

amendment ను పంపించాలి. అందుకొరకై అందరి మెంబర్లను అన్ని కమిటీ మెంబర్లను వారి వారి opinions అడగవలసి ఉంటుంది. అంతే కాని ఈ విధంగా చేయుటవలన state యొక్క Structure దెబ్బ తింటుంది. తరువాత విశ్వనాథంగారు ఈ Area committee లను రద్దుచేయాలని చెప్పారు. వీటిని రద్దుచేయడం కూడా జిల్లాబోర్డులను రద్దుచేస్తున్నట్లుగానే ఉంది. ఈ Committee ల లోని members సక్రమంగా ప్రవర్తించుట లేదు. అందువల్ల ఈ కమిటీలను రద్దుచేస్తున్నామని చెప్తున్నారు. ఈ Area Committee లు ఉన్నాయి అంటే యివి religious administration లో కొంచెం democracy policy ఉండడానికి తోడ్పడుతుం దన్నమాట. Area Committee లో ఉండే వాళ్ళు అంతా ప్రజాప్రతినిధు లన్నమాట. అందుచేత Area Committee లను తీసివేస్తే ఈ religious administration లో democracy ఉండకుండా పోతుందన్నమాట. అందువల్ల ఈ Area Committee లను తీసివేయ కూడదని చెప్తున్నాను. Area Committee లలో religious administration ను ఎక్కువ democratise చేయడానికి try చేయాలి. ఆ విధంగా try చేస్తే ఈ Area Committee ల గురించి Supreme Court కూడా ఏమీ అనడానికి వీలులేదు. Supreme Court నుంచి తీర్పును అంగీకరిస్తూ High Court తీర్పు ప్రకారం ఉన్న Estate పన్నుల rules మార్చడం జరుగుతుంది. ఈ Estates ను గురించి ముందుగా

(At this stage the Speaker resumed the Chair.)

కొన్ని rulings వస్తున్నాయి. అన్ని ఎస్టేట్సు ఎస్టేట్సు కావని రూలింగ్సు వస్తున్నాయి. ఈ పద్ధతిని చూస్తే మనం చేసిన inam legislation dead letter అయిపోతుంది. Legislature ఏనాటికీ Court కి subordinate కాదు. అది మరచిపోవద్దు. మనం Law-givers, Law - makers అయివున్నాం. Supreme Court చెప్పిన తీర్పు ప్రకారం వెళ్ళవలసిన అవసరంలేదు. మనం నిర్ణయించిన Law - interpret చేయవలసిన పని Supreme Court ది. అంతే గాని వారుచెప్పిన విధంగా మనం వెళ్ళాల్సిన అగత్యంలేదు. మనం Law - givers అన్నమాట మరచిపోవద్దని మనవి చేస్తున్నాను.

Sri T. NAGI REDDI,— అధ్యక్షా, ఈ బిల్లులో వచ్చిన amendments అన్నీ చాల చిన్నవనీ వీటిని త్వరగా pass చేయవచ్చునవనీ, క్రొత్త విషయాలు యేవీ లేవని చెప్పి మంత్రిగారు యీ బిల్లును అసెంబ్లీ ముందు పెడుతూ చెప్పారు. అందుకు కారణం ఏమిటంటే సుప్రీము కోర్టు తీర్పు యిచ్చింది కాబట్టి మనం తప్పకుండా తగుమైనటువంటి మార్పులు చేయక తప్పదు కాబట్టి విధిలేని పరిస్థితిలో మనం యీ బిల్లును తీసుకు రావలసి వచ్చిందని ఒక కారణం చెప్పారు. కానీ కృష్ణారావుగారు యింతకు ముందు మాట్లాడుతూ యీ బిల్లును బాగు పరచడానికి బదులు Supreme Court తీర్పును అనుసరించి చేస్తూవుండే యీ మార్పుల దృష్ట్యాగాని చూచినట్లయితే ఈ సవరణలన్నీ ముఖ్యమైన సవరణలని అర్థం అవుతూ వున్నాయి.

ఒక యాక్టులో వుండే మంచిని తీసివేయడానికి పూనుకున్న సవరణల చట్టం యిది అని చెప్పి మనం వూహించుకోవచ్చు. అందుచేతనే ఒక ప్రధానమైనటువంటి విషయాన్ని మనం యిక్కడ గుర్తించాలని చాలమంది సభ్యులు చెప్పిన దానినిబట్టి తెలుసుకోవచ్చు. ఏమిటంటే యికముందు Constitution అమలు పరచే సమయంలో కొన్ని సమయాల్లో Supreme Court యిచ్చినటువంటి judgment బట్టి కూడా Constitution మార్పు కావలసిన అవసరం వున్నది అని అర్థం అవుతున్నది. అటువంటి మార్పులను మనం సెంట్రలు లెజిస్లేచరుకు, సెంట్రలు గవర్న మెంటుకు సూచించాల్సిన సమయము వచ్చిందనీ, ఈ అవకాశాన్ని వుపయోగించుకోవాలని చెప్పి నేను యిక్కడ వున్నటువంటి ప్రభుత్వమును, సభ్యులను కోరుతున్నాను. Constitution అనే టటువంటిది ప్రజల అభివృద్ధికి వుంటుంది గాని Constitution యీ విధంగా వున్నదని చెప్పి Supreme Court decision కాబట్టి విధిలేని పరిస్థితిలో యీ మార్పు చేయక తప్పదనే దృష్టితో దీనిని చూడడం చాల ప్రమాదకరమైన విషయమని కృష్ణా రావుగారు చాల సునిశితంగా చెప్పారు. దానిని ప్రభుత్వంవారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. ఒక సభ్యుడు యింతకు ముందు చెప్పినట్టు మన ముందున్నటువంటి చిన్న సవరణలు గురించి తెలుసుకోవాలంటే Area

Committee లను రద్దు చేస్తున్న దాంట్లో అర్థం అవుతుంది Area Committee లకు కార్యక్రమం చాల ఎక్కువగా వున్నది. అధికారాలు చాల ఎక్కువగా నున్నవి. ప్రతి సంవత్సరం ఆదేవాదాయాలకు దేవాలయాలకు మఠాలకు సంబంధించిన లెక్కలను తనిఖీ చేయడం, ఆస్తిపాస్తులను తనిఖీచేయడం, ఉత్సవాలలో ప్రజల హెల్తుకు చేయవలసిన సౌకర్యాలు చేస్తున్నారా లేదా అన్న విషయాలు తనిఖీ చేయడం Area Committee లకు సంబంధించిన అధికారాలుగా వున్నాయి. Area Committees డబ్బు దుర్వినియోగం చేస్తున్నారనిచెప్పి Area Committees ను తగ్గించడం జరుగుతుంది. Area Committees యొక్క అధికారం ఎక్కువచేసి సక్రమంగా పరిపాలన జరుపడానికి, ప్రజలనుంచి వచ్చినటువంటి ప్రజా ప్రతినిధులు సక్రమంగా నిర్వహించడానికి తగినటువంటి మార్పులు చేయడానికి తెచ్చిన బిల్లు కాదిది సవరణలు చూస్తే ఇవి ప్రధానమైనటువంటి విషయాలను తారు మారు చేసినటువంటి బిల్లు అని చెప్పక తప్పదు. విశ్వనాధం గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ఏరియా కమిటీలు అనేటటువంటివి మూలపడినవనీ, అవి జమీందారులవలె మధ్యవర్తులనీ ప్రజలకూ ప్రభుత్వానికీ మధ్య Area Committees వున్నాయి కాబట్టి వీటిని రద్దుచేయడం మంచిదని భావిస్తున్నామని అన్నారు. నేను ఆశ్చర్యపడుతున్నాను. జమీందారుతో Area Committee లను పోల్చడం ఆశ్చర్యకరం. ఈ Area Committees లో ప్రజా ప్రతినిధులను చేర్చేలాగున బిల్లును సవరిస్తే ప్రజల ఆస్తిపాస్తుల హక్కు రక్షింపబడుతుంది. అట్లాచేయకుండా Area Committees ను రద్దుచేయడం చాలా పొరబాటు. Area Committees ప్రభుత్వం యొక్క నామినేషను ద్వారా ఏర్పడుతవి. అధికారంలో వుండే వారు తమ బంధువులను Area Committees లో నామినేషను చేయడం వల్ల అవి సక్రమంగా పని చేయడంలేదు. నాగిరెడ్డి అధికారంలో వుంటే నాగిరెడ్డి యిష్టంవచ్చినవారిని విశ్వనాధంగారుంటే వారి యిష్టం వచ్చినవారిని వేసికొనే యీ పద్ధతి వల్లనే Area Committees సక్రమంగా పని చేయలేక పోతున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది.

ముఖ్యంగా కొత్తగా ఏర్పడిన కొన్ని కొన్ని పార్టీలకు సంబంధించిన వ్యక్తులను ప్రభుత్వోద్యోగంలో నియమించిన కారణంచేత, యీ పద్ధతినే Area Committees నియమించబడిన కారణంచేత సక్రమంగా పని చేయలేదు. Area Committees లో ప్రజా ప్రతినిధులుండేట్లు మార్పు తీసుకురావాలి. పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లు, డిస్ట్రిక్టుబోర్డు మెంబర్లు ఏరియాకు సంబంధించిన ప్రజలయొక్క, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల చేత – తాత్కాలికంగా నైనా – ప్రజాప్రతినిధులచేత ఏరియా కమిటీలు నిర్మించబడితే అవి నామినేటు చేయబడిన వాటికంటే ప్రజలకు బాధ్యత వహించి పని సక్రమంగా జరుగుతుందని గుర్తుంచుకోవాలి. Area Committees ను రద్దుచేయడం చాల ప్రమాదకరమైన విషయమని మనం గుర్తించాలి. కృష్ణారావుగారు చెప్పినది ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. జరుగుతున్న సంగతులనుబట్టి చూస్తుంటే ప్రభుత్వం ఏవిధంగా step by step ఎక్కడికి పోతుందో తెలుస్తుంది. జిల్లాబోర్డుల సంగతి వచ్చినప్పుడు అవిసరిగ్గా పనిచేయడం లేదనే కారణంచేత రద్దుచేశారు. పంచాయతీ బోర్డుల విషయం చూస్తే ప్రెసిడెంటుకంటె Executive Officer కు ఎక్కువ అధికారాలున్నవి. Executive Officer పై President కు అధికారం ఎక్కువ చేసేవిషయం యింకా శాసనరూపంలో రావడంలేదు. ఈ విధంగా ప్రభుత్వపు కార్యకలాపాలు చూస్తుంటే ప్రజల హక్కుల మీదవారికున్న మనస్తత్వం అర్థం అవుతుంది.

కాబట్టి ఇది చాలా ప్రమాదకరమైన మనస్తత్వమని మనం జ్ఞాపకం ఉంచుకోవాలి. అందుచేత ఈ area Committee లకు సంబంధించిన విషయాలు ప్రభుత్వం జాగ్రతగా ఆలోచించి అవి సక్రమంగా పనిచేయునట్లు చేయుటకు ఆ కమిటీల సభ్యత్వాలకు సంబంధించిన rules and regulations ఘట్టిపరచే అభిప్రాయంతో మనం ప్రయత్నానికి పూనుకోవాలని కోరుతూ యున్నాను. రానున్న Select Committee తగుమైన సవరణలు ప్రతిపాదించాలనీ, Select Committee లో ఉండబోయే సభ్యులనూ, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకొక ముఖ్య విషయం ఏమంటే ముగ్గురు, నలుగురు

ఉండే, కమిటీకన్న ఏ ఒక్క ఉద్యోగినో వేస్తే బాగా పనిజరుగుతుందనీ, ఆయన Corruption కు లోనుకాకుండా పనిచేస్తాడనుకోవడం చాలా పొరపాటు. హెచ్చుమంది సభ్యులున్నప్పుడు విషయాలు సాకల్యంగా, సమగ్రంగా చర్చించి ఒక నిశ్చితమైన అభిప్రాయానికి వచ్చుటకు అవకాశంకుంది. నలుగురు చేసేపని ఒకడు చేసేపనికన్న తప్పకుండా బాగానే ఉంటుంది. ఎందుకంటే నలుగురు సభ్యులుంటే నాలుగభిప్రాయాలు ప్రతిబింబింపబడతాయి. ఇంతడబ్బు ఖర్చుపెట్టి పనిచేసేటప్పుడు ఒక ఆఫీసరును వేయడంకన్న ముగ్గురు, నలుగురు సభ్యులనువేస్తే సక్రమంగా అభిప్రాయం ఇవ్వగలుగుతారు. ఆ విధంగా చెయ్యాలని కోరుతున్నాను. ఇప్పుడు funds విషయంలో ఉన్న misuse తగ్గించవలసినదిగా కోరుతున్నాను. ఇకపోతే మఠాలకు, దేవాలయాలకు పెద్దపెద్ద ఆస్తులున్నాయి. ఈ ఆస్తులు ప్రజల అభివృద్ధికి ఉపయోగపడకుండా dead capital గా ఉండిపోతున్నది. వాటిని దేవునికే ఖర్చుపెట్టాలని చెప్పబడుతోంది. దేవునికే అనేదానిలో అర్థం మనం బాగా ఆలోచించాలి. దేవుడికి ఒక బంగారు కిరీటం చేయించిపెడితే అది మాత్రమే మతానికి సంబంధించిన కార్యమవుతుందా లేక బంగారు కిరీటానికి బదులు ఒక విద్యాలయం కాని మరొకటిగాని ఆ దేవుడి పేరుతో ఏర్పాటుచేస్తే బాగుంటుందా అనే విషయములో మనకు ఒక నిశ్చితాభిప్రాయం ఉండాలి. దేవతార్చనకు సంబంధించిన విషయాలను గురించి అక్కడకు వచ్చే ప్రజలకు చేయవలసిన సౌకర్యాలను గురించి ఎవరికీ భేదాభిప్రాయాలు లేవు. అక్కడ చేయవలసిన పూజా పునస్కారాలకు డబ్బు ఖర్చుపెట్టక తప్పదు. కాని ఇప్పుడు దేశంలో capital లేక ఎన్నోవిధాల కష్టపడుతూయున్న ఈ సమయంలో, దేశంలో ఖర్చు విశేషంగాయున్న ఈ సమయంలో, ఈ డబ్బు ఎట్లా ఖర్చుపెట్టాలనే సమస్య వచ్చినప్పుడు హిందువులం అనుకునే మనం, హిందూధర్మాన్నే విస్మరిస్తున్నాం. వీడు కమ్యూనిస్టు, హిందూమతం విషయం మాట్లాడుతున్నాడని మీరనుకోవచ్చును. మనకందరికీ తెలుసును. ప్రతి ఊరిలో ఒక విశాలమైన ప్రాంగణంలో ఒక దేవాలయం ఉండేది. అక్కడ ఒక విద్యాలయం పెట్టడానికో లేక పబ్లిక్ సమావేశాలు ఏర్పాటు చేసుకోడానికో ఏర్పాట్లు ఉండేవి,

దేవుడి డబ్బు ఈ ప్రజాకార్యాలకు విస్తృతంగా ఖర్చుపెట్టేవారు. ఇప్పుడు దేవాలయంలోని డబ్బంతా పూజార్ల జేబులలోకో మరొకరి జేబులలోకో పోతోంది. ఈ డబ్బు పూజారి సంచిలో పడుతూఉంటే అది మతానికి సంబంధించిన విషయమని వదలిపెట్టడం పొరపాటు. అది దేవుడికి ఉపయోగపడుతోందనే విషయం నేను ఒప్పుకోను కాని దుర్వినియోగ మవుతోందనుటకు అనేక ఆధారాలున్నాయి.

Sri R SIDDANNA GOWD:—దేవుళ్ళసొమ్ము తింటే దేవుళ్ళ పుత్రులౌతారని కొందరంటారు. (నవ్వు) పూర్వం సమాజం ఉండే స్థితిలో దేవాలయాలు గాని, మఠాలుగాని, ధర్మం నిర్వహిస్తూ ఉండేవి. మఠాధిపతులు నీతివంతులై ధర్మంగా నడిచే రోజులవి. ఆనాటి నీతిగాని ఆనాటి ధర్మంగాని ఈనాడులేదు. ఆనాడు సాగుతూవున్న పద్ధతులలో ఈనాటి సమాజంలేదు. ఈనాటి సమాజానికి ఈనాటి పరిస్థితులనుబట్టి మనధనం ఉపయోగించుకోవాలంటే మన సాంప్రదాయాలకు అనుగుణ్యంగానే ఉపయోగించవలసి యుండి. దానికి సంబంధించి సక్రమమైన మార్పులు, ప్రజల ఉపయోగానికి అవసరమైన మార్పులు చట్టంలో తీసుకుని రావాలని అప్పుడే ఈ చట్టం సమగ్రమైనది కాగలదనీ అనుకుంటున్నాను. ఈ విషయాలన్నిటినీ amendment ల రూపములో చర్చించి వాటిని మార్చుటకు మనం ప్రయత్నం చెయ్యాలి. అధికార్లు కించపడతారని చూస్తే ప్రజలకు ఉపయోగపడదు, ఇప్పుడు వచ్చిన Supreme Court judgment ననుసరించి Central Legislature వారు Constitution మార్చేనట్లు ప్రయత్నం చేయాలి. ఆ కార్యభారం ఇక్కడ ఉన్న ఎసెంబ్లీ మీద ఉన్నది దానికి తగుమైన సూచనలు ప్రభుత్వం చెయ్యాలని మేమనుకొంటున్నాం. రాష్ట్రప్రభుత్వం Central గవర్నమెంటు మీద తగుమైన ఒత్తిడితీసుకు రావాలని మనం కోరుతున్నాం. నెహ్రూగారు కూడా ఈ మధ్యనే Constitution మార్చాలని చూస్తున్నాం అన్నారు. Constitution కు మార్పులు సూచించే ఈ సమయంలో మనం ఈ విషయం చర్చించి తగు సూచనలు చేయవలసియున్నదని జ్ఞాపకంచేస్తున్నాను. Area Committee లకూ ఫిర్కా వాటికీ సంబంధించిన ప్రజావ్యతిరేకమైన విషయాలున్నాయి.

కాబట్టి రాబోయే సెలక్టు కమిటీ సభ్యులు చర్చించి ఈ లోపాలు తొలగిస్తారని ఆశిస్తూయున్నాను.

Sri K. VENKIAH — అధ్యక్షా! ఈ బిల్లు ప్రవేశపెట్టే సందర్భంలో మొదటనే నా పేరు ఇచ్చాను. మాట్లాడేవారు ఎక్కువ మంది ఉన్నా పిలవకపోవడం జరుగుతోంది. నాకు అవకాశం ఇవ్వాలని అధ్యక్షులవారిని కోరుతున్నాను.

The Hon. Sri T VISWANATHAM — అధ్యక్షా! ఈ బిల్లు విషయమై ఇంతసేపు చర్చ అవుతుందని నేను ఎన్నడూ అనుకోలేదు (నవ్వు) మిత్రులశక్తికి ఊహాగానానికి, కల్పనా చాతుర్యానికి ఈ నాటిచర్చే తార్కాణం. మొదట మాట్లాడిన కృష్ణారావుగారు అసలు ఈ amending Bill అవసరం లేదన్నారు. అదే right అని నాగిరెడ్డిగా రంటున్నారు. ఇక మనం వాస్తవికత్వానికి ఎంతదూరం ఉన్నామో దీనివల్ల తేటపడుతోంది ఈ వేళ ఈ బిల్లు తీసుకురాకపోయినట్లయితే rules and regulations తల్లక్రిందులు అవుతాయి. ఈ amending బిల్లు లేకపోతే Supreme Court చెప్పింది చేయవలసి వస్తుంది. ఇప్పుడు 5 గంటలయింది కాని ఆ Judgment తీసుకుని paragraph by paragraph చదివి వినిపించేవాణ్ణి.

Sri T. NAGI REDDI — మాకు కూడా Judgment కాపీలు అందజేస్తే బాగుండేది. నేను చదువుదా మనుకున్నాను కాని copy దొరకలేదు. అందువల్ల copy లు supply చేయాలని కోరుతున్నాను.

The Hon. Sri T. VISWANATHAM :—Judgment copy లు వస్తున్నాయి. తరువాత supply చేయిస్తాను. Judgment Law Report అచ్చు అయ్యేవరకూ ఆగదు. చట్టం ultra vires అన్నప్పుడు యిబ్బందులు తొలగించి సరియైన మార్గాన్ని పెట్టడం సత్ప్రభుత్వ లక్షణం కాబట్టి, వెంటనే law report కాపీలు యివ్వకపోయినప్పటికీ ప్రభుత్వం వెయ్యి కళ్ళతో పరిశీలిస్తోంది. చట్టానికి అవసరమైన amendment లు

తీసుకువచ్చాం. కృష్ణారావుగారు మామూలుగా broad based remarks చేస్తూ యుంటారు. ఆయన చాలా ధైర్యంగా మాట్లాడగలరు. ఆయనకున్న ధైర్యంలో ఒక శతాంశమైనా నాకుంటే సంతోషించేవాణ్ణి (నవ్వు) "ఇప్పుడు వచ్చిన బాధ ఏమిటి ? Supreme Court Judgment వల్ల ఏమి ఖర్మం కాలిపోయింది. Constitution amend చెయ్యాలి గాని, Supreme Court Judgment ను బట్టి amendment లు ఎందుకంటే." ఈ Constitution కాకపోతే ఏ Constitution వ్రాసినా కోర్టులు వుంటాయి. ఆ Court తీర్పులు మనలను bind చేస్తూ వుంటాయి. కృష్ణారావుగారికి reactionary అంటే పెద్ద పదం అని కోపం రావచ్చు. వారు చెప్పిన సలహాపై Bill withdraw చేసుకుంటూ ననుకోండి. ఏమి జరుగుతుంది.

సుప్రీముకోర్టు తీర్పు మనలను బైండు చేస్తుంది నన్ను చాలా reactionary అంటున్నారు. ఒక సెక్షనే తీసుకోండి. 21-వ శెక్షన్ ultra vires అన్నారు.

Sri K. KRISHNA RAO — Ultra vires అన్న ఆక్టు statute book మీద ఈ నాటికికూడ వున్నది.

The Hon. Sri T. VISWANATHAM — ఔరంగజీబువలె వాటిని మనము కాల్చివేయుగలమా ? అది అమలులో లేదని మీరు భావించుకోండి. Repealing Act వెంటనే రాలేదు. అంతమాత్రాన దానికి జీవము వుండదు. Ultra vires అంటే ఆ రోజునుంచే అది జీవచ్ఛవము అయిపోతుంది. 21వ సెక్షన్ గురించి సుప్రీమ్ కోర్టువారు అన్నదిది.

"The result therefore is in our opinion, section 21, 30, 31, 51,56 and 62 are sections which are invalidated as conflicting with the fundamental rights of the respondent, the Matathipathi."

ఈ సెక్షన్‌లు ultra vires అన్నప్పుడైతే కారణాలను మనము remove చేసుకోవాలి. ఇది కేవలం మఠాధిపతులకుగాను

వ్రాసినవి కావు. Religious institution లకు వ్రాసిన విషయాలు ఇపుడు ఈ amendment తీసుకొని రాకపోతే అసలు temples లోకి వెళ్ళలేము. సెక్షనులనుసూక్ష్మంగా చదువవలెను. అధ్యక్షులవారు సెలవిస్తే సెక్షన్ by సెక్షన్ చదివి చెప్తాను ఉన్నది, లేనిది అప్పుడు తెలుస్తుంది. 31 వ సెక్షన్ ఉంది. ఎందుకు దానిని object చేస్తున్నారంటే unrestricted power వుండేది. Reasonable notice ఇస్తే inspection power ఉంటుంది. అసలు నోటీసు లేకుండా వెళ్ళుటకు వీలు ఉండి. కంట్రోలును retain చేసుకొనుటకు ఈ amendment కోరాము.

సెక్షన 30(2)2, ప్రకారం religious endowments విషయంలో unresticted right of entry to inspecting officers. ఉన్నది దానికి సుప్రీంకోర్టువారు అభ్యంతరం తెలిపారు.

"There seems to be no reason why the authority vested in the Mahant to spend surplus income for such purposes should be taken away from him and he should be compelled to act in such matters under the instructions of the Government officers. We think this is an unreasonable restriction on the Mahant's right of property which is blended with his office" అని judgment ఉంది.

Mismanagement వున్నచోట ఒక పద్ధతి ఏర్పాటు చేశాము. Mismanagement చేసినచోట మేము మానేజరును వేస్తామని చెప్పాము. అంతకూడ వాండ్లకు వదలిపెట్టడంలేదు. ఇది కేవలం Constitution వల్ల వచ్చిన నిబంధన అను అభిప్రాయం కనుపిస్తుంది.

మన దేశం దైవభక్తితో కూడుకొన్న దేశం.

Sri T. NAGI REDDI — ఇప్పుడు ఇక్కడ దేవుని విషయం ఎవరూ మాట్లాడలేదు.

The Hon. Sri T. VISWANATHAM — మాటకు మాట కాదు. నేను దేవుడి సంగతి ఎత్తక తీరదు

Sri T. NAGI REDDI — దేవుడి సంగతి ఎత్తవలసిన అవసరం లేదు.

The Hon. Sri T VISWANATHAM :— దేవుడు ఉన్నాడా అన్న ప్రశ్నలు కూడా వచ్చాయి.

Mr. SPEAKER :— It is not proper that the Hon Minister should be disturbed in this way, and there should be an answer for every sentence of his.

Sri T. NAGI REDDI — The point is when any member has not spoken about the existence of Gcd, it is no use the Hon. Minister replying about the existence or non-existence of God, so to imply that somebody has spoken about it and an answer is made to it, a thing which should no thave happened. That is why I intervened, and had to say that we had not talked about the existence or non-existence of God, but that we had talked about the property of God, how the property of God should be dealt with and how we have to use the property of God.

Mr. SPEAKER :— If any hon. Member wants to interrupt, hereafter, he should take the permission of the Chair. He should stand up in his seat, and then, I shall ask the other member to resume his seat, and then the hon. Member can speak. You cannot go on answering each sentence of the hon. Minister. That is not in order.

Sri T. NAGI REDDI :— Without talking of rules as such, I can say such interruptions have taken place before, and I have not been declared as transgressing rules and regulations and traditions of the House

Mr SPEAKER :— The rules are there; if the Leader of the Opposition does not want to obey rules, I am telling him, he cannot disobey rules.

Sri T. NAGI REDDI — I am telling that such interruptions have taken place, and it has been without contravening or transgressing rules.

Mr. SPEAKER .— There are rules prohibiting such interruptions, and so there is a breach of rule now.

The Hon. Sri T. VISWANATHAM.— దేవుడు దేవుని తత్వం వీటినిగురించి నేను మాట్లాడదలచుకోలేదు. నేను ఒకటి చెపితే, వెంటనే యింకొకటి చెబుతున్నారు. ఇది దైవభక్తితో కూడియున్న దేశం. ఈ బిల్లులో కొన్ని decisions సుప్రీం కోర్టువారువారు చేశారు. అందులో కొన్నింటిమీద మన హక్కులు పోతున్నవి. వాటిని నిలుపుకోటానికి యీ amendments చేయకపోతే వీలులేదు. నోటీసు లేకుండా వెళ్ళకూడదని Court అంటున్నది. మన హక్కులు నిలుపుకునేటందుకు వాటిని కలిపాము. మతసంస్థల మీద, మఠాధిపతులమీద మనకు control వుంది. వీటితాలూకు ద్రవ్యం దుర్వినియోగము అయితే గవర్నమెంటు తీసుకోవలసి వుంటుంది, ఈ దేశంలో వుండే టటువంటి మతాల చరిత్రనుబట్టి చూస్తే వీళ్ళయొక్క హక్కులను గురించి ఎన్నోసారులు కోర్టులలో నిర్వచనము చేయబడినాయి. సుప్రీం కోర్టువారు ఈ మఠాధిపతులుగాని, ట్రస్టీలుగాని డబ్బును దుర్వినియోగము చేస్తూ వుంటే control చేయండి, లేనిచో control చేయటానికి వీలులేదని తీర్పులు ఇచ్చారు. Control చెయ్యాలంటే, వారి ఆస్తులమీద పూర్తి హక్కులు పొందాలి. మన చేతిలోకి తీసుకోవటానికి హక్కువుంది, స్వాములవారి పాదకానుకలు వారికే వదలిపెట్టారు. దైవంమీద భక్తివుంటే ఎక్కువగా కానుకలు వస్తవి. నూతన వాతావరణం అలవాటు పడినవారుంటే, ఈ కానుకల రాబడి తగ్గుతుంది. దీనినిగురించి మనకు యిప్పుడు అంతగా వచ్చిన యిబ్బంది ఏమీలేదు.

Area Committee ల విషయములో చాలా చర్చచేశారు. ఇది చాలా ఆశ్చర్యంగా వుంది. ఇది పోతే బాగుంటుందని చెప్పారు. విన్నాను. నా మనస్సులో కూడా అదే వుంది. దీనిని గురించి రాద్ధాంత సిద్ధాంతాలు చేయవలసిన పనిలేదు. Select Committee లో మనకు కావలసిన చర్చ చేసుకోవచ్చును. నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. చెప్పనందుకు క్షమించవలసి యున్నది.

అసలు temples కు వున్న ధనం అంతా తీసుకొని, అవసరమైనచోట్ల వినియోగించటానికి వీలుంటుందేమో అని చూస్తున్నాం. Law point అడ్డం వస్తే అప్పుడు ఆలోచిస్తాం. శ్రీశైలం రోడ్డు బాగుచేయించవలసి యున్నది. మహానంది టెంపుల్ వరిగివుంది. దానిని బాగుచేయించాలి. ఈ Common Good Fund లో కొంత మొత్తం వీట్లకు వినియోగిస్తే బాగుంటుంది. అక్కడ ధనం వుంటుంది. ఆ ట్రస్టీల కాళ్లు పట్టుకొని వారిని అడగవలసి వస్తున్నది. మొత్తం రాష్ట్రములోని 11 జిల్లాలలో ఈ Common Good Fund ఏవిధంగా అమలు పర్చాలనే దానినిగురించి ఒక పథకం వేసుకుంటే బాగుంటుంది. అంతేగాని, దానిని గురించి విమర్శ చేసుకుంటే లాభంలేదు. Common Good Fund అంటే చాలామందికి తెలియని పేరుగాదు. మనము చేసినవి illegal అని తోస్తే, అప్పుడు చూద్దాం. దీనిని గురించి Select Committee లో ఆలోచిస్తారు. సుప్రీం కోర్టు వారు illegal అని చెప్పిన clauses కు amendments చెప్పి ఆ ప్రకారం చేయలేకపోతే, ట్రస్టీల మీద, మఠాలమీద మనకు వుండే హక్కులు పోతవి. గవర్నమెంటుకు వుండే హక్కులను స్థిరపర్చుకోటానికి యీ amendments తీసుకొని వచ్చాము. ఇది సమగ్రమైన శాసనమని నేను చెప్పటము లేదు. సమగ్రమైన పథకం తయారు చేయాలని వున్నది. దానినిగురించి ఆలోచించడానికి వీలులేకుండా వుంటున్నది. నెల, నెలా శాసనసభా సమావేశాలు జరగటంవల్ల యీ పథకం తయారుచేయుటానికి వీలు కలుగలేదు. అన్ని Charitable

institutions కు పనికివచ్చే ఒక సమగ్రమైన శాసనం తప్పకుండా వస్తుంది. మీరంతా, ఇంతవరకు ఈ బిల్లును గురించి చర్చ జరిపినందులకు నా కృతజ్ఞత తెలుపుచున్నాను. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సెలెక్టు కమిటీలో వుండవలసిన మెంబర్ల పేర్లు యిచ్చారు. వాటిని గౌరవనీయులైన స్పీకరుగారు చదువుతారు.

Sri PILLALAMARRI VENKATESWARLU.—క్రిందటి ఎసంబ్లీ సమావేశములో ఒక బిల్లు pass చేశాము. దాంట్లో తిరుపతి దేవస్థానమునకు కొంతమంది ట్రస్టీలను నియమిస్తామని చెప్పారు. ఆ విధంగా యింతవరకు జరుగలేదు గనుక వాగ్దానం భంగమైనదని చెప్పాను.

The Hon. Sri T. VISWANATHAM —ఆ బిల్లు అప్పుడు pass చేసినమాట నిజమే. దానికి ప్రెసిడెంటుగారి ఆమోదం యింతవరకు రాలేదు. ట్రస్టీలలో యిదివరకు వున్నవారిలో ఎవరిమీద నైనా రిపోర్టులు వుంటే ఆ విషయమై విచారణచేసి మిగిలినవారిని ఆ ట్రస్టీ పదవులలో వుంచడానికి orders issue అవుతున్నాయి. కమిటీ గూడ ఏర్పాటు అవుతోంది. ఇంతలోకే "వాగ్దానం భగ్నమైంది, వాగ్దానం భగ్నమైంది" అని అంటే అది భగ్నమవుతుందా ?

Sri K. VARADACHARI-Sir, on a point of personal explanation. I thought what the Hon Minister was referring was to my remarks about common good fund. I was welcoming that section in my speech. I only want that that section should be made fool-proof against all attacks of law.

Mr. SPEAKER : The question is :

"That the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Third Amendment) Bill, 1954, be referred to a Select Committee."

The motion was carried.

Mr. Speaker : The Select Committee will consist of the following members.

The Hon. Sri T. Viswanatham - Chairman

Sri T. N. Venkatasubba Reddi

Sri L. Lakshmana Das
Sri R. Lakshminarasimham Dora
Sri G. Nagabhushanam
Sri B. Ramakrishna Reddi
Sri P. Venkateswarlu
Sri Chandra Ramalingayya
Sri K. Krishna Rao
Sri P. Pundarikakshacharyulu
Sri P. V. G. Raju
Sri K. Varadachari

An hon. MEMBER : Sri Vavilala Gopalakrishnaiah's name is excluded.

Sri VAVILALA GOPALAKRISHNAIAH -- Select Committee వేయవలసిందని propose చేసినవారిని Select Committee లో వేయడం సాంప్రదాయం కాదా.

Mr. SPEAKER:—ఆ విధంగా చేయడం సాంప్రదాయమే. ఇదివరకు ఆ సాంప్రదాయాన్ని అనుసరిస్తూనే యున్నాము. దానిని ఎవరు ఆక్షేపించలేదు.

Sri R. SIDDANNA GOWD — గోపాలకృష్ణయ్యగారి పేరు Select Committee లో వేయవలసిందని కోరుతున్నాను. వారే దీనిని Select Committee కి పంపవలసిందని propose చేశారు కాబట్టి, వారిని Select Committee లో ఉంచవలసిందని కోరుతున్నాను.

Mr. SPEAKER — మీరు చెప్పకపోయిన, వారే ఆ విధంగా చెప్పివుంటే సరిపోయేది. అట్లు గాకుండా indirect గా అడగడమెందుకు Probably it is a mistake that his name does not find a place in the list. All right. I shall include his name also.

Sri T. NAGI REDDI :— అధ్యక్షా. C. V. K. రావుగారు Select Committee కి వేయవలసిందని notice ఇచ్చారు కనుక వారి పేరు కూడ Select Committee లో వేయవలసిందని కోరుతున్నాను.

Sri C. V. K. RAO :— అక్కర లేదండి.

Mr SPEAKER :—Very good. The House will now adjourn and meet again at 9 A.M. on Wednesday the 12th May 1954

The House then adjourned.

## *APPENDIX I*

(Vide answer to Starred Question No 475 by Sri S Vemayya, at the meeting of the Assembly held on 11-5.54 page 90 Supra)

*Answer to clauses (a) (b) and (c)*

*Clause (a)* : The Malaria Belt in the Nellore District, comprises three distinct and separate Zones, covering the following areas

(i) *Sea-Coastal Zone* Covering 189 villages and 2 mica mines, in the taluks of Kandukur, Kavali, Kovur, Nellore, Gudur and Sulurpet.

This area lies parallel to the trunk road, on either side of the Buckingham Canal alongside the sea-coast and between the Railway line and the sea.

(ii) *Mica Mines Zone* : Covers 100 mica mines and 24 neighbouring villages wherefrom the labour for the mines is drawn in the taluks of Gudur and Rapur, and

(iii) *The Sriharikota island Zone* in Sulurpet Taluk, covering the entire Island, having 36 villages and hamlets. Sea coastal and Mica Mine Zones have had severe epidemic malaria in years 1943-44 and 1947 respectively and Sriharikota Island as a whole is endemic for malaria.

*Clause* (*b*) For purposes of Malaria control the Coastal area under the sea coastal zone is divided into 3 ranges, each in charge of a Health Inspector, and again each range is divided into four circles, each in immediate charge of a Field Assistant. Each circle comprises between 12 to 15 villages.

The entire Island of Sriharikota is placed in charge of a Health Inspector with two circles, having one Field Assistant each. The entire antimalarial operations in all the zones are under the charge of a Senior Entomologist with his Headquarters at Nellore, under the overall supervision and direction of the Regional Malariologist, Bellary.

In all the above three schemes, systematic indoor residual spraying with 5% DDT emulsion is being carried out during the malaria transmission season i. e. "September-October" to, "March" once in every two months. Free Quinine distribution is being made to all malaria patients for treatment. The Field Assistants, by mosquito catches and collection of other entomological and malariometric data, check frequently the efficacy of the spraying operations in the area under control.

As Sriharikota Island is endemic for malaria and filariasis, in addition to the adulticidal measures with 5% DDT emulsion sprays, for the control of mosquito breeding as an overall, antimalaria and filaria control measures-mosquito breeding places, ponds and daruvus are being treated once a week with larvicides either Gammexane P. 520 or Hexidol or with 1% DDT emulsion to control prolific breeding of mosquitoes. The patent weed killer, Fermoxone, is also being used to kill all aquatic vegetation - pistia especially which favours mansonoides breeding responsible for filariasis transmission. Due to the control measures adopted malaria incidence in the three zones has been considerably reduced and is under control.

*Clause (c)* : The following Statement gives the expenditure towards staff and insecticides solvents and emulsifiers.

| Expenditure | 1950–51<br>Rs | 1951–52<br>Rs | | 1953–54<br>Rs |
|---|---|---|---|---|
| 1 Towards staff (Pay, Dearness Allowance, T A F T A & other allowances) | 22,560–14–0 | 34 435–5–0 | 40 575–5–0 | ,517–7–0 |
| 2 Towards Chemicals insecticides and emulsifiers and cost of DDT Aromex, soap and wages of labour and contingencies | 13,938– 6–3 | 25,661 0–0 | 18,118–0–6 | 10,984 1–6 |